
'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే
నాకు అసలైన పండుగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 22 వెల: ₹ 5.50

సంపుటి: 17
సంచిక: 34

శుక్రవారం 26-4-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

39 Years of Excellence 1986-2024

సరైన శిక్షణ, అద్భుత అకడమిక్ ప్రోగ్రామ్‌లు ఉంటేనే JEE MAIN లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని శ్రీచైతన్య హైదరాబాద్ (మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు) విద్యార్థులు నిరూపించారు.



JEE MAIN 2024 టాప్ ర్యాంకర్స్‌తో శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ శ్రీ గారు

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

- 1 RANK — G N NIRMALKUMAR — Appl No:240310385062
- 1 RANK — K C BASAVA REDDY — Appl No:240310618179
- 2 RANK — A SINGH RATHORE — Appl No:240310112318
- 3 RANK — REDDI ANIL — Appl No:240310238514
- 3 RANK — THOTAMSETTY NIKILESH — Appl No:240310813888
- 5 RANK — VASANTA SRIRAJ — Appl No:240310160867
- 6 RANK — HIMANSHU THALOR — Appl No:240310580429
- 6 RANK — D SRINIVASA REDDY — Appl No:240310682440
- 6 RANK — T SRI CHANDRAVADAN — Appl No:240310166340
- 7 RANK — SALLURI VIVEK — Appl No:240310251202
- 9 RANK — M V MANIKANTA SAI TEJA — Appl No:240310867335
- 9 RANK — MAVURU JASWITH — Appl No: 240310542275

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 1000లోపు ర్యాంకులు

- 106 RANK — SAGARIKA SINHA — APPL.No. 240310003797
- 109 RANK — DHRUV GAUD — APPL.No. 240310290608
- 115 RANK — PATURI HEMANTH SAI — APPL.No. 240311090980
- 116 RANK — SATIVADA JYOTHIRADITYA — APPL.No. 240310812058
- 120 RANK — PUTTI KUSHAL KUMAR — APPL.No. 240310241276
- 121 RANK — RHYTHM KEDIA — APPL.No. 240310512973
- 122 RANK — PALAKSH GOYAL — APPL.No. 240310459363
- 123 RANK — DHRUVIN HEMANT DOSHI — APPL.No. 240310466751
- 124 RANK — AMAAN KHAN — APPL.No. 240310481404
- 131 RANK — MUTHU S — APPL.No. 240310329404
- 135 RANK — KESHAV NAVANDAR — APPL.No. 240310809123
- 140 RANK — Y SATYA SRI NEELESH — APPL.No. 240310541589
- 150 RANK — N SIDDHARTH REDDY — APPL.No. 240310623454
- 153 RANK — AKSHAR ZALA — APPL.No. 240310718875
- 157 RANK — DASARI UPENDRA — APPL.No. 240310655505
- 165 RANK — SHUBHAJEET DAS — APPL.No. 240310154855
- 167 RANK — LAKSHAY KUMAR — APPL.No. 240310153979
- 178 RANK — SIDDU CHANDRA TEJA — APPL.No. 240310833016
- 189 RANK — NEELA PRATHIK KUMAR — APPL.No. 240310041626
- 193 RANK — C G CHANDRA SAI RAM — APPL.No. 240310236301
- 194 RANK — SOHAM DANGE — APPL.No. 240310223082
- 206 RANK — NITHISH B — APPL.No. 240310043437
- 209 RANK — P V S D SAI MOHITH — APPL.No. 240310038215
- 213 RANK — INAPAKURTI RAJESH — APPL.No. 240310836734
- 214 RANK — Y T RAVINDRA SREE — APPL.No. 240310809529
- 243 RANK — UJJWAL SINGH — APPL.No. 240310429164
- 260 RANK — TUSHAR — APPL.No. 240310494913
- 261 RANK — DHANUKONDA SRINIDHI — APPL.No. 240310153268
- 262 RANK — SANKE BHARGAV SAI RAJ — APPL.No. 240310696571
- 270 RANK — INESH AGGARWAL — APPL.No. 240310323403
- 272 RANK — LUKKA AKSHARA — APPL.No. 240310437162
- 280 RANK — ERANKI VENKATA JHANANI — APPL.No. 240310180237
- 297 RANK — KESHAV SINGHAL — APPL.No. 240310309470
- 308 RANK — MAYANK JAIN — APPL.No. 240310033270
- 311 RANK — GOLLA LEKHA HARSHAA — APPL.No. 240310806676
- 320 RANK — GURRAM HARI CHAITANYA — APPL.No. 240310835301
- 323 RANK — PRABANDHAM SRINIKETAN — APPL.No. 240310359133
- 326 RANK — RIDDHI — APPL.No. 240310129920
- 333 RANK — P NIKHIL CHANDRA — APPL.No. 240310640628
- 335 RANK — NAGARJUNAPU NAVYASRI — APPL.No. 240310455150
- 343 RANK — V AAKASH AADHITHYA — APPL.No. 240310007449
- 359 RANK — RAGALA AKHIL — APPL.No. 240310889954
- 363 RANK — K HARI HARA TEJA — APPL.No. 240310804760
- 364 RANK — DESABOINA SRI SATHWIK — APPL.No. 240310225118
- 365 RANK — KOTHA HARDHIK REDDY — APPL.No. 240310154330
- 366 RANK — SATYENDU KAR — APPL.No. 240310008918
- 369 RANK — SRUTARSHI TRIPATHI — APPL.No. 240310000561
- 382 RANK — D G V N S ARYA CHARAN — APPL.No. 240310821243
- 390 RANK — SUJAL SATISH MOTAGI — APPL.No. 240310865567
- 391 RANK — ADITYA ADHANA — APPL.No. 240310182249
- 394 RANK — KODALI RAMANA GOPAL — APPL.No. 240310531999
- 397 RANK — BOOSARAJU SACHIN — APPL.No. 240310163864
- 414 RANK — PRABHNOOR — APPL.No. 240310667271
- 415 RANK — BIBASWAN BISWAS — APPL.No. 240310414582
- 420 RANK — NIKET GARG — APPL.No. 240310355912
- 422 RANK — SALLURI VIVEK — APPL.No. 240310251202
- 428 RANK — G SIDHARTHA REDDY — APPL.No. 240310294369
- 432 RANK — V NITHEESH KUMAR — APPL.No. 240310902461
- 434 RANK — KOLLI SURYA SHASHANK — APPL.No. 240310651471
- 436 RANK — G V S S R K TEJAS REDDY — APPL.No. 240310653574
- 437 RANK — CHETAN SRIRAMA — APPL.No. 240310616509
- 438 RANK — A S S D B SIDHVIK SUHAS — APPL.No. 240310815144
- 439 RANK — K SAMPATH RAJIV — APPL.No. 240310545376
- 440 RANK — A SINGH RANA — APPL.No. 240310680377
- 441 RANK — M HARSHA VARDHAN — APPL.No. 240310816122
- 443 RANK — SHREYAS BALLATIGI — APPL.No. 240310288522
- 444 RANK — LINGAMSETTI RAJASA — APPL.No. 240310187797
- 446 RANK — SIDHARTH PILLAI — APPL.No. 240310112504
- 450 RANK — P KARTHIKEYA — APPL.No. 240310481114
- 452 RANK — K VISHAL REDDY — APPL.No. 240310540195
- 463 RANK — VASANTA SRIRAJ — APPL.No. 240310160867
- 464 RANK — T ARNAV GORAKSHNATH — APPL.No. 240310017668
- 465 RANK — YASHDEEP SINGH — APPL.No. 240310062156
- 466 RANK — JULAPELLY HANIKAR RAO — APPL.No. 240310289991
- 473 RANK — METTA SATEESH CHANDRA — APPL.No. 240310483275
- 474 RANK — K A KARTHIK REDDY — APPL.No. 240310300365
- 475 RANK — TANAY CHETAN KAKLIYA — APPL.No. 240310427817
- 478 RANK — KASAVAJJALA SAI SHREYAS — APPL.No. 240310173477
- 480 RANK — MURARI GANESH SAI — APPL.No. 240310831164
- 485 RANK — SRINIVAS REDDY GUNTAKA — APPL.No. 240310615188
- 487 RANK — KORUPOLU SAI RAKESH — APPL.No. 240310154846
- 492 RANK — MACHA HAREESH — APPL.No. 240310457602
- 499 RANK — SIKHAKOLLI GURU SAI TEJA — APPL.No. 240310113802
- 508 RANK — BHERI SAHITI — APPL.No. 240310153717
- 512 RANK — M V SATYA PAVAN KUMAR — APPL.No. 240310367085
- 513 RANK — GURNOOR SOHAL — APPL.No. 240310231254
- 517 RANK — ANIMESH SINGH RATHORE — APPL.No. 240310112318
- 539 RANK — BETHI PRIYESH REDDY — APPL.No. 240310551201
- 542 RANK — ARMAN SINGHAL — APPL.No. 240310363633
- 549 RANK — Y RAM CHARAN GOUD — APPL.No. 240310496254
- 552 RANK — AYUSH RAI — APPL.No. 240310369804
- 559 RANK — S VARSHITH REDDY — APPL.No. 240310096405
- 560 RANK — ARYAN GUPTA — APPL.No. 240310051537
- 563 RANK — B SRI SAI SIVA ADITYA — APPL.No. 240310506690
- 565 RANK — PARTH DHAMIJA — APPL.No. 240310239396
- 567 RANK — V VENKATA AKHIL — APPL.No. 240310467366
- 569 RANK — CHELLURI CHAKRADHAR — APPL.No. 240310181118
- 572 RANK — CHIRAG V GOWDA — APPL.No. 240310578926
- 586 RANK — GUNDA GNANESH — APPL.No. 240310288956
- 587 RANK — BUDDA TANMAY — APPL.No. 240310946408
- 588 RANK — K SAI HANEESH REDDY — APPL.No. 240310446816
- 589 RANK — P SRI VAATSAV REDDY — APPL.No. 240310199599
- 592 RANK — A SAHASRANSH REDDY — APPL.No. 240310197694
- 594 RANK — P N VENKATA NAVADEEP — APPL.No. 240310550114
- 595 RANK — ANURAG KISHOR PATIL — APPL.No. 240310628042
- 598 RANK — IBTESAM AHMED — APPL.No. 240310322819
- 605 RANK — T PRUDHVI REDDY — APPL.No. 240310186552
- 624 RANK — N V SASHANK REDDY — APPL.No. 240310624570
- 630 RANK — JALAGAM SAI RISHITH — APPL.No. 240310677967
- 633 RANK — K SUMANTH REDDY — APPL.No. 240310658506

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback

IIT-JEE & NEET LONG-TERM 2024 ADMISSIONS OPEN

FOR NEET : 040 660 60606

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

Scan the QR code for offer on JEE Courses

* DLP | @ Gen-EWS | $ OBC-(NCL) | % SC | # ST | & GEN

FOR JEE MAIN & ADVANCED HYDERABAD

MADHAPUR - AKSHARA BHAVAN - 8712600768, 8712600769
MADHAPUR - MEGHANA CO - 8977905063, 8977905064
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871
DD COLONY - 99486 76603, 91775 49043
NARSINGI - 91777 36808 (BOYS)

KUKATPALLY : 91774 44352 | DILSUKHNAGAR : 91774 44326
AMEERPET: 95151 11054 | HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428 | TRIMULGHERRY : 91774 44837



'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 22 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 34

శుక్రవారం 26-4-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL


'పేదలందరూ పక్కా ఇళ్లలో ఉండాలన్నదే నా అభిమతం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 22 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 34

శుక్రవారం 26-4-2024

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



రైజింగ్‌కు బ్రేక్...

బెంగళూరు చేతిలో 35 పరుగుల తేడాతో ఓడిపోయిన సన్‌రైజర్స్ హైదరాబాద్ -17లో



గన్‌పార్క్‌కు వస్తున్నా: హరీశ్

దమ్ముంటే రాజీనామా లేఖతో నువ్వూ రావాలంటూ రేవంత్‌కు సవాల్.. - 7లో

ఢిల్లీకి ఏటీఎంగా మార్చేశారు

కాంగ్రెస్ గెలిచిన కొన్నిరోజులకే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది

సిద్దిపేట బీజేపీ విశాల జన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫైర్


మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించాలని కోరుతున్న అమిత్ షా

- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే.. నిండా అవినీతిలో మునిగాయి
- మేం మూడోసారి గెలిస్తే అవినీతిని పూర్తిగా అంతం చేస్తాం
- తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం.. ఇక్కడ 12 ఎంపీ సీట్లు మావే..
- తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తాం..
- ఆ స్థానంలో ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు ఇస్తామని ప్రకటన

సాక్షి, సిద్దిపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని.. ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 'బీజేపీ విశాల జన సభ' నిర్వహించారు. అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా 400కుపైగా స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని.. తెలంగాణలో 12 సీట్లను గెలవబోతున్నామని అన్నారు. గత పదేళ్లలో దేశం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను ప్రధాని మోదీ పరిష్కరించారని చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను రద్దు చేసి.. 70 ఏళ్ల సమస్యను పరిష్కరించామన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేశామన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మించడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదని విమర్శించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు మజ్లిస్ అంటే భయం

మజ్లిస్‌కు భయపడటం వల్లే బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తెలంగాణ విమోచన దినోత్సవానికి దూరంగా ఉన్నాయని అమిత్ షా విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని, అవి రాష్ట్రాన్ని మిగతా 7వ పేజీలో ▶

కాంగ్రెస్ కంటే ఎక్కువ సీట్లు రావాలి

- రాష్ట్ర నేతలకు అమిత్ షా దిశానిర్దేశం 7లో


భువనగిరి వినాయక చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కు హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కేసీఆర్

కాషాయ జెండాలు కడుపు నింపుతయా?

పదేళ్ల పాలనలో బీజేపీ ఏ వర్గానికి న్యాయం చేసింది?

భువనగిరి రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లలో కేసీఆర్ ఫైర్ 7లో

- బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒకటే..
- ఓ పార్టీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుక్కుంటోంది..
- ఇంకో పార్టీ దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటోంది.
- తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్సే... రైతుబంధుకు పరిమితి ఎందుకు? వరికి రూ.500 బోనస్ ఏది?
- మంచిగున్న తెలంగాణ ఆగమైతోంది... బీఆర్ఎస్‌ను గెలిపిస్తే పోరాడుతామని వెల్లడి


జస్టిస్ చంద్రఘోష్‌తో సమావేశమైన ఉత్తమ్

నాలుగైదు రోజుల్లో కాళేశ్వరంపై మధ్యంతర నివేదిక

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి - 8లో

రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలు చేయడమే ఆ పార్టీ లక్ష్యం

బీజేపీపై చార్జిషీట్ విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి


చార్జిషీట్ పత్రాలను పరిశీలిస్తున్న రేవంత్, భట్టి

- బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్లే
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు ఈ విషయం గమనించాలి
- రిజర్వేషన్ల శాతం పెంచాలన్నదే రాహుల్ లక్ష్యమని వెల్లడి
- 'నయవంచన..పదేళ్ల మోసం-వందేళ్ల విధ్వంసం'పేరిట చార్జిషీట్

సాక్షి, హైదరాబాద్: 'ఈ దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయడమే ఆర్ఎస్ఎస్ భావజాలం, బీజేపీ విధానం. వాళ్ల ఈ రాజ్యాంగంపై ప్రకటించిన ఆఖరి యుద్ధమే దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దు. ఇందుకు మెజార్టీ కావాలి కాబట్టే 400 సీట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. లోక్‌సభ, రాజ్యసభలో మిగతా 7వ పేజీలో ▶

15 నిర్వాకాలు.. 50 అంశాలు

బీజేపీ పదేళ్ల పాలనపై కాంగ్రెస్ చార్జిషీట్ 7లో


వైఎస్సార్ జిల్లా పులివెందులలోని ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలపై సంతకం చేస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్

మంచి చేయడమే.. మాట తప్పకపోవడమే

మన కల్చర్

పులివెందుల బహిరంగసభలో సీఎం వైఎస్ జగన్

- వివరాలు 14లో

ALPHORES IIT ACADEMY

MAKES THE FABULOUS VICTORIES WITH THE BEST ALL INDIA RANKS IN VARIOUS CATEGORIES IN IIT-JEE (MAIN) RESULTS - 2024



Congratulations!
On Your Achievement

The Effectual Administrator
Dr. V. NARENDER REDDY garu
Chairman
with the GLORIOUS ACHIEVERS OF BEST RANKS in IIT - JEE (MAIN) - 2024

Rank	Name	Place
252	M. HARSHITH	HANAMKONDA
444	B. ADITYAVARDHAN RAO	KARIMNAGAR
466	R. PUNITH MANOHAR	NALLAKUNTA-HYD
503	G. SRIHAAS	KARIMNAGAR
781	B. BHARADWAJ NAYAK	KOTHAPALLY-KNR
1213	T. CHANDANA	KOTHAPALLY-KNR
1301	S. SATYA AMULYA	KARIMNAGAR
1367	SUBODH CHOWDARY	KARIMNAGAR
1562	K. SRINIDHI	KARIMNAGAR
1603	MD. SHAFIQ	HANAMKONDA
1612	M. MITRA	KOTHAPALLY-KNR
1632	CH. ANUHYA	KARIMNAGAR
1719	A. SHIVA VARUN	KARIMNAGAR
1721	N. PRANAY	HANAMKONDA
1751	P. RAHUL	KOTHAPALLY-KNR
1912	M. PARINITH REDDY	HANAMKONDA
1953	J. UMA MAITHRI	KARMANGHAT-HYD
2353	L. ARUN KUMAR	KOTHAPALLY-KNR
2444	CH. SIDDARTHA	KARIMNAGAR
2510	P. RAGHUVEERA REDDY	KARIMNAGAR
2557	K. VISHAL REDDY	KARIMNAGAR
2643	K. ROHAN PREETH	HANAMKONDA
2908	J. HARSHAVARDHANI	KOTHAPALLY-KNR
2965	G. LAHARI	KARIMNAGAR
3065	M. PAVANI	HANAMKONDA
3178	K. SAKSHITH	KOTHAPALLY-KNR
3401	T. SURYA TEJA	KOTHAPALLY-KNR
3407	G. RITHWIK	KOTHAPALLY-KNR
3504	D. RISHWANTH KUMAR	KOTHAPALLY-KNR
3566	J. NIHAL	HANAMKONDA
3632	N. RAJESH	GHATKESAR-HYD
3860	B. RAVICHANDRA	ALWAL-HYD
4236	K. HRUSHIKESH	KARIMNAGAR
4278	J. SHIVA SHANKARA VARAPRASAD	KARIMNAGAR
4652	N. PRAHARSHA	ALWAL-HYD
4736	J. VENKATESH	GHATKESAR-HYD
4767	G. KOUSHIK SAI	KARIMNAGAR

& Many More...

Congratulations ! SUPREME SCORERS
Thanks to PARENTS & TEAM ALPHORES

Below 5000 : 37 ALPHORESIANS

SHORT TERM
IIT - JEE (ADVANCED) Classes Started.
Aspirants... Hurry Up to avail the BEST@EARLIEST

Spectacular !
461 ALPHORESIANS have gained ELIGIBILITY for IIT - JEE (ADVANCED)

Now also @

KARIMNAGAR — EXCLUSIVE GIRLS SCHOOL - Vavilalapally, GIRLS RESIDENTIAL - Seetharampur, BOYS RESIDENTIAL - Kothapally, ✆ 91335 88857

HUZURABAD — GENIOUS SCHOOL

JANAGAON — DAY SCHOLAR CO-ED ✆ 91604 28444

ARMOOR — DAY SCHOLAR CO-ED @ Yogeshwara Colony, Rajaram Nagar ✆ 96524 44414

NIZAMABAD — EXCLUSIVE GIRLS DAY & RESIDENTIAL@Mubarak Nagar, EXCLUSIVE BOYS DAY & RESIDENTIAL@GG Road, Dubbi, EXCLUSIVE CO-ED DAY SCHOLARS@Gayatrinagar ✆ 96524 44414

MANCHERIAL — IIT & NEET AC CAMPUS@Hi-Tech City, SMART SCHOOL@Godavari Road ✆ 91602 64443

NIRMAL — EXCLUSIVE GIRLS DAY & RES.@Priyadarshininagar, EXCLUSIVE BOYS DAY SCHOLARS @Doctors Lane ✆ 96524 44414

HANAMKONDA — EXCLUSIVE GIRLS DAY@Pochamma Maidan, EXCLUSIVE BOYS RESIDENTIAL @Bheemaram ✆ 91604 27444, 91604 26444

వారితో ఇంకా ఇలా అను: 'ఒకవేళ అల్లాహ్ మీకు కీడుచేయదలిస్తే, లేదా కరుణించ దలిస్తే ఆయన నుండి మిమ్మల్ని తప్పించేవాడెవడు?' మరియు వారు అల్లాహ్‌ను వదలి ఇతరుణ్ణి ఎవడినీ సంరక్షకునిగా గానీ లేక సహాయకునిగా గానీ పొందలేరు.

– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 26 ఏప్రిల్ 2024

వృద్ధులకు ఆరోగ్య ధీమా!

అరవై అయిదేళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఇది అక్షరాలా ఆనందం కలిగించే వార్త. పిల్లలు, విద్యార్థులు, గర్భిణులు, సీనియర్ సిటిజన్లతో సహా అన్ని వర్గాలకూ ఆరోగ్య బీమా పాలసీలు అందివ్వాలనే కొత్త నిర్ణయం వచ్చింది. దేశంలోని బీమా పాలసీలకు సంబంధించి అత్యున్నత నియంత్రణ సంస్థ అయిన 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆ మేరకు బీమా సంస్థలన్నిటికీ ఆదేశాలు జారీ చేసింది. ఇకపై క్యాన్సర్, హృద్రోగం, మూత్రపిండాల వైఫల్యం, ఎయిడ్స్ లాంటి వ్యాధులున్నాయని ఆరోగ్య బీమా పాలసీలు నిరాకరించడానికి వీల్లేదని తేల్చింది. అదే సమయంలో, నియమ నిబంధనలు పాటిస్తూ ఆ యా వయసుల వారికి తగ్గట్టుగా ప్రత్యేకమైన బీమా పాలసీలు రూపొందించుకొనే స్వేచ్ఛ సంస్థలకు ఇచ్చింది. దీంతో, ఇప్పుడిక 65 ఏళ్ళు, ఆపై బడిన తర్వాత కూడా కొత్తగా ఆరోగ్య బీమా పాలసీ తీసుకొనే వీలు చిక్కింది. 70 ఏళ్ళ పైబడిన ప్రతి ఒక్కరినీ కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం కిందకు తెస్తామని అధికార పక్షం పేర్కొన్న కొద్ది రోజులకే ఈ నిర్ణయం రావడం గమనార్హం.

అలాగే, సీనియర్ సిటిజన్ల సమస్యలు, ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికై ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని బీమా సంస్థలకు ప్రాధికార సంస్థ సూచించింది. పాలసీ కొనడానికి ముందే ఆరోగ్య ఇబ్బందులు ఉన్నప్పటికీ వారికి తగిన ఆరోగ్య బీమా పాలసీలు తప్పక ఇవ్వాలని పేర్కొంది. ముందుగానే ఉన్న వ్యాధుల (పీఈడీ) విషయంలో బీమా రక్షణకు నిరీక్షించే కాలాన్ని మునుపటి 48 నెలల నుంచి 36 నెలలకే తగ్గించింది. బీమా అంశంలో ఈ సరికొత్త సంస్కరణలు అటు ఊహించని ఆరోగ్య ఖర్చులు ఎదురైన వృద్ధులకే కాక, వయసు మీద పడ్డ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతలు చూసుకుంటున్న ఉద్యోగులకూ పెద్ద ఊరట. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, వ్యాధుల బారి నుంచి తమకు ప్రేమాస్పదులైన వ్యక్తులకు రక్షణనిచ్చేందుకు కొండంత అండ. వయోవృద్ధులకు పరిమిత ప్రయోజనాలే అందిస్తున్న ప్రస్తుత ధోరణి నుంచి బీమా సంస్థలు బయటకొచ్చి, తల్లితండ్రులతో సహా పాలసీదారు కుటుంబం మొత్తానికీ సమగ్ర బీమా వసతి కల్పించేలా కొత్త పాలసీలు తేగలుగుతాయి. ఇప్పటికే ఉన్న పాలసీలను సైతం మార్చగలుగుతాయి.

నిజానికి, వయసు మీద పడ్డాకనే ఎవరికైనా ఆరోగ్య బీమా మరింత అవసరం, ఉపయోగం. ఇప్పటి దాకా నిర్ణీత వయసు దాటాక వ్యక్తిగత ఆరోగ్య బీమాకు వీలుండేది కాదు. కానీ, కొత్త సంస్కరణలతో ఆ అడ్డంకి తొలగింది. ప్రత్యేకించి రానున్న రోజుల్లో మన దేశ జనాభాకు ఇది కీలకం. 2011 తర్వాత దేశంలో జనగణన జరగలేదన్న మాటే కానీ, ఐరాస జనాభా నిధి, ఇతర నిపుణుల లెక్క ప్రకారం భారత జనాభా చైనాకు సమానంగా ఉంది. 2023లో ఒక దశలో మనం చైనాను దాటినట్టు కూడా అంచనా. ఈ ఐరాస అంచనాల ఆధారంగా నిరుడు 'భారత వార్ధక్య నివేదిక – 2023'ను సిద్ధం చేశారు. దాని ప్రకారం దేశంలో 10 శాతమున్న సీనియర్ సిటిజన్ల జనాభా వచ్చే 2050 నాటికి ఏకంగా 30 శాతానికి పెరగనుంది. మరోమాటలో అరవై ఏళ్ళ పైబడిన వారి సంఖ్య 2022 నాటి 14.9 కోట్ల నుంచి 34.7 కోట్లకు చేరుతుంది. అది అమెరికా ప్రస్తుత జనాభా కన్నా ఎక్కువ.

ఒక్క భారత్‌లోనే కాదు... అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో వయోవృద్ధులు దాదాపు 16 నుంచి 28 శాతం దాకా ఉన్నారు. మెరుగైన ఆరోగ్య వసతులు, పెరిగిన ఆయుఃప్రమాణం వల్ల ఈ సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఈ సీనియర్ సిటిజన్ల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ నిధులతో ప్రజారోగ్య వ్యవస్థలున్నా, ఇతర దేశాల్లో మాత్రం ఖరీదైన ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణే దిక్కు. అలాంటి చోట్ల ఖర్చెక్కువ, వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య బీమాకు చెల్లించాల్సిన ప్రీమియమ్‌లూ ఎక్కువన్నది నిజమే. కానీ, 65 ఏళ్ళు దాటితే కొత్తగా ఆరోగ్య బీమా తీసుకోవడానికి వీలు కాదనే నిబంధన చాలా దేశాల్లో లేదని గమనించాలి. ఇప్పుడు మన దేశమూ ఆ మార్గంలోకి వచ్చి, గరిష్ఠ వయఃపరిమితి షరతు లేకుండా, అన్ని వయసుల వారికీ ఆరోగ్య బీమా పాలసీలు అందుబాటులోకి తెచ్చిందన్న మాట. దానికి తోడు పీఈడీ నిరీక్షణ కాలాన్ని తగ్గించడం, తీవ్ర వ్యాధులున్నా సరే బీమా ఇవ్వాలనడం ప్రజానుకూల, ప్రశంసాత్మక నిర్ణయాలు.

ప్రాధికార సంస్థ ఆ మధ్య జీవిత బీమా పథకాల సరెండర్ ఛార్జీల విషయంలో సంస్కరణలు తెచ్చింది. మళ్ళీ ఇప్పుడిలా వినియోగదారుల పక్షాన మరోసారి మరికొన్ని నిబంధనల్ని సవరించడం విశేషం. అయితే, అదే సమయంలో బీమా సంస్థలు తమ ఉత్పత్తులను వినియోగదారులకు స్నేహపూర్వకంగా ఉండేలా చూడడం అవసరం. ప్రాధికార సంస్థ ఆదేశాల స్ఫూర్తిని విస్మరించి, అందుబాటులో లేని అతి ఖరీదైన పాలసీలను సంస్థలు తీసుకొస్తే నిష్ప్రయోజనం. అర్థం కాని సాంకేతిక పదజాలం, సంక్లిష్టతలతో పాలసీలు తీసుకొచ్చినా కస్టమర్లు విముఖత చూపుతారు. పాలసీలలో పారదర్శకత పాటిస్తూ, ఇబ్బంది లేకుండా సులభంగా క్లెయిమ్‌లు పరిష్కారమయ్యే మార్గాన్ని బీమా సంస్థలు అనుసరిస్తే మంచిది. అప్పుడే వినియోగదారులు ఉత్సాహంగా ముందుకు వస్తారు. తాజా బీమా సంస్కరణల తాలూకు ఫలితమూ సమాజానికి అందివస్తుంది. దేశంలోని సీనియర్ సిటిజన్లలో నూటికి 98 మందికి ఇవాళ్టికీ ఆరోగ్య బీమా లేకపోవడం సిగ్గుచేటు. అంతకంతకూ పెరుగుతున్న వైద్య, ఆరోగ్యసేవల ఖర్చు రీత్యా బీమా ఆపత్కాలంలో బలమైన భరోసా. జీవితం పొడుగునా కుటుంబానికీ, సమాజానికీ తమ వంతు సేవ చేసి, ప్రకృతి సహజపరిణామంగా వయసుపై పడ్డ ఈ పండుటాకుల గురించి పాలకులు లోతుగా ఆలోచించాలి. బీమా పాలసీలొక్కటే సరిపోవు. ఆర్థికంగానే కాక ఆరోగ్యపరంగానూ వారి బాగు కోసం ఇతర ప్రత్యామ్నాయాలనూ అన్వేషించాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్ర మాసం, **తిథి:** బ.విదియ ఉ.6.23 వరకు, తదుపరి తదియ,
నక్షత్రం: అనూరాధ రా.2.26 వరకు, తదుపరి జ్యేష్ఠ,
వర్జ్యం: లేదు, **దుర్ముహూర్తం:** ఉ.8.10 నుండి 8.58 వరకు
తదుపరి ప.12.23 నుండి 1.11 వరకు,
అమృతఘడియలు: ప.3.24 నుండి 4.56 వరకు.

సూర్యోదయం : 5.41
సూర్యాస్తమయం : 6.13
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

తప్పుడు ప్రకటనలకు విరుగుడు ఎలా?

విశ్లేషణ



దినేశ్ సి. శర్మ

తప్పుదోవ పట్టించేలా ప్రకటనలిచ్చారంటూ పతంజలి సంస్థ విషయంలో సుప్రీంకోర్టు వ్యవహరించిన తీరు అందరి దృష్టినీ ఆకర్షించింది. 1954 నాటి చట్టం కొన్ని రకాల వ్యాధులకు మందులను ప్రకటించడంపై నిషేధం విధిస్తోంది. అయినా ఫలానా ఔషధాలతో అద్భుతాలు జరుగుతాయనడం, వాటి సామర్థ్యంపై చిలువలు పలువలుగా చెప్పడం కొనసాగుతూనే ఉంది. తప్పుదోవ పట్టించే ప్రకటనల జారీ కేవలం ఒక్క సంస్థకు మాత్రమే పరిమితం కాలేదు. ప్రాయోజిత కార్యక్రమాల రూపంలో ఎన్నో తప్పుడు చికిత్సావిధానాలు, మందుల గురించి ప్రచారం జరుగుతోంది. దేశంలోని చట్టాలు సరిపోకపోవడమో, శక్తిమంతంగా లేకపోవడమో ప్రస్తుత సమస్యకు కారణం కాదు; చట్టాల అమలులో ఉదాసీనంగా ఉండటమే అసలు సమస్య.

సుప్రీంకోర్టులో ఇటీవల ఓ ఆసక్తికరమైన వ్యవహారం నడిచింది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలిచ్చారంటూ పతంజలి ఆయుర్వేద వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ విషయంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యవహరించిన తీరు అందరి దృష్టినీ ఆకర్షించింది. కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందేననీ, ధిక్కరణ కేసు విషయంలో క్షమాపణలు స్పష్టంగా, బహిరంగంగా తగు ప్రాధాన్యంతో చెప్పాల్సిందేననీ సుప్రీంకోర్టు పట్టుబట్టిన విషయం తెలిసిందే. తుది తీర్పు మాటెలా ఉన్నా... ఈ కేసు అటు మందుల తయారీదారుకు, ఇటు నియంత్రణ వ్యవస్థలు, ప్రభుత్వాలు, వినియోగదారులకు చాలా పాఠాలు నేర్పింది.

ఇంతకీ ఏమిటీ కేసు? అన్నింటికీ కేంద్రంగా ఉన్నవి 1954 నాటి డ్రగ్స్ అండ్ మేజిక్ రెమిడీస్ (అభ్యంతరకరమైన ప్రకటనల) చట్టం; 1940 నాటి డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ చట్టం... దీని కింద 1945లో రూపొందించిన నిబంధనలను రామ్‌దేవ్ బాబాకు చెందిన సంస్థలు ఉల్లంఘించాయన్నది ఆరోపణ. 1954 చట్టం కొన్ని రకాల వ్యాధులకు మందులను ప్రకటించడంపై నిషేధం విధిస్తోంది. కొన్ని రకాల మందుల ప్రకటనకు సంబంధించి పరిమితులు విధిస్తోంది. క్యాన్సర్, మధుమేహం, వంధ్యత్వం, ఎయిడ్స్, ఊబకాయం, తక్కువ వయసులోనే వృద్ధాప్య లక్షణాలు కనిపించడం, అంధత్వం వంటి సమస్యల పరిష్కారానికి మందులున్నాయని ప్రకటనలు జారీ చేయకూడదు... ఔషధాలతో అద్భుతాలు జరుగుతాయనడం, వాటి సామర్థ్యంపై చిలువలు పలువలుగా చెప్పడం వంటివి. 1940 నాటి చట్టం... భారత్‌లో మందులు, సౌందర్య సాధనాలు, వైద్య పరికరాలు తదితరాల తయారీ, పంపిణీ, అమ్మకాలకు సంబంధించిన ప్రాథమిక చట్టం.

పతంజలి సంస్థ మధుమేహం మొదలుకొని థైరాయిడ్ సంబంధిత సమస్యలు, ఆఖరికి క్యాన్సర్ వ్యాధికీ మూలిక సంబంధిత మందులు ప్రతిపాదిస్తున్న విషయం తెలిసిందే. కోవిడ్ కాలంలో ఈ సంస్థ వ్యాధిని నయం చేస్తుందని చెబుతూ 'కరోనిల్'ను ప్రవేశపెట్టింది. అప్పటి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ దీనికి మద్దతు పలికారు. ఈ మందుపై అభ్యంతరాలు వ్యక్తమైనప్పుడు మార్కెటింగ్‌లో 'చికిత్స' స్థానంలో 'నిర్వహణ' అని మార్చి చేతులు దులుపుకుంది పతంజలి. ఎన్నో వ్యాధులకు చికిత్స కల్పిస్తామని ప్రకటనలు జారీ చేయడమే కాకుండా, ఆధునిక వైద్య పద్ధతినీ లక్ష్యంగా చేసుకుని విమర్శలకు దిగింది. ఈ అంశంపై విసుగు చెందిన కొందరు ఆరోగ్య కార్యకర్తలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు.. చట్టాల ఉల్లంఘన జరిగిందని ఫిర్యాదు చేశారు. కోర్టు తగదని వారించినా తప్పుడు ప్రకటన జారీ మాత్రం ఆపలేదు. ఫలితంగా కోర్టు ధిక్కరణకూ పాల్పడినట్లు అయ్యింది.



తప్పుదోవ పట్టించే ప్రకటనల జారీ కేవలం పతంజలి సంస్థకు మాత్రమే పరిమితం కాలేదు. నిర్దిష్ట సమయాల్లో దేశంలోని పత్రికలు, న్యూస్ ఛానెళ్ల కూడా ప్రాయోజిత కార్యక్రమాల రూపంలో ఎన్నో తప్పుడు చికిత్స పద్ధతులు, మందుల గురించి ప్రచారం చేస్తుంటాయి. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లోనైతే ఇలాంటివి కుప్పలు తెప్పలు! తాజాగా సోషల్ మీడియా 'ఇన్‌ఫ్లుయెన్సర్లు' రంగంలోకి దిగారు. ప్రమాదకరమైన ఉత్పత్తులను కూడా వీరు ఆరోగ్యం పేరిట అమ్మడం, ప్రచారం చేయడం మొదలుపెట్టారు. పెద్ద కంపెనీలు నేరుగా ప్రకటనలు జారీ చేసే విషయంలో కొంత నిగ్రహం పాటిస్తాయి. బదులుగా పెయిడ్ న్యూస్, వైద్య సంబంధిత సదస్సుల ప్రాయోజకత్వం, వైద్యులకు గిఫ్టులు ఇవ్వడం వంటి అనైతిక చర్యల ద్వారా తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించుకునే ప్రయత్నం చేస్తుంటాయి. కొన్నేళ్ల క్రితం తగినన్ని సాక్ష్యాలు లేకపోయినా కొన్ని ఔషధాల సామర్థ్యం విషయంలో ఐఎంఏ స్వయంగా మద్దతు పలకడం చెప్పుకోవాల్సిన అంశం. వైద్యుల అనైతిక చర్యల విషయంలోనూ ఐఎంఏ రికార్డు ఏమంత గొప్పగా లేదు.

దేశంలోని చట్టాలు సరిపోకపోవడమో, శక్తిమంతంగా లేకపోవడమో ప్రస్తుత సమస్యకు కారణం కాదు. ప్రభుత్వాలు చట్టాలను అమలు చేసే విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తూండటమే అసలు సమస్య. నియంత్రణ సంస్థలు కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నాయి.

హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు చికిత్స కల్పిస్తామంటూ రామ్‌దేవ్ చేసిన ప్రకటనలను 2008లో నేను ఖండించాను. స్వయంగా వైద్యుడైన అన్బుమణి రామ్‌దాస్ నేతృత్వంలోని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రామ్‌దేవ్‌కు నోటీసు జారీ చేసింది. కొంత కాలం గడిచిందో లేదో... మంత్రి 'యూ టర్న్' తీసుకున్నారు. గురుగ్రామ్‌లో రామ్‌దేవ్ బాబాతో కలిసి యోగా సెషన్‌లో కనిపించారు. ఆ వేదికపై కూడా రామ్‌దేవ్ హెచ్ఐవీ/ఎయిడ్స్‌ల చికిత్సకు తన మందులు ఉపయోగపడతాయని ప్రకటించుకున్నారు. దాదాపు ఈ సమయంలోనే సీపీఎం ఎంపీగా ఉన్న బృందా కారత్ ఈ రామ్‌దేవ్ వ్యవహారాన్ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది.

ప్రస్తుత కేసు సంగతికి వద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ సంస్థలు కలిసికట్టుగా ఉదాసీన వైఖరిని అవలంబించాయి. ఫలితంగా రామ్‌దేవ్ బాబా తన తప్పుడు ప్రకటనల జారీని యథేచ్ఛగా కొనసాగించగలిగారు. కేరళకు చెందిన ఆరోగ్య కార్యకర్త, ఆర్టీఐ ఉద్యమకారుడు డాక్టర్ కేవీ బాబు పతంజలి సంస్థపై వరుసగా ఫిర్యాదు చేస్తూ వచ్చారు. ఉత్తరాఖండ్‌లోని స్టేట్ లైసెన్సింగ్ అథారిటీకి పలుమార్లు లేఖలు రాశారు. దాంతో అధికారులు పతంజలి సంస్థ అలాంటి ప్రకటనలు జారీ చేయడం మానుకోవాలని లేఖ రాశారు. అంతేగానీ, అధికారం ఉన్నప్పటికీ చర్యలు చేపట్టలేదు. పైగా తప్పించుకునేందుకు మార్గమూ చూపించారు. 1954 చట్టం కింద కాకుండా డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్‌లోని నిర్దిష్ట నిబంధన కింద నోటీసు జారీ చేశారు. ఈ నిబంధనపై అప్పటికే ముంబై హైకోర్టులో ఓ కేసు నడుస్తూ ఉంది. దీంతో పతంజలి సంస్థ ఆ కేసును చూపి ప్రకటనల జారీ కొనసాగించింది. ప్రశ్నార్థకమైన ఈ నిబంధనను 2018లో ఒక సవరణ ద్వారా కలిపారు. ఆరోగ్య సంబంధిత ప్రకటనల జారీలో ముందస్తు అనుమతులను అది తప్పనిసరి చేసింది.

ఆహార పదార్థాల ప్రకటనల్లో సెలబ్రిటీలు పాల్గొనడం, వాటి గురించి ఊదరగొట్టడం కూడా ఒక సమస్య. ఇలాంటి కేసుల్లోనూ ఫుడ్ సేఫ్టీ రెగ్యులేటర్ పనితీరును నత్తను తలపించేదే. న్యూట్రాస్యూటికల్స్, ఫుడ్ సప్లిమెంట్స్‌లకు సంబంధించిన ప్రకటనల విషయంలో ఇప్పటికైనా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. దేశంలో మారిపోతున్న మీడియా వ్యవహారాలను దృష్టిలో ఉంచుకుంటే... ప్రత్యక్ష, పరోక్ష ప్రకటనలకు ఉన్న అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతం దేశంలో అమల్లో ఉన్న చట్టాల (ఔషధాలు, సౌందర్య సాధనాలకు సంబంధించినవి) సంపూర్ణ సమీక్ష అవసరం. మందులు, ఆహార పదార్థాలు, సప్లిమెంట్ల వంటి అన్ని అంశాలకు సంబంధించిన, భారతీయ వైద్య విధానానికి సంబంధించిన చట్టాలను కూడా పూర్తిగా సమీక్షించాలి. తప్పుదోవ పట్టించే ప్రకటనల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని ప్రస్తుతమున్న చట్టాలు చెబుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫుడ్ అండ్ డ్రగ్ రెగ్యులేటరీ ఏజెన్సీల పనితీరునూ సమీక్షించాలి. తగినన్ని వనరులు, అధికారాలు సమకూర్చడం, స్వతంత్రంగా వ్యవహరించేందుకు అవకాశం కల్పించడం ద్వారా పరిస్థితిలో ఏదైనా మార్పు వచ్చే అవకాశం ఉంటుంది.

వ్యాసకర్త సైన్స్ అంశాల వ్యాఖ్యాత
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



మనం చేస్తే...



భద్రతా కారణాల రీత్యా యునైటెడ్ స్టేట్స్ ఇప్పుడు చైనీస్ యాప్ టిక్‌టాక్‌ను నిషేధిస్తోంది. ఈ పని ఇండియా 2020లో చేసింది. కానీ అప్పుడు మతిభ్రష్ట కమ్యూనిస్టులు ఇండియాను ఎలా ఎగతాళి చేశారో గుర్తుందా?

– మోనికా వర్మ, జర్నలిస్ట్

అనవసర ఆందోళన



సంపద మీద విధించే అవకాశం ఉందేమో అనుకుంటున్న ఒక పన్ను గురించి టిపికల్ భారతీయులు ఆందోళన చెందుతున్నారు. కానీ 99 శాతం మందికి అంత డబ్బు లేదు, ఎటూ చెల్లించనూబోము.

– అమీత్ దత్తా, న్యాయవాది

పాటే తూటా



2022 నాటి ఇరాన్ నిరసనల్లో ప్రముఖ పాత్ర పోషించినవారిలో ఒకరైన ర్యాపర్ తూమజ్ సలేహీ (33)కి మరణ శిక్ష విధించారు. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన తన సంగీతాన్నే ఆయుధంగా ఉపయోగించారు.

– ఫాజిలా బలోచ్, యాక్టివిస్ట్

ఏది పాడైనట్టు?



పాలకుల భక్తుల వాదన ఎలా ఉంటుంది? 'ఈ ఆలుగడ్డ పాడైంది.' భక్తుడు: పాకిస్తాన్, అమెరికాల్లో ఇంకా ఎక్కువ పాడైన ఆలుగడ్డలు ఉన్నాయి తెలుసా? 'ఈ ఆలుగడ్డ పాడైంది.' భక్తుడు: నువ్వు టమోటాలు తింటే పోతుందిగా? 'ఈ ఆలుగడ్డ పాడైంది.' భక్తుడు: మనం అత్యుత్తమ వరి పండిస్తాం తెలుసా? 'ఈ ఆలుగడ్డ పాడైంది.' భక్తుడు: దేశాన్ని అప్రతిష్ఠపాలు చేయకు. తిను.

– డాక్టర్ సర్కార్, ప్రొఫెసర్

మేమూ అనగలం!



యూఎస్ యూనివర్సిటీల్లో నిరసనల దృష్ట్యా, 'భావ స్వేచ్ఛ, బాధ్యత, ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల మధ్య సరైన సమతూకం ఉండా'లని వాషింగ్టన్‌కు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గుర్తుచేసింది. గతంలో ఇండియాలో జరిగిన నిరసనల మీద యూఎస్ చేసిన వ్యాఖ్యలు దీనికి నేపథ్యం.

– సిద్ధాంత్ సిబల్, జర్నలిస్ట్

ఎండలుంటే మాత్రం...



బెంగళూరు సహా దక్షిణ కర్ణాటక ప్రాంతాల్లో సాధారణ ఎన్నికలు (నేడు రెండవ దశ పోలింగ్). బెంగళూరు ప్రజలారా! ఈసారి పెద్ద సంఖ్యలో వెళ్తారు కదా? నేను అంటున్నది పోలింగ్ బూతులకు! దగ్గరున్న హిల్ స్టేషన్లకు కాదు!!

– యూసుఫ్ ఉంర్ఖూవాలా, సంపాదకుడు

చరిత్ర పునరావృతం?



అమెరికా విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోని యూదు వ్యతిరేకత 1930లలో జర్మన్ విశ్వవిద్యాలయాల్లో ఏం జరిగిందో గుర్తు చేస్తోంది. ప్రపంచం ఊరికే చూస్తూ ఉండకూడదు.

– బెంజమిన్ నెతన్యాహూ, ఇజ్రాయెల్ ప్రధాని

ఇన్ బాక్స్

ప్రాణాలకు తెగించిన నిరుద్యోగ వలస

ఎన్నికల ప్రచారంలో మోదీ తరచూ కాంగ్రెస్ అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి రాకుండా హిందువుల మనోభావాల్ని దెబ్బ తీసిందనీ, ఇందుకు ఓటర్లు ప్రతీకారం తీర్చుకోవాలనీ పిలుపునిస్తున్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ మేనిఫెస్టోని 'ముస్లిం' మేనిఫెస్టోగా కూడా అభివర్ణిస్తున్నారు.

మోదీ ఎంతసేపటికీ రామాలయం, మతం, వికసిత భారత్ లాంటి విషయాలను ప్రస్తావిస్తూ 2045 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతామని చెబుతున్నారు. కానీ దేశంలో ఈ పదేళ్లలో తన పాలనలోని నిరుద్యోగ సమస్యను ఆయన గుర్తిస్తున్నట్లే కనిపించడంలేదు. ఇజ్రాయెల్ – హమాస్‌ల మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని సైతం లెక్కచేయకుండా భారతీయ నిరుద్యోగులు ఇజ్రాయెల్‌కు బతుకుదెరువు నిమిత్తం వలసపోవడానికి సిద్ధమౌతున్నారంటే నిరుద్యోగం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు.


బాలరాముని ప్రాణప్రతిష్ఠ జరిగిన జనవరిలోనే హిస్సార్ (హరియాణా)లోని ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో, లక్నో (యూపీ) లోని ఐటీఐ ప్రాంగణంలో ఇజ్రాయెల్ దేశానికి చెందిన నిర్మాణ రంగ సంస్థలు తమకు అవసరమైన నిపుణులైన కూలీల నియామకాలను చేపట్టాయి. ఇజ్రాయెల్ ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రాణభయంతో యుద్ధమేఘాల కింద పనిచేయలేమంటూ 5 లక్షల ఇజ్రాయెలీలు, 17 వేల ఇతరదేశాల వర్కర్లు పని మానివేశారు. దీంతో ఇజ్రాయెల్ భవన నిర్మాణ సంస్థల యజమానులు ఒక లక్ష మంది భవన నిర్మాణ కార్మికులను ఇండియా నుంచి రిక్రూట్ చేసుకోవడానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్నారు.

హరియాణాలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదివే 25 ఏళ్ళ సచిన్ అనే యువకుడు ఈ నియామక ఇంటర్వ్యూలకు హాజరయ్యాడు. 'నిత్యం బాంబుల వర్షం కురుస్తున్నా, రాకెట్స్ నెత్తిపైనే తిరుగుతూ ప్రాణం ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో పనిచేయటానికి మేము వెళ్తున్నామంటే అందుకు కారణం మన దేశంలో ఏమాత్రం అవకాశాలు లేకనే' అన్న మాటలు నిరుద్యోగం ఎంతగా ఉందో అర్థమవుతుంది. మోదీ ఈ వాస్తవాలను గ్రహించాలి.

– డా॥ కె. సుధాకర్ రెడ్డి । రిటైర్డ్ లెక్చరర్

అన్ని రంగాల్లో ఎన్డీయే ప్రభుత్వ వైఫల్యం

అభిప్రాయం



బొల్లిముంత సాంబశివరావు

దేశంలో సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. కొద్దిరోజుల్లో 10 సంవత్సరాల మోదీ పాలన ముగుస్తుంది. తిరిగి ఎన్నికల్లో గెలిసి అధికారం చేపట్టాలని మోదీ నాయకత్వాన ఎన్డీయే కూటమి, తాను వల్లించే ప్రజాస్వామ్యాన్ని కూడా కాలరాస్తున్నది. ప్రజలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్నీ మోదీ ప్రభుత్వం పూర్తి చేయలేదు. అన్ని రంగాలూ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి.

భారతదేశంలో పని చేసే జనాభాలో 60 శాతం మందికి పని కల్పిస్తున్న వ్యవసాయ రంగం నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. పంటలకు న్యాయమైన ధరలు లభించక రైతాంగం అప్పుల పాలయ్యారు. జాతీయ స్థాయిలో సగటు రైతు కుటుంబం అప్పు 80 వేల పైబడి ఉంది. 10 ఏళ్ల మోదీ పాలనలో లక్షా 50 వేల మంది రైతులు అప్పులు తీర్చలేక ప్రాణాలు కోల్పోయారు. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించకుండా, అందుకు భిన్నంగా 3 వ్యవసాయ చట్టాలు చేసి మద్దతు ధరల ప్రకటన, పంటల కొనుగోళ్ల నుండి తప్పుకుని రైతాంగాన్ని బడా వ్యాపారుల పాలబడేలా చేసింది ప్రభుత్వం. సుదీర్ఘ పోరాటం ద్వారా రైతులు మూడు చట్టాలు రద్దు చేయించారు.

దేశ ప్రయోజనాలను విస్మరించి సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడే విధానాలను మోదీ ప్రభుత్వం తీవ్రతరం చేసింది. పదేళ్లలో లాభాల్లో ఉన్న 64 ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం మూసి వేసి వాటిని అమ్మకానికి పెట్టింది. మోదీ పాలనలో పెట్టుబడిదారులు బ్యాంకులకు బాకీపడ్డ రూ.10 లక్షల కోట్లను 'మొండి బకాయిల' పేరుతో రద్దు చేసింది. కార్పొరేట్ సంస్థలకు 10 శాతం పన్ను తగ్గించి దేశానికి లక్షా 84 వేల కోట్ల నష్టాన్ని కలిగించింది.

మోదీ పాలనలో దేశ, విదేశీ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం దేశ జీడీపీలో 40 శాతం వరకు అప్పులు చేయవచ్చు. 2022 ఆర్థిక సంవత్సరం నాటికి మోదీ ప్రభుత్వం 54 శాతం అప్పు చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ అంతా దారుణంగా ఉందని కాగ్ పేర్కొంది.



నిరుద్యోగం ఎప్పుడూ లేని విధంగా తీవ్ర స్థాయికి చేరుకుంది. 2014 ఎన్నికల ప్రచారంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ప్రతిఏడాది 2 కోట్ల కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ మాయ మాటలు చెప్పి యువత ఓట్లను పొందారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ కల్పనలో దారుణంగా విఫలమయ్యారు.. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్‌లు పూర్తి చేసిన యువతలో నిరుద్యోగం గత పదేళ్లలో రెట్టింపయ్యింది. 2021 ప్రారంభం నుండి 2.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు.

బీజేపీ మొదటి నుండి కార్మిక వర్గ వ్యతిరేకత కలిగి ఉంది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణకు పూనుకుంది. 2015లో బహిరంగంగా మోదీ ఈ విషయం వెల్లడించారు. పరిశ్రమాధిపతుల ప్రయోజనాల కొరకు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ (నియమాలు)లుగా మార్చి కార్మిక హక్కులను హరించారు. 300 మంది లోపు ఉన్న పరిశ్రమల్లో ఉద్యోగుల తొలిగింపుకూ, పరిశ్రమల మూసివేతకూ యజమానులకు హక్కులు కల్పించారు. సమ్మె నోటీస్ కాలాన్ని 60 రోజులకు పెంచారు. కార్మికుల చేత రోజుకు 12 గంటలు పని చేయించుకోవటానికి అవకాశం కల్పించారు. ఈ విధంగా 4 లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులను బానిసలుగా మార్చారు.

విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న డబ్బులు తెప్పించి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని చెప్పారు మోదీ. అధికారంలోకి వచ్చాక దాని ఊసే ఎత్తలేదు. రాష్ట్రాల నామమాత్రపు హక్కులను కూడా రాజ్యాంగ సవరణల ద్వారా హరిస్తున్నారు. ఈడీ, సీబీఐల ద్వారా ప్రతిపక్ష పార్టీల నాయకులపై కేసులు బనాయిస్తున్నారు. పౌరసత్వ చట్ట సవరణ చేసి మతాల మధ్య ఘర్షణలను ప్రేరేపిస్తున్నారు.

ఈ విధంగా పది సంవత్సరాలగా మోదీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నది. అందుకే ఎన్డీయేను ప్రజలందరూ వ్యతిరేకించాలి.

వ్యాసకర్త రైతు కూలీ సంఘం (ఏపీ), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మంత్ర బలం

ఒక నామాన్ని పదే పదే కొన్ని వందల, వేల, లక్షల సార్లు పఠించటం వల్ల అనంతమైన శక్తి సొంతం అవుతుందని ఆధ్యాత్మికవాదులు చెబుతారు. శాస్త్రీయంగా కూడా అది నిరూపితమైన సత్యం. మంత్రం ద్వారా వెలువడే శబ్దం ఉన్నత పరిధిలోకి చేరి విశ్వంతో మీరు కనెక్ట్ అయ్యేలా చేస్తుంది. స్వీయపరివర్తనకు, స్వస్థతకు, ఆధ్యాత్మిక వికాసానికి మంత్రసాధనను మించినది మరొకటి లేదు. అమెరికాకు చెందిన థామస్ ఆష్లే ఫరాండ్ స్వీయ అనుభవంతో మంత్ర సాధనలోని ఔన్నత్యాన్ని గ్రహించాడు. 'హీలింగ్ మంత్రాస్' అన్న తన పుస్తకంలో సంస్కృత మూలంతో ఉన్న 50 శ్లోకాలను వాటి అర్థాలతో వివరించాడు. మన ఇష్టదైవాన్ని ఆధారంగా చేసుకుని, ఏ సమస్యకు ఏ మంత్రం పఠించాలో కూడా ఆయన చెప్పటం విశేషం. ఇందులో మనకు బాగా పరిచయం అయిన 'ఓం'; 'ఓం నమః శివాయ'; 'ఓం నమో భగవతే వాసుదేవాయ'; 'హరే రామ హరే రామ, రామ రామ హరే హరే... హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే'; 'ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ (గాయత్రీ మంత్రం)'; 'ఓం శ్రీమాత్రే నమః' తదితర మంత్రాలు కనిపిస్తాయి. ఆరోగ్యాభివృద్ధికి 'హమ్ ఫట్ స్వాహా' వంటి మంత్ర సాధన వల్ల ప్రయోజనం కలుగుతుందని రచయిత చెబుతారు.

హృదయ పూర్వకంగా, భక్తి పూర్వకంగా సాధన చేసినప్పుడే వీటి వల్ల ఫలితం ఉంటుంది. నామ జపం ఫలితం ఇవ్వాలంటే మొక్కు బడిగా కాకుండా కనీసం లక్షా పాతిక వేలసార్లు జపించాలని థామస్ ఆష్లే చెబుతున్నారు. మంత్రాన్ని జపించినప్పుడు మీరు కంపనాన్ని మేల్కొలుపుతారు. 'ఓం' అనేది వేదాల్లోని మొదటి మంత్రం. సృష్టి, నిర్వహణ, విధ్వంసాన్ని అది సూచిస్తుంది. ఓం సాధన ద్వారా కూడా అత్యున్నత ఆధ్యాత్మిక అనుభూతులను సొంతం చేసుకోవచ్చు. మంత్రం... సాధకునికి ముక్తిని ప్రసాదిస్తుంది. తన ఆధ్యాత్మిక స్పృహను విశ్వవ్యాప్త స్పృహతో విలీనం అయ్యేలా చేస్తుంది. స్వీయ సాధనతోనే మంత్రబలంలో ఉన్న శక్తి ఎవరికైనా అర్థం అవుతుంది.

– డా॥ పార్థసారథి చిరువోలు

ల్యాండ్ టైట్లింగ్ చట్టం చేయమని చెప్పింది కేంద్రమే

2019లో ముసాయిదా చట్టం చేసిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం

దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈ చట్టం చేయాలని సిఫారసు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తెచ్చిన లాండ్ టైట్లింగ్ చట్టంపైనా చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారానికి దిగింది. ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడే లాండ్ టైట్లింగ్ చట్టాన్ని నీతి ఆయోగ్ సిఫారసు చేసింది. ఈ మేరకు 2019లో కేంద్రం ఓ ముసాయిదా చట్టాన్ని రూపొందించింది. అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని సూచించింది. దీనికి అనుగుణంగానే ప్రజల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా దేశంలోనే తొలిసారిగా కట్టుదిట్టమైన చట్టాన్ని రాష్ట్రంలో వైఎస్ జగన్ ప్రభుత్వం రూపొందించింది. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఈ చట్టం రాలేదు. వాస్తవంగా ఈ చట్టం ఇంకా రాష్ట్రంలో అమలులోకి రాలేదు. గెజిట్ మాత్రమే జారీ చేసింది. అమలుకు అవసరమైన నిబంధనలు, మార్గదర్శకాలను ఇంకా జారీ చేయలేదు. అవి జారీ అయ్యాక చట్టం అమలవుతుంది. ఇంకా ఏమీ లేకుండానే టైటిల్ రిజిస్టర్ అధికారిగా ఎవరు ఉంటారో తెలియకుండానే, చాలా అంశాలపై స్పష్టత రాకుండానే దానిపై రాజకీయ, స్వార్థ ప్రయోజనాల కోసం చంద్రబాబు బ్యాచ్ దుష్ప్రచారం చేయడం విస్మయం కలిగిస్తోంది.

ఈ చట్టం కోసం 40 ఏళ్లుగా ప్రయత్నాలు

ప్రస్తుతం బ్రిటిష్ హయాంలో రూపుదిద్దుకున్న భూ రికార్డులే ఇప్పటికీ అమల్లో ఉన్నాయి. బ్రిటిష్ వాళ్లు భూమి శిస్తు వసూలు కోసం భూ రికార్డులు తయారు చేశారు. ఆ రికార్డులతో భూ యజమానులకు ఊహాజనిత హక్కులే ఉన్నాయి. దీనివల్ల ఎవరైనా, ఎప్పుడైనా ఆ హక్కుల్ని సవాల్ చేసే పరిస్థితి నెలకొంది. అందుకే కచ్చితమైన హక్కులు ఇచ్చేలా టైటిల్ గ్యారంటీ చట్టాన్ని తేవాలని 40 ఏళ్లుగా దేశంలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత కచ్చితమైన హక్కులతో ఆధునిక భూ రికార్డులు తయారు చేయాలనే ఉద్దేశంతో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లాండ్ టైట్లింగ్ చట్టాన్ని ప్రతిపాదించింది. దీనిని అన్ని రాష్ట్రాలూ అమలు చేయాలని సూచించింది. దాని ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని రూపొందించింది.

ఇదేమి తీరు బాబూ..

కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో తేవాలని చెబుతున్న చట్టాన్ని చంద్రబాబు వ్యతిరేకించడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకొని అదే బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన చట్టాన్ని వద్దనడం ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాన్ని రద్దు చేస్తామని కూడా చంద్రబాబు నిస్సిగ్గుగా ప్రకటించారు. దీన్నిబట్టి చంద్రబాబుకి ఒక విధానం అంటూ ఏమీ ఉండదన్న విషయంలో మరోసారి నిరూపించుకున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కేంద్రం చెప్పిన చట్టాన్ని కేవలం భూములు కొల్లగొట్టడానికి చేస్తున్న చట్టంగా ఆయన చిత్రీకరిస్తుండటం చంద్రబాబు విపరీత పోకడలకు నిదర్శనమే. కేవలం జగన్ ప్రభుత్వం తెచ్చిన చట్టంపై ప్రజల్లో దుష్ప్రచారం చేసి, లబ్ధి పొందడమే బాబు లక్ష్యమని, ఇక్కడ కూడా ప్రజల మేలు ఆయనకు పట్టదని టీడీపీ నేతలే చెబుతున్నారు. భూ రికార్డుల వ్యవస్థను సమూలంగా మార్చి, భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ మారడం ఆయనకు ఇష్టం లేదని, ప్రజలు భూ వివాదాలతో కునారిల్లిపోవాలని ఆయన కోరుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. దీనికి ఎల్లోమీడియా వంతపాడుతూ రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడే చట్టంపై ప్రజల్లో వ్యతిరేకత కలిగేలా అడ్డగోలు వాదనలు చేస్తూ స్వార్థ శక్తులకు అనుకూలంగా కథనాలు రాస్తోంది. అసలు చట్టం, దానిలో వాస్తవాలను పరిశీలిస్తే..

కోర్టుల్లో సవాల్ చేయడం కుదరదనేది అపోహే

ఆస్తికి సంబంధించి టీఆర్‌వో చేసిందే తుది నిర్ణయమని, దాన్ని సాధారణ సివిల్ కోర్టుల్లో సవాల్ చేయడం సాధ్యం కాదనే ప్రచారం నిజం కాదు. టీఆర్‌వో టైటిల్ రిజిస్టర్‌ను నిర్వహించే ఒక క్లర్క్ మాత్రమే. టైటిల్ అప్పిలేట్ అథారిటీ చెప్పింది చేయడం తప్ప దేనిపైనా సొంతంగా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉండదు. రిజిస్ట్రేషన్లు, కోర్టు ఆర్డర్ల ప్రకారమే రిజిస్టర్‌లో అతను మార్పులుచేసే వీలుంటుంది. అభ్యంతరం ఉంటే అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అప్పటికీ సంతృప్తి చెందకపోతే హైకోర్టును ఆశ్రయించవచ్చు. ఆస్తిని టీఆర్‌వో వివాదాల రిజిస్టర్‌లో చేరిస్తే దానిపై హైకోర్టులో తప్ప కింది కోర్టుల్లో సవాలు చేయడానికి అవకాశం ఉండదనే ప్రచారం కూడా నిజం కాదు. ఏదైనా ఆస్తిని వివాదాల రిజిస్టర్‌లో చేర్చడంపై అభ్యంతరం ఉంటే అప్పిలేట్ అథారిటీ దగ్గర అప్పీల్ చేసుకోవచ్చు. అక్కడా న్యాయం జరగలేదనుకుంటే హైకోర్టుకు వెళ్లవచ్చు. ఆస్తికి సంబంధించిన అన్ని వ్యవహారాలు టీఆర్‌వో కనుసన్నల్లోనే ఉంటుందని ప్రజలను భయపెట్టేలా ప్రచారం చేస్తున్నారు. టైటిల్ రిజిస్టర్‌లో రికార్డులు భద్రంగా, సురక్షితంగా ఉంటాయి. అత్యంత కట్టుదిట్టంగా, పారదర్శకమైన విధానంలో టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి వాటిని నిర్వహిస్తారు. టీఆర్‌వో అధికార పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే లేదా ఎంపీ చేతిలో ఉంటారని, రికార్డును ఎప్పుడైనా మార్చేయవచ్చన్నది కూడా విష ప్రచారమే. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ఉన్నట్టే టీఆర్‌వో కూడా ఉంటారు. ఇప్పుడున్న రెవెన్యూ అధికారులు ఇష్టం వచ్చినట్లు భూమి రికార్డులు మార్చేస్తున్నారా? సెటిల్మెంట్ రికార్డు (ఆర్ఎస్ఆర్)ను రెవెన్యూ వ్యవస్థే తయారు చేసింది. ప్రస్తుతం భూములకు సంబంధించిన బలమైన సాక్ష్యం ఆ రికార్డే. అందులో కోర్టు జోక్యం లేదు. ఈనాం రైత్వారీ పట్టాలిచ్చింది వాళ్లే. ఎస్టేట్ అబాలిషన్ కింద తుది హక్కులు నిర్ధారించింది రెవెన్యూ అధికారులే. ఇప్పుడున్న రికార్డులన్నీ రెవెన్యూ తయారు చేసినవే. అలాంటప్పుడు లాండ్ టైట్లింగ్ చట్టం ప్రకారం కొత్త రికార్డులు తయారు చేసే పనిని వారికి కాకుండా ఎవరికి ఇస్తారు? టైటిల్ రిజిస్టర్ ఆన్‌లైన్‌లో ఉంటుంది. అందులో ఏమైనా మార్పులు చేయాలంటే అది అప్పిలేట్ అథారిటీ లేదా కోర్టు ఆర్డర్ ద్వారానే జరుగుతాయి తప్ప వేరే విధంగా అవకాశం ఉండదు. అది కూడా ఆటో మ్యుటేషన్ ద్వారానే జరుగుతాయి. ఇంతకంటె పారదర్శకం, పటిష్టమైన విధానం ఏముంది? లాండ్ టైట్లింగ్ యాక్ట్ వచ్చింది వివాదాలు లేని సమాజాన్ని తీసుకువచ్చి ప్రజలను ఆ వివాదాల నుంచి విముక్తి చేయడం కోసమే.



టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి సర్వస్వం కాదు

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం ప్రకారం నియమితుడయ్యే భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (టీఆర్‌వో) పరిధిలోకి ప్రజల స్థిరాస్తులన్నీ వెళ్లిపోతాయన్నది తప్పుడు ప్రచారమే. లాండ్ టైట్లింగ్ అప్పిలేట్ అథారిటీ ఆర్డర్ లేకుండా టీఆర్‌వో టైటిల్ రిజిస్టర్‌లో ఏ మార్పూ చేసే అవకాశం ఉండదు. టీఆర్‌వో ప్రజల ఆస్తి హక్కుల టైటిల్ రిజిస్టర్‌ను మాత్రమే నిర్వహిస్తారు. అప్పిలేట్ అథారిటీ ఇరు పార్టీల వాదనలు విన్న తర్వాతే ఆర్డర్ ఇస్తారు. ఈ అధికారి జాయింట్ కలెక్టర్, అంతకంటే పైస్థాయి అధికారి మాత్రమే ఉంటారు. నిజానికి అప్పిలేట్ అధికారి ఆర్డర్ ఇచ్చాక కూడా టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి నేరుగా దాన్ని రిజిస్టర్‌లో మార్పు చేయలేరు. ఆర్డర్ ప్రకారం ఆటో మ్యుటేషన్ జరిగిపోతుంది. ఇక్కడ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సివిల్ కోర్టుల జోక్యం ఉండదు. దీనివల్ల ప్రజల ఆస్తికి పూర్తి భద్రత ఏర్పడుతుంది. స్థిరాస్తిని కొనుక్కుంటే రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత దాన్ని టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలనేది కూడా స్వార్థపరులు సృష్టించిన అపోహే. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యుటేషన్ జరిగిపోతుంది. అలాంటప్పుడు తిరిగి టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి దగ్గర నమోదు చేయించుకోవాలని చెప్పడం ప్రజలను వంచించడమే.

సుజనా అప్పుల లెక్క తీయండి

రిజల్యూషన్ ప్రొఫెషనల్ మధుసూదనరెడ్డికి ఎన్‌సీఎల్‌టీ సూచన

- వాటిని సుజనా ఎలా తీరుస్తారో బెంచ్‌కు తెలియజేయాలి
- ఆయన పరిష్కారానికి రుణదాతలు అంగీకరిస్తే సరి
- లేదంటే దివాలా ప్రక్రియ మరింత ముందుకు..
- తీర్పు పూర్తి కాపీని విడుదల చేసిన ఎన్‌సీఎల్‌టీ



సాక్షి, హైదరాబాద్: టీడీపీ అధినేత చంద్రబాబుకు సన్నిహితుడు, విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎంపీ వై. సుజనా చౌదరి వ్యక్తిగత దివాలా ప్రక్రియకు రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా మలిగి మధుసూదన రెడ్డిని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్ నియమించింది. సుజనా చౌదరి అప్పుల లెక్కలు తీయాలని ఆదేశించింది. సుజనా చౌదరి దివాలా పరిష్కార ప్రక్రియకు ఇప్పటికే అంగీకరించిన ఎన్‌సీఎల్‌టీ.. ఆ తీర్పు పూర్తి ప్రతిని తాజాగా విడుదల చేసింది. దివాలా ప్రక్రియ ముగిసే వరకు సుజనా (రుణ గ్రహీత) ఆస్తుల క్రయవిక్రయాలు, ఇతరుల పేరిట బదిలీ చేయడం లాంటివి చెల్లవని తేల్చిచెప్పింది. దివాలా ప్రక్రియ అంతా ఎలా నిర్వహించాలో ఎన్‌సీఎల్‌టీ జుడిషియల్ సభ్యుడు రాజీవ్ భరద్వాజ్, టెక్నికల్ సభ్యుడు సంజయ్‌పూరి ధర్మాసనం రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు స్పష్టంగా వివరించింది. దివాలా ప్రక్రియకు వెళ్లిన స్బెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఎస్‌బీఐకి రూ. 562,84,30,310 (అసలు, వడ్డీ కలిపి) రుణ బకాయి పడిందని, దీనికి సుజనా చౌదరి వ్యక్తిగతంగా గ్యారెంటీ ఇచ్చినందున, ఆయనను దివాలాదారుగా ప్రకటించి, రుణ పరిష్కార ప్రక్రియ ప్రారంభించాలని కోరుతూ బ్యాంకు 2021లో ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. దీనిపై విచారించిన ఎన్‌సీఎల్‌టీ మధ్యంతర రిజల్యూషన్ ప్రొఫెషల్ (ఐఆర్‌పీ)గా మధుసూదన్‌రెడ్డిని నియమించింది. వ్యకిగత హామీదారుకు రుణాల చెల్లింపు కోసం బ్యాంక్ సమయం ఇచ్చిందని, అయినా చెల్లించడంలో ఆయన విఫలమయ్యారని ఐఆర్‌పీ నివేదిక అందజేశారు. పిటిషన్‌ను అనుమతించి దివాలా ప్రకియను ప్రారంభించవచ్చని చెప్పారు. ఈ నివేదికను పరిశీలించి, ఇరుపక్షాల వాదనలు విన్న ఎన్‌సీఎల్‌టీ తీర్పు వెలువరించింది.

తీర్పులో ప్రధానాంశాలు..

సుజనా చౌదరిపై దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభిస్తున్నాం. ఆయన వ్యక్తిగత హామీదారుగా ఉన్నందున అన్ని అప్పులపై 180 రోజుల పాటు మారటోరియం వర్తిస్తుంది. ఈ సమయంలో ఆయన తన ఆస్తుల క్రయవిక్రయాలు, ఇతరులకు బదిలీ వంటి లావాదేవీలు నిషేధం. మా ఉత్తర్వుల కాపీ ఎన్‌సీఎల్‌టీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన 7 రోజుల్లోగా సుజనాకు అప్పులు ఇచ్చిన వారి నుంచి వివరాలు కోరుతూ రిజల్యూషన్ ప్రొఫెషనల్ పూర్తి వివరాలతో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలి. వ్యక్తిగత హామీదారు సుజనా, కార్పొరేట్ రుణగ్రహీత స్బెండిడ్ కంపెనీ ఉంటున్న రాష్ట్రంలో విస్తృత సర్క్యులేషన్ ఉన్న ఆంగ్ల, మాతృ భాష (తెలుగు) పత్రికల్లో ఈ నోటీసులు ప్రచురించాలి. ఆ తర్వాత రుణదాతలు క్లెయిమ్‌లు సమర్పించేందుకు 21 రోజుల సమయం ఇవ్వాలి. 30 రోజుల్లోగా రిజల్యూషన్ ప్రొఫెషనల్ రుణదాతల జాబితా, ఇతర వివరాలన్నీ సిద్ధం చేయాలి. రుణదాతలకు ఎలా చెల్లింపులు చేస్తారో సుజనా నివేదిక ఇవ్వాలి. రుణదాతల జాబితా, సుజనా నివేదికను ఎన్‌సీఎల్‌టీ బెంచ్‌కి రిజల్యూషన్ ప్రొఫెషనల్ అందజేస్తారు. చివరి క్లెయిమ్ అందిన 21 రోజుల్లోగా ఈ ప్రక్రియంతా పూర్తి కావాలి. అప్పటి నుంచి 28 రోజుల్లోగా రిజల్యూషన్ ప్రొఫెషనల్ రుణదాతలతో సమావేశం ఏర్పాటు చేయాలి. ఈ సమావేశం అవసరం లేదని రిజల్యూషన్ ప్రొఫెషనల్ సిఫార్సు చేస్తే, దానికి కారణాలను తెలపాలి. సుజనా నివేదికను రుణదాతలకు అందజేసి, వారి అభిప్రాయం తీసుకుని, ఆ వివరాలను ఎన్‌సీఎల్‌టీకి సమర్పించాలి' అని పేర్కొంది. సుజనా చెల్లింపుల విధానానికి రుణదాతలు అంగీకరిస్తే అంతటితో ప్రక్రియ ముగుస్తుంది. లేదంటే ఆస్తులు వేలం వేసి చెల్లించేలా దివాలా ప్రక్రియ ముందుకు వెళ్లనుంది.


జగన్ వేదన ఇప్పుడు గుర్తుకొచ్చిందా!

- విజయమ్మ మీద పోటీ చేయించిన రోజు వారి మనోవేదన గుర్తులేదా?
- సంబంధంలేని వారిని టార్గెట్ చేసి ఇరికించడం నీకు తప్పనిపించడంలేదా?
- జగన్‌ను ఒంటరిని చేసి మీ స్వార్థం మీరు చూసుకోలేదా?
- సంబంధంలేని వారిని వివేకా కేసులో ఇరికించడం తప్పనిపించడంలేదా?
- ఆయన హత్యకు కారకులైన వారు మీతోనే.. మీలోనే ఉన్నారు
- వివేకా భార్య సౌభాగ్యమ్మకు వైఎస్ భాస్కరరెడ్డి సతీమణి బహిరంగ లేఖ

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

సుజనా ఆస్తులు, అఫిడవిట్‌పై అనుమానాలు

- తన ఆస్తులు కేవలం రూ.34 కోట్లేనని తెలిపారు
- మరి ఎస్‌బీఐకి రూ.500 కోట్లకు గ్యారెంటీ ఎలా ఇచ్చారు?
- అఫిడవిట్‌తో పాటు ఆయన ఆస్తులపై విచారణ జరగాలి: ఎంపీ కేశినేని నాని



పటమట (విజయవాడపశ్చిమ): సుజనాచౌదరి ఆస్తులు, ఆయన సమర్పించిన అఫిడవిట్లపై అనుమానాలున్నాయని విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆరోపించారు. సుజనా తన ఆస్తులు కేవలం రూ.34 లక్షలుగా చెప్పారని, కానీ ఎస్‌బీఐకు రూ.500 కోట్లకు గ్యారెంటీ ఎలా ఇచ్చారో, వాటిని బ్యాంకులు ఎలా ఆమోదించాయో అర్థం కావడంలేదన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో కలిసి కేశినేని నాని 51వ డివిజన్ కొండ ప్రాంతంలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మీడియాతో మాట్లాడారు. ఇటీవల ఎస్‌బీఐ సుజనాపై కోర్టుకు వెళ్లగా బ్యాంకుకు మద్దతుగా తీర్పు ఇచ్చిందన్నారు. ఎన్నికల అఫిడవిట్‌తో పాటు.. ఆయన ఆస్తులపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రీయం

నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయాలి

సివిల్స్ ర్యాంకర్లకు గవర్నర్ రాధాకృష్ణన్ హితవు



సివిల్స్ ర్యాంకర్లను సత్కరిస్తున్న గవర్నర్

సాక్షి, హైదరాబాద్: ప్రజాసేవలో నిజాయితీ, నిష్పక్షపాతం, చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలుగు రాష్ట్రాల నుంచి సివిల్స్- 2023లో ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సూచించారు. తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్, రాజ్‌భవన్ సంయుక్తంగా నిర్వహించిన ఇన్‌స్పైర్-2024 కార్యక్రమంలో ఆయన ర్యాంకర్లను సత్కరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ సమాజానికి మేలు చేయడంలో ఎన్నడూ వెనకడుగు వేయరాదని హితవు పలికారు. సివిల్స్ ప్రపంచంలోనే అత్యంత కఠినమైన పరీక్షల్లో ఒకటని పేర్కొన్నారు. ఇలాంటి పరీక్షలకు హాజరయ్యేలా అత్యధిక శాతం అభ్యర్థులను ప్రోత్సహించి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందన్నారు. ఉమ్మడి ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికీ, తెలుగు భాష, సంస్కృతి ఒక్కటేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి తదితరులు పాల్గొన్నారు.

'సివిల్ జడ్జి పరీక్ష తేదీ మార్చండి'



అశోక్‌గౌడ్

సాక్షి, హైదరాబాద్: జూన్ 16న నిర్వహించనున్న సివిల్ జడ్జి నియామక పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ (హెచ్‌సీఏఏ) మాజీ అధ్యక్షుడు, టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టీఐ విభాగం చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ లేఖ రాశారు. హైకోర్టు విడుదల చేసిన సివిల్ జడ్జి పరీక్షల స్క్రీనింగ్ టెస్ట్, యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష రెండూ జూన్ 16నే ఉన్నాయని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. చాలామంది యువ న్యాయవాదులు సివిల్స్, సివిల్ జడ్జి పరీక్షలు రాస్తున్నందున పరీక్ష వాయిదా వినతిని పరిశీలించాలని కోరారు.



అస్సాంలో బ్రహ్మపుత్ర నది మీదుగా బాగ్‌మోరా ఛపోరీ ద్వీపంలో పోలింగ్ కేంద్రానికి పడవలో బయల్దేరిన ఎన్నికల సిబ్బంది

నేడే రెండో దశ

13 రాష్ట్రాల్లో 88 స్థానాలకు ఎన్నికలు

సాక్షి, న్యూఢిల్లీ: సార్వత్రిక పోరులో రెండో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. రెండో దశలో 13 రాష్ట్రాల్లోని 88 స్థానాల్లో నేడు ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ నిర్వహించనున్నారు. 16 లక్షలకుపైగా సిబ్బందితో పోలింగ్‌కు ఈసీ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. వాస్తవానికి 89 స్థానాల్లో పోలింగ్ జరగాల్సి ఉంది. కానీ మధ్యప్రదేశ్‌లోని బైతూల్‌లో బీఎస్పీ అభ్యర్థి హఠాన్మరణంతో అక్కడ ఓటింగ్‌ను మే 7వ తేదీకి వాయిదావేశారు. ఈరోజు కేరళలోని అన్ని 20 స్థానాలకు ఒకేసారి పోలింగ్ నిర్వహించనున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఈ 89 స్థానాల్లో ఎన్డీఏ కూటమి 56 చోట్ల, యూపీఏ కూటమి 24 చోట్ల విజయం సాధించాయి.

ఇప్పటికే తొలి దశలో 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు ఏప్రిల్ 19వ తేదీన జరిగిన ఓటింగ్‌లో 65.5 శాతం పోలింగ్ నమోదైన విషయం విదితమే. నేతల మాటల మంటలు ఎన్నికల వేడిని మరింత రాజేసిన నేపథ్యంలో ఎండవేడిమిని సైతం తట్టుకుని ఈదఫా ఓటర్లు ఏ మేరకు పోలింగ్‌శాతాన్ని పెంచేస్తారో నేటితో తేలిపోనుంది. ఎండవేడి కారణంగా బిహార్‌లోని నాలుగు నియోజకవర్గాల్లో పోలింగ్ సమయాన్ని పెంచారు.

బరిలో కేంద్ర మంత్రులు

రెండోదశ పోలింగ్ ఉన్న స్థానాల్లో కేరళలోని వయనాడ్ స్థానంలో రాహుల్ గాంధీ, సీపీఐ నాయకురాలు అన్నీ రాజా, బీజేపీ నుంచి కె. సురేంద్రన్ బరిలో నిలిచారు. తిరువనంతపురంలో నాలుగోసారి గెలవాలని శశిథరూర్ ఆశపడుతుండగా ఆయనను నిలువరించేందుకు కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ రంగంలో దిగారు. కర్ణాటకలోని బెంగళూరు సౌత్‌లో బీజేపీ నేత తేజస్వీ సూర్య, కాంగ్రెస్ నాయకురాలు సౌమ్యా రెడ్డి మధ్య పోటీ నెలకొంది. ఉత్తరప్రదేశ్ నుంచి హేమామాలిని, అరుణ్ గోవిల్ పోటీచేస్తున్నారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జోధ్‌పూర్ నుంచి మూడోసారి గెలవాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఓం బిర్లా, డీకే సురేశ్(కాంగ్రెస్), కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి(జేడీఎస్), ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ భఘేల్(రాజ్‌నంద్‌గావ్), సుకాంత మజుందార్(బీజేపీ), రాజేశ్ రంజన్ అలియాస్ పప్పూ యాదవ్, వైభవ్ గెహ్లాట్, వి.సోమన్న, మన్సూర్ అలీ ఖాన్, కైలాశ్ చౌదరి సైతం తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కేరళలో 20 సీట్లకుగాను ఓడిపోయిన ఏకైక అలప్పుజ సీటును ఈసారి ఎలాగైనా గెలవాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కాంగ్రెస్ కూటమి బరిలో నిలిపింది.

రాష్ట్రం	సీట్లు
కేరళ	20
కర్ణాటక	14
రాజస్థాన్	13
మహారాష్ట్ర	8
ఉత్తరప్రదేశ్	8
మధ్యప్రదేశ్	6
అస్సాం	5
బిహార్	5
ఛత్తీస్‌గఢ్	3
పశ్చిమబెంగాల్	3
మణిపూర్	1
త్రిపుర	1
జమ్మూకశ్మీర్	1

కేరళలో బీజేపీ బోణీ కొట్టేనా?

కేరళలో ఎలాగైనా బోణీ కొట్టేందుకు బీజేపీ కంకణం కట్టుకుంది. అందుకే తొలి దశ ఎన్నికలు పూర్తయ్యాక కొత్తగా కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేస్తోందని తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. ఓబీసీలకు కేటాయించిన కోటాలోనే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తూ వారిపై కాంగ్రెస్ అతి ప్రేమ చూపిస్తోందంటూ మోదీ చేస్తున్న తీవ్ర విమర్శలు కేరళలో పాగా వేసేందుకు పనికొస్తాయా అనే చర్చ సర్వత్రా నెలకొంది. ముస్లింలను చొరబాటుదారులంటూ, హిందూ మహిళల మంగళసూత్రాలు, బంగారం లాగేసుకుని ముస్లింలకు పంచనుందన్న మోదీ ప్రసంగాలు ఏ మేరకు ముస్లిమేతర ఓట్లను బీజేపీ తన వైపునకు తిప్పుకోనుందో చూడాలి.

రెండో విడత 88 స్థానాలు

జనరల్	73
ఎస్టీ	6
ఎస్సీ	9
మొత్తం అభ్యర్థులు	1,202
పురుషులు	1,098
మహిళలు	102
థర్డ్ జెండర్	2
మొత్తం ఓటర్లు	15.88 కోట్లు
పురుషులు	8.08 కోట్లు
మహిళా ఓటర్లు	7.8 కోట్లు
థర్డ్ జెండర్	5,929
తొలిసారి ఓటర్లు	34.8 లక్షలు
పోలింగ్ స్టేషన్లు	1.67 లక్షలు



ఎన్నికల విచిత్రం

రెండో దశ పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల సామగ్రిని కొవ్వొత్తుల వెలుగుల్లోనే సరిచూసుకుంటున్న పోలింగ్ సిబ్బంది. గురువారం అస్సాంలోని మోరిగావ్ జిల్లాలో తీసిందీ ఫొటో

కాంగ్రెస్ వస్తే దేశమంతటా కర్ణాటక మోడల్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మండిపాటు

- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను, హక్కులను కాజేసే కుట్ర
- దొడ్డిదారిన ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ కుతంత్రం
- ఆస్తులు కాపాడుకోవడానికే రాజీవ్ గాంధీ ఎస్టేట్ డ్యూటీ రద్దు చేశారు
- ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ

ఆగ్రా/మొరేనా: సార్వత్రిక ఎన్నికల వేళ ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శల దాడిని రోజురోజుకూ ఉధృతం చేస్తున్నారు. సంపద పునఃపంపిణీ, ఓబీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ను ఇరుకున పెడుతున్నారు. ప్రజలు కష్టపడి సంపాదించి, దాచుకున్న సొమ్మును దోచేయడానికి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను, హక్కులను దొడ్డిదారిన కాజేసి, ఓటు బ్యాంక్‌కు కట్టబెట్టడానికి కాంగ్రెస్ పెద్ద కుట్ర పన్నిందని మరోసారి నిప్పులు చెరిగారు. గురువారం ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో, బరేలీ, షాజహాన్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని మొరేనా నగరంలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని మండిపడ్డారు. ప్రధానమంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే...

అడ్డుగోడను నేను..

''మన తల్లులు, అక్కచెల్లెమ్మల సొత్తుపై కాంగ్రెస్ నాయకులు గురిపెట్టారు. అధికారంలోకి రాగానే తస్కరించాలని కుట్ర పన్నారు. మన ఆడపడుచుల సొమ్మును ఎవరూ దోచుకెళ్లకుండా నేను కాపలాదారుడిగా పనిచేస్తున్నా. మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా. ప్రజలకు, కాంగ్రెస్‌కు మధ్య ఒక అడ్డుగోడగా నేను నిల్చున్నా. ప్రజల ఆస్తులను కాంగ్రెస్ దోచుకోకుండా కాపాడుతున్నా. జనం ఆస్తులను, సంపదను ఎక్స్‌–రే తీస్తామని కాంగ్రెస్ రాజకుమారుడు అంటున్నారు. ప్రజలపై వారసత్వ పన్ను విధించాలని మరో కాంగ్రెస్ నాయకుడు చెబుతున్నారు. ఎవరైనా ఆస్తి సంపాదించి మరణిస్తే అందులో 55 శాతం ఆస్తిని స్వాధీనం చేసుకొని, మిగతా 45 శాతం ఆస్తిని వారసులకు ఇస్తారట! ఇదెక్కడి న్యాయమో అర్థం కావడం లేదు. మతపరమైన రిజర్వేషన్లను మన రాజ్యాంగం అనుమతించదు. అయినా కాంగ్రెస్ పార్టీ మతం ఆధారంగా మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతోంది. తద్వారా రాజ్యాంగాన్ని కించపరుస్తోంది. మతం ఆధారంగా రిజర్వేషన్ల వ్యవస్థ తీసుకొచ్చేందుకు ఇప్పటిదాకా కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలను కోర్టులు తిరస్కరించాయి. అందుకే ఆ పార్టీ దొడ్డిదారిని ఎంచుకుంది. మైనార్టీలను ఓబీసీ కోటాలో చేర్చి రిజర్వేషన్లు ఇచ్చేస్తోంది. కర్ణాటకలో ముస్లింలను ఇప్పటికే చట్టవిరుద్ధంగా ఓబీసీ కేటగిరీలో చేర్చి, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పదే పదే ఈ విషయం చెబుతోంది. మేనిఫెస్టోలో కూడా చేర్చింది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలుత ఆంధ్రప్రదేశ్‌లోనే ముస్లిం రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి. కేంద్రంలో అధికారంలోకి రాగానే కర్ణాటక మోడల్‌ను దేశమంతటా అమలు చేయాలన్నదే కాంగ్రెస్ కుయుక్తి. నేను కూడా ఒక ఓబీసీనే. కర్ణాటక మోడల్ నాకు ఆందోళన కలిగిస్తోంది. ఇక సామాన్య ప్రజల సంగతి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను, హక్కులను ఎవరూ తస్కరించకుండా రక్షణ కల్పించడానికి ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని మేము అడుగుతున్నాం. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే.. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల కుటుంబాల్లో రెండు ఉద్యోగాలు ఉంటే అందులో ఒకటి బలవంతంగా లాగేసుకుంటారు. ముస్లింలకు కట్టబెడతారు. ఇలాంటి బుజ్జగింపు రాజకీయాలు మన దేశాన్ని ముక్కలు చేస్తాయని అందరూ తెలుసుకోవాలి. సంతుష్టీకరణ(ప్రజలను పూర్తిస్థాయిలో సంతృప్తిపర్చడం) ద్వారా తుష్టీకరణ(బుజ్జగింపు)ను అంతం చేయాలన్నదే మా ప్రయత్నం.



అసలు లోగుట్టు ఇదే..

ఎస్టేట్ డ్యూటీ(పన్ను)ని అప్పట్లో ప్రధాని రాజీవ్ గాంధీ రద్దు చేశారని కాంగ్రెస్ నాయకులు గొప్పగా చెబుతున్నారు. నిజానికి ఇందిరా గాంధీ మరణం తర్వాత ఆమె ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా కాపాడుకోవడానికి ఎస్టేట్ డ్యూటీని కుమారుడు రాజీవ్ గాంధీ రద్దు చేశారు. అసలు లోగుట్టు ఇదే. ఇందిరా గాంధీ నుంచి బదిలీ అయిన ఆస్తులను ఆమె కుటుంబంలో నాలుగు తరాలు చక్కగా అనుభవించాయి. ఇందిరా గాంధీ మరణం కంటే ముందు ఎస్టేట్ డ్యూటీతో భారీగా లాభపడిన కాంగ్రెస్ ఇప్పుడు అదే విధానం తీసుకురావాలని భావిస్తోంది. బీజేపీ ఉన్నంతకాలం కాంగ్రెస్ ఆటలు సాగవు. జనం ఆస్తులను కాజేసే ప్రయత్నాలను కచ్చితంగా తిప్పికొడతాం.

రాయ్‌బరేలీ నుంచి పోటీచేయను: వరుణ్

న్యూఢిల్లీ: శత్రువు బలవంతుడు కాకముందే చిత్తుచేయాలనే సిద్ధాంతాన్ని చాలా మంది నమ్ముతారు. రాయ్‌బరేలీ స్థానంలో అదే రాజకీయ ఎత్తుగడను వేయాలని బీజేపీ భావించింది. కానీ దానికి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. దశాబ్దాలుగా కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ స్థానంలో ఇన్నాళ్లూ సోనియా గాంధీ పోటీచేసి గెలిచారు. ఈసారి ఆమె పెద్దలసభకు మారడంతో ప్రియాంక గాంధీ తొలిసారిగా ఆ స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికలకు అరంగేట్రం చేయనున్నారని వార్తలొచ్చాయి. ఒకవేళ అదే నిజమైతే ఇందిరా గాంధీ, సోనియా గాంధీ తరహాలో గాంధీల కుటుంబం నుంచి మరో మహిళ దేశ రాజకీయాల్లో శక్తివంతురాలిగా ఎదిగే ప్రమాదముందని బీజేపీ ముందే పసిగట్టింది. గాంధీల వారసుడైన తమ నేత వరుణ్ గాంధీని బరిలో దింపాలని నిర్ణయానికొచ్చిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే ఫిలిభిత్ సిట్టింగ్ ఎంపీ అయిన వరుణ్ గాంధీ రాయ్‌బరేలీలో పోటీచేసేదిలేదని కరాఖండీగా చెప్పేశారట. ఎన్నికలపర్వంలో 'గాంధీ వర్సెస్ గాంధీ' అన్నట్లు ఈ స్థానం ప్రధాన ఆకర్షణగా, తీవ్ర చర్చనీయాంశంగా మారడం ఇష్టంలేకే ఆయన ఈ ఆఫర్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది.

అమెరికా నివేదికపై భారత్ సీరియస్

మానవహక్కుల ఉల్లంఘన వ్యాఖ్యలకు దీటైన జవాబు

న్యూఢిల్లీ: భారత్‌లో మానవహక్కుల ఉల్లంఘన ఘటనలు జరుగుతున్నాయంటూ అమెరికా విదేశాంగ శాఖ వెలువర్చిన మానవహక్కుల నివేదికను భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. పూర్తి పక్షపాతధోరణితో వండివార్చిన నివేదిక అది అని ఆగ్రహం వ్యక్తంచేసింది. భారత్‌ను అమెరికా ఏమాత్రం అర్థంచేసుకుందో ఈ నివేదిక తేటతెల్లంచేస్తోందని, దీనిని పట్టించుకోవాల్సిన అవసరమే లేదని ఘాటుగా స్పందించింది. మణిపూర్‌లో జాతుల మధ్య వైరంతో రాష్ట్రంలో జరిగిన పరిణామాలు మానవహక్కుల ఉల్లంఘనకు సాక్ష్యాలుగా నిలిచాయంటూ అమెరికా విదేశాంగ శాఖ వార్షిక మానవహక్కుల నివేదికను ఇటీవల అమెరికా ప్రభుత్వానికి సమర్పించింది. మానవహక్కుల పరిరక్షణకు భారత్ పాటుపడాలని నివేదిక సమర్పణ సందర్భంగా అమెరికా విదేశీవ్యవహారాల శాఖ ఉన్నతాధికారి రాబర్ట్ గిల్‌క్రిస్ట్ వ్యాఖ్యానించారు. దీనిపై గురువారం భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఢిల్లీలో మాట్లాడారు. '' ఈ నివేదికకు ఎలాంటి విలువా లేదు. మీరు కూడా ఏమాత్రం విలువ ఇవ్వకండి' అని అన్నారు.

సీఏఏ ఎవరికి లాభం?

- లోక్‌సభ ఎన్నికల వేళ అమల్లోకి తెచ్చిన మోదీ సర్కారు
- పశ్చిమబెంగాల్లో బాగా కలిసొస్తుందని ఆశాభావం
- కేరళ, అస్సాం, ఈశాన్య రాష్ట్రాల్లోనూ ప్రభావం
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇండియా కూటమి
- అడ్డుకుంటామంటున్న మమత, విజయన్
- చిదంబరం వ్యాఖ్యలతో మళ్లీ దుమారం

సాక్షి, న్యూఢిల్లీ: మోదీ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్, కేరళ, అసోంతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ ఫలితాలను బాగా ప్రభావితం చేసేలా కన్పిస్తోంది. ఈ చట్టానికి నాలుగేళ్ల క్రితమే పార్లమెంటు ఆమోదం లభించినా దేశవ్యాప్త వ్యతిరేకత, ఆందోళనలు తదితరాల నేపథ్యంలో అమలు మాత్రం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు సరిగ్గా ఎన్నికల ముందు దేశమంతటా సీఏఏను అమల్లోకి తెస్తూ మార్చి 11న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో మరోసారి రాజకీయ దుమారం రేగింది. ఎవరేమన్నా సీఏఏ అమలుపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పాలక బీజేపీ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో సీఏఏ ప్రస్తావనే లేకపోవడంపై విపక్ష ఇండియా కూటమి పక్షాలతో పాటు కేరళ సీఎం విజయన్ విమర్శలు గుప్పించారు. దాంతో, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఈ వివాదాస్పద చట్టాన్ని పార్లమెంటు తొలి సమావేశాల్లోనే రద్దు చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ పి.చిదంబరం ప్రకటించారు. దాంతో సీఏఏపై మరోసారి రాజకీయ వేడి రాజుకుంది.

బెంగాల్లో మథువా ఓట్లు బీజేపీకే

రాష్ట్రంలో 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సీఏఏ హామీతోనే బీజేపీ బాగా బలపడింది. రాష్ట్రంలో అధిక సంఖ్యాకులైన నామశూద్ర (మథువా) సామాజికవర్గంలో బీజేపీకి ఆదరణ పెరిగింది. దాంతో 2019 లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో బీజేపీ రికార్డు స్థాయిలో ఏకంగా 18 సీట్లు గెలిచింది. తాజాగా చట్టాన్ని అమల్లోకి తేవడం మరింతగా కలిసొస్తుందని బీజేపీ భావిస్తోంది. దళితులైన మథువాలు దేశ విభజన సమయంలో, 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం సందర్భంగా అక్కడి నుంచి భారీగా బెంగాల్లోకి వలస వచ్చారు. ఉత్తర 24 పరగణాలు, నదియా, పూర్వ బర్ధమాన్, దక్షిణ 24 పరగణాలు, కూచ్ బెహార్ జిల్లాల్లో నివసిస్తున్నారు. వీరిలో అత్యధికులకు పౌరసత్వం లేదు. అందుకే సీఏఏ చట్టానికి అత్యధికంగా మద్దతిస్తున్నది వీరే. 2019 డిసెంబర్‌లో పార్లమెంటు ఈ చట్టాన్ని ఆమోదించినప్పటి నుంచీ దాని అమలు కోసం డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్లో మతువా ఓటర్లు దాదాపు 1.75 కోట్లు ఉన్నట్టు అంచనా! బొంగావ్, బసీర్హాట్, రాణాఘాట్, కృష్ణానగర్, కూచ్ బెహార్ తదితర లోక్‌సభ స్థానాల్లో వీరి ఓట్లు నిర్ణాయకం! వీటిలో ఎస్సీ రిజర్వుడు స్థానాలైన బొంగావ్, రాణాఘాట్, కూచ్ బెహార్ 2019 ఎన్నికల్లో బీజేపీ వశమయ్యాయి. బసీర్హాట్, కృష్ణానగర్ తృణమూల్ పరమయ్యాయి. బొంగావ్ సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి శంతను ఠాకూర్‌ది మథువా సామాజికవర్గమే. ఈసారి కూడా బీజేపీ నుంచి ఆయనే బరిలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం జనాభా 30 శాతమని అంచనా.

ఏమిటీ సీఏఏ చట్టం...?

- విదేశాల్లో మతపరమైన వివక్ష బాధితులై ఊచకోతకు గురైన మైనారిటీలకు భారత పౌరసత్వం కల్పించడం సీఏఏ–2019 చట్టం ఉద్దేశం.
- పాకిస్తాన్, అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్‌ల్లో ఇలా మత హింస బాధితులై 2014 డిసెంబర్ 31, అంతకు ముందు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థులు ఇందుకు అర్హులు. ఈ జాబితాలో హిందూ, సిక్కు, బౌద్ధ, జైన్, పార్శీ, క్రైస్తవ మైనారిటీలున్నారు.
- వారికి సీఏఏ చట్టం కింద ఫాస్ట్‌ట్రాక్ విధానంలో ఆరేళ్లలో భారత పౌరసత్వం కల్పిస్తారు.

అసోం: అసోం (14)తో కలిపి ఈశాన్య రాష్ట్రాల్లో 25 లోక్‌సభ స్థానాలున్నాయి. వాటిలోనూ సీఏఏ ప్రభావం బాగా ఉంటుందని అంచనా. బెంగాలీ మాట్లాడే శరణార్థులందరినీ 'హిందూ–ముస్లింలు'గా, 'చొరబాటుదారులు'గా స్థానికులు పరిగణిస్తారు. వారికి పౌరసత్వమిస్తే తమ గుర్తింపు, సంస్కృతి, సామాజిక సమీకరణాల వంటివన్నీ తలకిందులవుతాయని పలు ఈశాన్య రాష్ట్రాలు ఆందోళనగా ఉన్నాయి. ముఖ్యంగా అసోం రాజకీయాలు దశాబ్దాలుగా బెంగాలీ వ్యతిరేక భావజాలం చుట్టే కేంద్రీకృతమై ఉన్నాయి. అసోంలో ముస్లింలు ఏకంగా 34 శాతం ఉన్నారు. అసోం ఒప్పందం ప్రకారం 1971 మార్చి 25కు ముందు శరణార్థులుగా వచ్చిన వారిని ఎన్‌ఆర్‌సీలో చేర్చేందుకు వీలు కల్పించారు. అలా దరఖాస్తు చేసుకున్న 3.3 కోట్ల మందిలో 19 లక్షల మందిని తుది లెక్కింపులో అనర్హులుగా ప్రకటించారు. వారిలో అత్యధికులు హిందువులే. దీన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. నిజమైన భారతీయులను పక్కన పెట్టారంటూ ఆందోళనకు దిగింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మరో 5 లక్షల పైచిలుకు బెంగాలీ హిందువులకూ తుది ఎన్‌ఆర్‌సీలో చోటు దక్కలేదు. వారంతా ఇప్పుడు సీఏఏ నుంచి ప్రయోజనం పొందుతారు. అసోం అస్తిత్వ పరిరక్షణే ప్రధాన నినాదంగా 2016, 2021 అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. రెండుసార్లూ బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా నిలిచింది. అసోంలో స్థిరపడిన మియా ముస్లింలపై స్థానికంగా ఉన్న ఆగ్రహం కారణంగా సీఏఏకు రాష్ట్రంలో బాగా మద్దతు కనిపిస్తోంది.

కేరళ: ఈ దక్షిణాది రాష్ట్రంలో ఎలాగైనా పాగా వేయాలని బీజేపీ ఎప్పటినుంచో ప్రయత్నిస్తోంది. హిందువులతో పాటు ఇక్కడ అధిక సంఖ్యాకులైన క్రైస్తవ ఓటర్లను తమవైపు తిప్పుకొనేందుకు బీజేపీకి సీఏఏ కొత్త ఆశాకిరణంగా కనిపిస్తోంది. సీఏఏ అమలు నేపథ్యంలో వారు తమకు మద్దతిస్తారని బీజేపీ భావిస్తోంది. తిరువనంతపురంలో క్రైస్తవుల ఓట్లు 14 శాతానికి పైగా ఉన్నాయి. పథనంతిట్ట, త్రిసూర్ లోక్‌సభ స్థానాల పరిధిలోనూ హిందూ, ముస్లింల కంటే క్రైస్తవులే అధిక సంఖ్యాకులు. పలు స్థానిక క్రైస్తవ మిషనరీలు ఇప్పటికే సీఏఏకు మద్దతు పలికాయి.

ఇదీ విపక్షాల వాదన!

సీఏఏ ప్రకారం పౌరసత్వం పొందేందుకు అర్హుల జాబితాలో ముస్లింలను చేర్చకపోవడాన్ని విపక్షాలన్నీ తీవ్రంగా తప్పుబడుతున్నాయి. పాక్, అఫ్గాన్, బంగ్లాల్లో ముస్లింలు మైనారిటీలు కారు గనకే చేర్చలేదన్న బీజేపీ వాదన సాకు మాత్రమేనని ఆక్షేపిస్తున్నాయి. పౌరసత్వం లేకుండా భారత్‌లో నివాసముంటున్న లక్షలాది మంది ముస్లింలను వెళ్లగొట్టడమే బీజేపీ లక్ష్యమని ఘాటుగా విమర్శిస్తున్నాయి. సీఏఏను నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్నార్సీ)తో అనుసంధానించడం వెనక ఉద్దేశం కూడా ఇదేనంటున్నాయి. ఈ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలంటూ కాంగ్రెస్, టీఎంసీ, సీపీఎం తదితర పార్టీలు ఆందోళనలు కొనసాగిస్తున్నాయి.

'వాట్సాప్'లో సుప్రీంకోర్టు సందేశాలు

సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: డిజిటలైజేషన్‌లో సుప్రీంకోర్టు మరో అడుగు ముందుకేసింది. ఈ–కోర్టులతో ప్రజలకు మరింత చేరువ అయిన సుప్రీంకోర్టు ఇపుడు అడ్వొకేట్ ఆన్ రికార్డ్, కక్షిదారులకు సమాచారం అందించడంలో మరో అడుగేసింది. కాజ్ లిస్ట్, కేసుల జాబితా, ఫైలింగ్, ఆర్డర్లు, తీర్పులు అన్నీ అడ్వొకేట్ ఆన్ రికార్డ్, కక్షిదారులకు వాట్సాప్ సమాచారం ద్వారా అందజేయనున్నట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. ఈ పరిణామాన్ని బిగ్ బ్యాంగ్ ప్రభావంగా సీజేఐ అభివర్ణించారు. కాగితం వాడకాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు.

హోటల్‌లో అగ్ని ప్రమాదం.. పట్నాలో ఆరుగురు మృతి

పట్నా: బిహార్ రాజధాని పట్నాలోని ఓ హోటల్‌లో సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో ముగ్గురు మహిళలు సహా ఆరుగురు మృత్యువాతపడ్డారు. పట్నా జంక్షన్ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని ఓ హోటల్‌లో గురువారం ఉదయం 11 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. అందులో మొత్తం 20 మంది చిక్కుకుపోయారు. అగ్ని మాపక సిబ్బంది కొందరిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. మొత్తం ఆరుగురు చనిపోగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పాలస్తీనియన్లకు అమెరికా విద్యార్థుల సంఘీభావం

వాషింగ్టన్: గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ సైన్యం దాడులను వ్యతిరేకిస్తూ అమెరికాలో విద్యార్థుల నిరసనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. గాజాలో మారణహోమాన్ని వెంటనే ఆపాలని, ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ విశ్వవిద్యాలయాల్లో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. వందలాది మంది ర్యాలీల్లో పాల్గొంటున్నారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలియజేస్తున్నారు. ముందస్తుగా అనుమతి లేకుండా వర్సిటీ ప్రాంగణాల్లో శిబిరాలు ఏర్పాటు చేసుకొని, నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఒక్కరోజే 100 మందికిపైగా విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో గతవారం విద్యార్థుల ఆందోళన ప్రారంభమైంది. క్రమంగా దేశవ్యాప్తంగా ఇతర యూనివర్సిటీలకు వ్యాపించింది.

ఎలక్షన్ బీట్

మోదీ, రాహుల్ ప్రసంగాలపై ఈసీ సీరియస్

- బీజేపీ, కాంగ్రెస్ చీఫ్‌లకు నోటీసులు
- సోమవారంకల్లా సమాధానం ఇవ్వాలని నడ్డా, ఖర్గేలకు ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలు చేసిన ప్రసంగాలపై కేంద్ర ఎన్నికల ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారంటూ ఆయా పార్టీలకు నోటీసులు జారీ చేసింది. నేతల కోడ్ ఉల్లంఘనలకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను బాధ్యులుగా పేర్కొంది. ఏప్రిల్ 29 ఉదయం 11గంటల్లోపు సమాధానం ఇవ్వాలని గురువారం జారీ చేసిన నోటీసుల్లో ఈసీ ఆదేశించింది. 'పార్టీలు తమ అభ్యర్థుల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలి. కానీ ఏకంగా పార్టీల అగ్రనేతలే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. కీలక నేతల ప్రసంగాలు ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతాయి. తీవ్రమైన పరిణామాలకు దారితీసే ప్రమాదముంది. నేతలు ఈసీ నిబంధనలు అతిక్రమించినందుకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయా పార్టీల అధ్యక్షులపై ఉంది. పార్టీల అభ్యర్థులు, ప్రధానంగా స్టార్ క్యాంపెనర్ల ప్రచారసరళి, ప్రసంగాలపై ఆయా రాజకీయ పార్టీలు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం నోటీసులు జారీ చేస్తున్నాం' అని పార్టీల చీఫ్‌లకు పంపిన లేఖల్లో ఈసీ పేర్కొంది. ప్రధానమంత్రిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఫిర్యాదు తీసుకుని ఈసీ స్పందించడం ఇదే తొలిసారి అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

నోయిడాలో డెమోక్రసీ డిస్కౌంట్

పోలింగ్ శాతాన్ని పెంచేందుకు నోయిడాలోని హోటళ్లు, హాస్పిటళ్లు పోటీ పడుతున్నాయి. ఓటర్లకు డిస్కౌంట్లు, ఆఫర్ల వర్షం కురిపిస్తున్నాయి. నోయిడాలోని గౌతమ్ బుద్ధ నగర్‌లో నేడు పోలింగ్ జరగనుంది. ఓటు వేసి వచ్చిన వారికి 'డెమోక్రసీ డిస్కౌంట్' పేరుతో బిల్లుపై 20శాతం డిస్కౌంట్ ఇవ్వాలని నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఆర్‌ఏఐ) నిర్ణయం తీసుకుంది. ఈ నియోజకవర్గం పరిధిలో ఎన్‌ఆర్‌ఏఐ సభ్యత్వం ఉన్న తొమ్మిది రెస్టారెంట్లు రెండు రోజులపాటు ఈ డిస్కౌంట్‌ను కొనసాగిస్తాయని ఎన్‌ఆర్‌ఏఐ యూపీ యూనిట్ హెడ్ వరుణ్ ఖేరా తెలిపారు. ఓటేసి వచ్చి ఇంకు చుక్క ఉన్న వేలు చూపిస్తే చాలు.. డిస్కౌంట్ ఇచ్చేస్తారన్నమాట. ఓటింగ్ శాతాన్ని పెంచడానికే ఈ డిస్కౌంట్ మేళా అని చెబుతున్నారు రెస్టారెంట్ల యజమానులు. ఈ ఆఫర్ ఇస్తున్న రెస్టారెంట్లలో నటి సన్నీ లియోన్ రన్ చేస్తున్న 'చికా లోకా' రెస్టారెంట్ కూడా ఉంది.

ఓట్ ఫర్ హెల్దీ ఇండియా...

ఇక ఆస్పత్రులు సైతం ఇదే బాటలోనడుస్తున్నాయి. 'ఓట్ ఫర్ హెల్దీ ఇండియా' పేరుతో ఓటేసిన వారికి ఫుల్ బాడీ చెకప్ చేస్తామని చెబుతున్నాయి. నోయిడా సెక్టార్ 137లోని ఫెలిక్స్ అనే ఆస్పత్రి ఫుల్ బాడీచెకప్ ఫ్రీగా చేయనుంది. పోలింగ్ జరిగే తేది 26 నుంచి 30 వరకూ ఈ సదుపాయం కొనసాగుతుందని ఆస్పత్రి సీఈఓ, చైర్మన్ డాక్టర్ డీకే గుప్తా తెలిపారు.

బెంగళూరులో ఫ్రీ బీర్...

ఈ ఆఫర్లలో బెంగళూరు ఇంకో ముందడుగు వేసింది. ఓటు వేసిన వారికి ఉచితంగా బీరు ఇస్తామని రెస్టారెంట్లు, ఉచితంగా ప్రయాణ సౌకర్యం కలిప్తిస్తామని ట్యాక్సీ యాజమాన్యాలు ప్రకటించాయి. 'బెంగళూరులో తక్కువ పోలింగ్' అని తరచూ వినే వార్తల్ని తగ్గించడానికేనని చెబుతున్నాయి. నోయిడా మాదిరిగానే ఉచిత హెల్త్ చెకప్ సౌకర్యం ఇక్కడ కూడా ఉంది. అయితే ముందు ఈ ఫ్రీ ప్రకటనపై అభ్యంతరాలు వ్యక్తమవ్వగా.. ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం లేదు కాబట్టి.. బెంగళూరు హైకోర్టు బుధవారం ఓకే చెప్పేసింది. కొన్ని కెఫేలు ఉచితంగా కాఫీని, టిఫిన్ సెంటర్లు దోశలను, ఎండ వేడిని తరిమికొట్టేందుకు ఫ్రూట్ జ్యూస్ ఫ్రీగా ఇస్తామని కొన్ని ఔట్‌లెట్స్ ప్రకటించాయి. అమ్యూజ్‌మెంట్ పార్క్ వండర్‌లా కూడా టికెట్లపై డిస్కౌంట్ ప్రకటించింది.

ఉప ఎన్నిక బరిలో కల్పనా సోరెన్

రాంచీ(జార్ఖండ్): జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భార్య కల్పన గాండే అసెంబ్లీ సీటుకు జరిగే ఉప ఎన్నికలో పోటీ చేస్తారని జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) గురువారం ప్రకటించింది. జేఎంఎంకే చెందిన ఎమ్మెల్యే సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామాతో గిరిదిహ్ జిల్లాలో ఉన్న ఈ సీటు ఖాళీ అయ్యింది. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలతోపాటుగా గాండే అసెంబ్లీ స్థానానికి మే 20వ తేదీన ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఆమె భర్త హేమంత్ సోరెన్‌ను మనీ లాండరింగ్ ఆరోపణలపై ఈడీ జనవరిలో అరెస్ట్ చేయడం తెలిసిందే.

బీజేపీని క్లీన్‌బౌల్డ్ చెయ్యండి: అఖిలేశ్

కన్నౌజ్ లోక్‌సభ స్థానానికి నామినేషన్

కన్నౌజ్ (యూపీ): లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని క్లీన్‌బౌల్డ్ చేయాలని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన కన్నౌజ్ లోక్‌సభ స్థానానికి నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికలను భారత్, పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌తో పోల్చుతూ బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఈ సందర్భంగా ఆయన స్పందించారు. 'ఓవర్‌లో ప్రతీ బాల్‌కూ మేం సిక్స్ కొడతాం. బీజేపీ వాళ్లయితే బంతి విసరలేరు. బ్యాటింగ్ చెయ్యనూ లేరు. అటువంటి వాళ్లని క్లీన్‌బౌల్డ్ చెయ్యాలి. 'అంటూ ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

మీరు సరిగా అర్థం చేసుకోలేదు

కాంగ్రెస్ మేనిఫెస్టోపై ప్రధానికి ఖర్గే లేఖ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో 'న్యాయ్ పత్ర'ను ప్రధాని మోదీ సరిగా అర్థం చేసుకోలేదని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. 'న్యాయ్ పత్ర'లోని అంశాలపై వ్యక్తిగతంగా కలుసుకుని నువివరించేందుకు సమయం ఇవ్వాల్సిందిగా కోరుతూ ప్రధాని మోదీకి ఖర్గే గురువారం రెండు పేజీల లేఖ రాశారు. న్యాయ్ పత్రలో లేని అంశాలపై సైతం ప్రధానికి ఆయన సలహాదారులు తప్పుడు సమాచారం అందిస్తున్నారని అందులో పేర్కొన్నారు. 'స్వయంగా కలుసుకుని మా 'న్యాయ్ పత్ర'సారాంశాన్ని వివరిస్తే ఇకపై తప్పుడు ప్రకటనలను మీరు ఇవ్వరని నా నమ్మకం'అని ఖర్గే అందులో తెలిపారు.

కాషాయ జెండాలు కడుపు నింపుతయా?

పదేళ్ల పాలనలో బీజేపీ ఏ వర్గానికి న్యాయం చేసింది?.. భువనగిరి రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లలో కేసీఆర్ ఫైర్


భువనగిరి రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

సాక్షి, యాదాద్రి: దేశంలో ఎన్నో సమస్యలుంటే మోదీ ప్రభుత్వానికి అక్షింతలు కలుపుడు, తీర్థం పుచ్చుకునుడు, పులిహోర పొట్లాలు తినుడుతోనే సరిపోయిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు విమర్శించారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని పెద్దపెద్ద మాటలు చెప్పారని.. కానీ గత పదేళ్లలో ఏ ఒక్క వర్గం ప్రజలకూ న్యాయం జరగలేదని మండిపడ్డారు. ఈ కాషాయ జెండాల ఊరేగింపులు మన కడుపు నింపుతాయా, పొలాలకు నీళ్లు తెస్తయా అని విమర్శించారు. బీజేపీ హయాంలో పెద్దపెద్ద నేరాలు జరిగాయని, రూపాయి విలువ దారుణంగా పడిపోయిందని ఆరోపించారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీయే మొదటి శత్రువని.. ఆ పార్టీ వల్ల 58ఏళ్లు అనేక కష్టాలు పడ్డామని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల తరఫున నిలబడి పోరాటం చేస్తానని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర గురువారం యాదాద్రి జిల్లా కేంద్రం భువనగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా కేసీఆర్ పట్టణంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించి ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టాలని.. లేకుంటే ఎమ్మెల్యేలను కొంటాం.. నన్ను దించేస్తామని మోదీ బెదిరించారు. ఈ రాష్ట్రానికి వచ్చే రూ.25 వేల కోట్లు ఇవ్వబోమన్నారు.. ఇదే బీజేపీ దందా. కానీ నా తలకాయ తెగిపడ్డా సరే బోర్లకు మీటర్లు పెట్టనని చెప్పిన. రైతులు ఈ విషయం గుర్తుంచుకోవాలి. మోదీ సర్కారు తెలంగాణకు నవోదయ పాఠశాలలు, మెడికల్ కాలేజీలు ఇవ్వలేదు.

పదేళ్లు కష్టపడి నిలబెట్టిన

1956 నుంచి ఇప్పటిదాకా తెలంగాణ శత్రువు కాంగ్రెస్ పార్టీ. భువనగిరి, ఆలేరు, జనగామ ప్రాంతాలు ఎంతో గోసపడ్డాయి. వలసలు, అనేక రకాల బాధలు ఉండేవి. ఎవరూ ధైర్యం చేయకపోయినా తెలంగాణ డెవలప్ కావాలని ఉద్యమం ప్రారంభించిన. 15 ఏళ్లు కొట్లాడిన. చివరికి చావు నోట్లో తలకాయ పెట్టి కొట్లాడితే తెలంగాణ వచ్చింది. 10 ఏళ్లు రాష్ట్రాన్ని కష్టపడి నిలబెట్టిన. మంచి పథకాలు పెట్టిన. రైతుబంధు, 24గంటల విద్యుత్ ఇచ్చినం. నీళ్లు ఇచ్చుకున్నాం. ఒక్క గింజ మిగలకుండా ధాన్యం కొనుగోళ్లు చేసినం.

> **ఓట్లు.. ఒట్లు.. ఇదే తీరు?**
>
> ''ఓ పార్టీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుక్కుంటుంది. ఇంకో పార్టీ ఏ ఊరికి పోతే ఆ దేవుడి మీద ఒట్టుపెట్టుకుంటోంది. ఒకడేమో ఓట్లు.. ఇంకొకడేమో ఒట్లు అంటున్నరు. మనం అద్భుతంగా యాదాద్రి నిర్మాణం చేసుకున్నాం. ఏనాడైనా యాదగిరిగుట్టను ఓట్ల కోసం వాడుకున్నామా? ఒకడొచ్చి బీఆర్ఎస్ బీజేపీకి బీ టీం అంటాడు. భువనగిరిలోనేమో బీజేపీ, కాంగ్రెస్ రెండు కలిసిపోయి మున్సిపల్ చైర్మన్‌ను తీసేసి కాంగ్రెస్ వాళ్లు చైర్మన్, బీజేపీ వాళ్లు వైస్ చైర్మన్ తీసుకున్నారు. మరి ఎవరు ఎవరికి బీ టీమ్ ప్రజలు గుర్తించాలి.

రైతులకు మళ్లీ కష్టాలు వచ్చాయి..

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది. రూ.15 వేలు రైతు బంధు, 2లక్షలు రుణ మాఫీ అన్నారు. రైతుబంధు అందరికీ వచ్చిందా? 5 ఎకరాలకే ఇస్తామంటూ దగా చేస్తున్నరు. మంచిగున్న కరెంటును నాశనం చేసి పొలాలను ఎండబెడుతున్నరు. ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ చేస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు ఆగినయ్. కాంగ్రెస్ రాగానే 225 మంది రైతులు చనిపోయారు. రైతుబీమా దిక్కే లేదు. వరికి రూ.500 బోనస్ ఏది? మహిళలకు నెలకు రూ.2,500 సాయం ఏది? ఆడపిల్ల లకు స్కూటీలు ఏమైనయ్? కల్యాణలక్ష్మి తులం బంగారం ఏది? మంచిగున్న తెలంగాణ ఆగమైతుంటే చూస్తూ ఊరుకోవాలా? పోరాడాలా? కేసీఆర్‌ను కిందపడేసి కొట్లాడుమంటే ఎట్లా? బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. హామీలు అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతాం'' అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.

తెలంగాణ కోసమే కేసీఆర్‌ను పుట్టించిండు

''భగవంతుడు కేసీఆర్‌ను తెలంగాణ కోసమే పుట్టించిండు. తెలంగాణ ప్రజల గుండె చీల్చితే కనిపించేది కేసీఆర్.. కేసీఆర్ గుండె చీలిస్తే కనిపించేది తెలంగాణ ప్రజలు. కొట్లాడటానికి బలం కావాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే.. కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్లే. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే లోక్‌సభలో మోదీపై ఫైటింగ్ చేస్తరు. భువనగిరిలో బలహీన వర్గాలకు చెందిన క్యామ మల్లేశ్‌ను గెలిపించండి. మా వయసు మీరిపోతోంది. ఈ తెలంగాణ మీది.. ముందుకు నడిపేది మీరు.. ఈ ఎన్నికల్లో ఎవరు గెలిస్తే లాభం జరుగుతుందో వారికి ఓటు వేయండి'' అని యువతకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

> **కేసీఆర్ పర్యటన ఇలా..**
>
> కేసీఆర్ బస్సుయాత్ర గురువారం మధ్యాహ్నం సూర్యాపేట నుంచి బయలుదేరిన అర్వపల్లి, తిరుమలగిరి, జనగామ జిల్లా దేవరుప్పల, జనగామ, ఆలేరు మీదుగా భువనగిరికి చేరుకుంది. కేసీఆర్ భువనగిరిలోని వివేరా హోటల్‌లో బీఆర్ఎస్ నేతలతో సమావేశమయ్యారు. అనంతరం రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించారు.

15 నిర్వాకాలు.. 50 అంశాలు

- బీజేపీ పదేళ్ల పాలనపై కాంగ్రెస్ చార్జిషీట్
- తెలంగాణకు జరిగిన అన్యాయాలు, మోసాలంటూ ప్రస్తావన
- ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ తదితరాలకు చోటు
- ప్రజలకు 7 ప్రశ్నలు సంధించిన హస్తం పార్టీ

సాక్షి, హైదరాబాద్: గత పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాలు, మోసాల పేరిట కాంగ్రెస్ ఆ పార్టీపై చార్జిషీట్ వేసింది. 'నయవంచన'పేరుతో విడుదల చేసిన అభియోగ పత్రంలో.. తెలంగాణకు చేసిన ద్రోహం, నిధుల విడుదలలో వివక్ష, రైతులు, పేదలు, యువతకు దోఖా, ప్రాజెక్టుల కేటాయింపు, విద్యాసంస్థల ఏర్పాటులో మోసం పొందుపరిచింది. దేశాన్ని అమ్మేస్తున్న మోదీ, రైతు వ్యతిరేక బీజేపీ, సామాన్యుడిపై ధరల మోత, పబ్లిసిటీ సర్కార్, దేశ సార్వభౌమత్వానికి భంగం, నిరంకుశత్వ మోదీ, పెరిగిపోయిన నిరుద్యోగం, ఎలక్టోరల్ బాండ్ల స్కామ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యతిరేకి మోదీ, ఆర్థిక వ్యవస్థ సర్వనాశనం తదితర అంశాలను మోదీ నిర్వాకాల పేరుతో ప్రస్తావించింది.

మోదీ జుమ్లాలు: మోదీ జుమ్లాలంటూ ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు, 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు, 2022 కల్లా అందరికీ ఇళ్లు, 100 రోజుల్లో నల్లధనం వెనక్కు తెచ్చి ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు జమ, నిత్యావసరాల ధరల తగ్గింపు, అవినీతిని రూపుమాపడం, నోట్ల రద్దుతో నల్లధనం నిర్మూలన, చైనా ఆక్రమణ వంటి అంశాల్లో బీజేపీ మాట తప్పిందని, మోసం చేసిందని పేర్కొంది. కాకినాడలో ఒక్క ఓటు రెండు రాష్ట్రాల తీర్మానం నుంచి డాలర్‌తో రూపాయి విలువను రూ.40కి తీసుకెళ్తానని చెప్పి రూ.85కు దిగజార్చడం.. వరకు మొత్తం 50 అంశాలను ఈ 15 నిర్వాకాల్లో ప్రస్తావించింది.

ప్రజలకు ప్రశ్నలు: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో వినియోగించనున్న ఈ చార్జిషీట్‌లో ప్రాసతో కూడిన 7 ప్రశ్నలను తెలంగాణ ప్రజలకు చార్జిషీట్ ద్వారా కాంగ్రెస్ వేసింది. యువతా.. ఈ మోసాలను సహిద్దామా?, రైతులారా.. ఈ వంచకులను క్షమిద్దామా?, దళిత, గిరిజనులారా ఈ దగాకోరులను నమ్ముదామా?, బీసీల్లారా ఈ అహంకారులను ఆదరిద్దామా?, ఈ భారం ఇంకా భరిద్దామా?, మహిళలారా.. ఈ అసమర్థులకు మద్దతిద్దామా?, ఈ కార్పొరేట్ శక్తులకు తలొగ్గుదామా? అంటూ ప్రశ్నలు సంధించింది. 'పదేళ్ల కన్నీళ్లను యాదుంచుకుందాం.. ప్రజా ద్రోహుల పాలనను అంతం చేద్దాం..'అనే నినాదంతో బీజేపీపై చార్జిషీట్‌ను ముగించింది.

రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

▶ మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్ల రద్దు బిల్లు ఆమోదించిన తర్వాత, అన్ని రాష్ట్రాల మీద ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోంది. 1925లో మొదలైన ఆర్ఎస్ఎస్, వందేళ్లలో ఈ దేశంలో రిజర్వేషన్లు రద్దు చేస్తామనే విధానం తీసుకుంది. ఆ మేరకు 2025లోగా రిజర్వేషన్లు రద్దు చేయాలన్న పట్టుదలతో ఉంది. సంఘ్ ఎజెండాను అమలు చేయడమే బీజేపీ లక్ష్యం..'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 'నయవంచన..పదేళ్ల మోసం–వందేళ్ల విధ్వంసం'పేరిట బీజేపీపై కాంగ్రెస్ పార్టీ రూపొందించిన చార్జిషీట్‌ను మంత్రులు, పార్టీ నేతలతో కలిసి సీఎం విడుదల చేశారు. గురువారం గాంధీభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

లోక్‌సభ ఎన్నికలు రెఫరండం లాంటివి

'బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్లే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు.. రిజర్వేషన్లు వద్దు, రద్దు కావాలనుకుంటే బీజేపీకి మద్దతు ప్రకటించండి. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ వైపు నిలబడొద్దు. బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బలం చేకూరుస్తుందన్న విషయాన్ని గమనించాలి. రిజర్వేషన్లు రద్దు చేయాలా? వద్దా? అన్నదానిపై లోక్‌సభ ఎన్నికలు రెఫరండం లాంటివి. రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీకి ఓటువేస్తారో..కులగణన చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా ఉంటూ రిజర్వేషన్లు పెంచుతామని చెబుతున్న కాంగ్రెస్ వైపు ఉంటారో ఆలోచించుకోవాలి. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ స్పష్టంగా ప్రకటించారు. దాన్ని అడ్డుకునేందుకు బీజేపీ కుట్ర చేస్తోంది. గతంలో మండల్ కమిషన్ అంశం ముందుకు వస్తే బీజేపీ కమండల్ అంశాన్ని తెరపైకి తెచ్చింది. అద్వానీ రథయాత్రతో దేశం మొత్తం రెండు జాతుల మధ్య పంచాయతీ పెట్టారు..'అని ముఖ్యమంత్రి అన్నారు.

అగర్‌బత్తీలనూ వదలని భక్తులు

'ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారు. మరోవైపు నిత్యావసరాల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. భక్తులం అని చెప్పుకునే బీజేపీ నాయకులు జీఎస్టీ అమలులో అగర్ బత్తీలనూ వదల్లేదు. 1947 నుంచి 2014 వరకు పనిచేసిన 14 మంది ప్రధానులు రూ.55 లక్షల కోట్ల అప్పు చేస్తే..పదేళ్లలో ప్రధాని మోదీ రూ.113 లక్షల కోట్లు అప్పులు తెచ్చి భారతదేశాన్ని తాకట్టు పెట్టారు. ప్రస్తుతం దేశ ప్రజలపై రూ.168 లక్షల కోట్ల అప్పుల భారం ఉంది..'అని రేవంత్ చెప్పారు.

చార్జిషీట్‌లోని అంశాలు ప్రతి పౌరునికీ చేరాలి: భట్టి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొద్దిమంది తన స్నేహితులకు దేశ సంపదను కట్టబెట్టేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పార్టీ చార్జిషీట్‌లో పేర్కొన్న ప్రతి విషయం ప్రతి పౌరుని ఇంటికి చేరే విధంగా కాంగ్రెస్ సైన్యం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంపై, దేశ ప్రజలపై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాడి నుంచి దేశాన్ని కాపాడేందుకే ఇండియా కూటమి ఏర్పడిందని దీపాదాస్ మున్షీ చెప్పారు. దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ చేసిన మోసాలను వివరించేందుకే చార్జిషీట్ విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

సిద్దిపేటలో జరిగిన సభకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న అమిత్‌షా


ఢిల్లీకి ఏటీఎంగా మార్చేశారు

▶ మొదటి పేజీ తరువాయి

భ్రష్టు పట్టిస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు నిండా అవినీతిలో మునిగిపోయారని ఆరోపించారు. మోదీని మూడో సారి ప్రధాన మంత్రిని చేస్తే అవినీతిని పూర్తిగా అంతం చేస్తామని చెప్పారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అమిత్ షా చెప్పారు. ఆ స్థానంలో ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు తెస్తామని ప్రకటించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. మెదక్ ఎంపీ స్థానంలో బీజేపీ కమలం పువ్వును వికసింపజేయాలని, ఎంపీగా రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ది నయవంచన: రఘునందన్‌రావు

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం నయవంచనేనని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే నయవంచనకు పర్యాయపదమని విమర్శించారు. మోదీ అంటే గ్యారంటీ అని.. విశ్వసనీయమైన నాయకుడంటే మోదీయేనని పేర్కొన్నారు. సిద్దిపేట సభలో మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సహారా ఇండియా బాధితుల నిరసన

సహారా ఇండియా సంస్థలో డిపాజిట్ చేసిన డబ్బులు వెనక్కి రాక ఇబ్బంది పడుతున్న వరంగల్, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు చెందిన బాధితులు అమిత్ షా సభలో నిరసన తెలిపారు. తమకు డబ్బు చెల్లించాలని, న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. అయితే పోలీసులు వారిని సభ నుంచి బయటికి పంపించారు.

కాంగ్రెస్ కంటే ఎక్కువ సీట్లు రావాలి!

- రాష్ట్ర రాజకీయాల్లో ఆధిక్యత చాటాలి
- బీజేపీ రాష్ట్ర నేతలకు అమిత్ షా దిశానిర్దేశం
- రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధతపై ఆరా

సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించాలని బీజేపీ రాష్ట్ర నేతలకు ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కంటే ఎక్కువ సీట్లలో గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో ఆధిక్యాన్ని చాటాలని సూచించారు. గురువారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన అమిత్ షా.. విమానాశ్రయంలో, సిద్దిపేట సభ సమయంలో పార్టీ నేతలతో మాట్లాడారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం, ప్రజల నుంచి వస్తున్న స్పందన, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల సానుకూలత తదితర అంశాలపై ఆరా తీసినట్టు సమాచారం. తెలంగాణలో బీజేపీకి అనుకూల వాతావరణం ఉందని.. పార్టీ నేతలు, యంత్రాంగం మరింత శ్రమిస్తే అత్యధిక స్థానాల్లో గెలుపు తథ్యమని అమిత్ షా పేర్కొన్నట్టు తెలిసింది. అనంతరం రాష్ట్రంలో ప్రచారం తీరు, ఓటర్లను ఆకట్టుకునేందుకు అనుసరిస్తున్న వ్యూహాలను పార్టీ నేతలు అమిత్ షాకు వివరించినట్టు సమాచారం. ఈ ఎన్నికల కార్యాచరణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది.

'రెడ్ కార్నర్'లో ఎస్ఐబీ మాజీ చీఫ్!

- అమెరికాలో ఉన్న ప్రభాకర్‌రావును రప్పించే ప్రయత్నం
- ట్యాపింగ్ కేసులో సైబర్ టెర్రరిజం సెక్షన్!

సాక్షి, హైదరాబాద్: అక్రమ ఫోన్‌ట్యాపింగ్‌లో కీలక సూత్రధారిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇంటర్‌పోల్ సాయంతో ప్రభాకర్‌రావుపై రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేయించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఆయా విభాగాలకు లేఖ రాసినట్టు సమాచారం. అయితే అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో సెక్షన్ జోడించాలని అధికారులు నిర్ణయించారు. ఈ అంశాలను పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు. సైబర్ టెర్రరిజానికి సంబంధించిన ఐటీ యాక్ట్‌లోని సెక్షన్ 66 ఎఫ్‌ను కేసులో చేర్చడానికి అనుమతి కోరుతూ పంజగుట్ట పోలీసులు కోర్టులో మెమో దాఖలు చేశారు. అయితే ప్రభాకర్‌రావు వీసా ప్రకారం ఆయనకు 180 రోజులు అమెరికాలో ఉండే అవకాశం ఉండటంతో పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈలోపే ఆయన్ను వెనక్కి తీసుకురావడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు.

మే 27న 'వరంగల్' పట్టభద్రుల ఎన్నికలు

ఉప ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

సాక్షి, హైదరాబాద్: వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మే 27న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను గురువారం ప్రకటించింది. దీని ప్రకారం మే 2న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. మే 9 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 10న నామినేషన్లను పరిశీలిస్తారు. 13తో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. జూన్ 5న ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు. జూన్ 8తో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. ఇటీవల ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి.



నా మీద ఒట్టేసుకోలేను! కావాలంటే నీ మీద ఒట్టేసి చెబుతున్నా నీకే ఓటేస్తానని!

నేడు గన్‌పార్కుకు నేనొస్తున్నా.. దమ్ముంటే నువ్వూ రా

- 'రాజీనామా'పై సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్
- నేడు అమరవీరుల స్తూపం వద్దకు రాజీనామా పత్రంతో నేనెళ్తున్నా..
- మాట మీద నిలబడే వాడివి అయితే.. నువ్వూ రా.. రాకుంటే.. తోకముడిచినట్లే..


మెదక్ రోడ్‌షోలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

మెదక్‌జోన్/సాక్షి, హైదరాబాద్: రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. 'మెదక్ నుంచి రేవంత్‌రెడ్డికి మరోసారి చాలెంజ్ చేస్తున్నా.. శుక్రవారం ఉదయం 10గంటలకు అసెంబ్లీ ముందున్న అమరవీరుల స్తూపం దగ్గరికి నేను రాజీనామా పత్రంతో వస్తున్నా.. దమ్ముంటే నువ్వూ అక్కడికి రా. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసేది నిజమైతే.. బాండ్ పేపర్ల మీద రాసిన గ్యారంటీలు అమలు చేసే మాట నిజమైతే.. గన్‌పార్కు వద్దకు రా.. ఇద్దరం రాజీనామా లేఖలను మేధావుల చేతుల్లో పెడదాం. ఆగస్టు 15లోపు రుణమాఫీ, ఆరు గ్యారంటీలను అమలు చేస్తే నా రాజీనామా లేఖను మేధావులు తీసుకెళ్లి స్పీకర్‌కు ఇస్తారు. ఒకవేళ అమలుకాకపోతే నీ రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇస్తారు.. నువ్వు సిద్ధమా? కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి తోకముడిచినట్లే'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మెదక్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో హరీశ్ ప్రసంగించారు. కాగా, స్పీకర్ ఫార్మాట్‌లో హరీశ్ రాజీనామా పత్రం సిద్ధం చేసుకున్నా రు. దీంతో శుక్రవారం ఉదయం 10 గంటలకు అమరుల స్తూపం వద్దకు వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు చెప్పాయి. ఆయనతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా అక్కడికి వెళ్లనున్నారు.

మెడలు వంచుతాం..

'అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కొడుకులు గాల్లో ఉన్నారు. హామీలు అమలు కావాలన్నా.. వారిని కిందకు దింపి మెడలు వంచాలన్నా రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు కనీసం 12 సీట్లు ఇవ్వాలి'అని హరీశ్‌రావు అన్నారు. పేగులు మెడలో వేసుకొని తిరుగుతా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, అసలు పేగులు వేసుకొని తిరిగేది రాక్షసులు కదా అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అనాల్సిన మాటలేనా అని ప్రశ్నించారు.

జిల్లాలను తొలగించే కుట్ర చేస్తున్నారు..

పదేళ్లగా కేసీఆర్ ఏం చేశారని సీఎం అనడం విడ్డూరంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాలు చేయడంతోనే రేవంత్‌రెడ్డి మెదక్ వచ్చి కలెక్టరేట్‌లో వారి అభ్యర్థి నామినేషన్ దాఖలుకు వచ్చారని, లేకుంటే సంగారెడ్డి పోయే వాడన్నారు. జిల్లాలు ఎక్కువయ్యాయని, కొన్నింటిని తొలగించే కుట్ర చేస్తున్నారని, అలాచేస్తే మెదక్ ప్రజలు ఊరుకుంటారా? అని అన్నారు. కనీసం చరిత్ర తెలుసుకోకుండా రేవంత్ మాట్లాడుతున్నాడని, ఇందిరాగాంధీ మెదక్ నుంచి ఎంపీగా గెలిచి ప్రధానమంత్రి అయ్యాకే సంగారెడ్డికి బీహెచ్ఈఎల్ లాంటి పరిశ్రమలు వచ్చాయనడం ఆయన విజ్ఞతకు నిదర్శనమన్నారు. 1952లోనే సంగారెడ్డికి బీహెచ్ఈఎల్ పరిశ్రమ వచ్చిందని, ఇందిరాగాంధీ 1980లో ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్‌లో వణుకు పుట్టిందన్నారు.

బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ!

- బ్రిటిష్ వాళ్లలా మోదీ, అమిత్ షా ఆక్రమణ ఎజెండా అమలు చేస్తున్నారు
- రాజేంద్రనగర్ రోడ్ షోలో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతోంది


అత్తాపూర్‌లో రోడ్‌షోకు హాజరైన ప్రజలు. (ఇన్‌సెట్)లో అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: నాడు వ్యాపారం ముసుగులో బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ వాళ్లు దేశాన్ని ఆక్రమించుకునేందుకు సూరత్ నుంచి బయలుదేరి వచ్చారని.. నేడు అదే సూరత్ నుంచి మోదీ, అమిత్‌షా బయలుదేరారని టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ అని.. ఇక్కడ బ్రిటిష్ వాళ్లలా ఆక్రమణ ఎజెండాను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలు చేస్తోందని.. మళ్లీ అధికారంలోకి వస్తే దళితుల రిజర్వేషన్లను రద్దు చేస్తుందని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల సెగ్మెంట్ పరిధిలోని రాజేంద్రనగర్‌లో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ రోడ్ షోలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

''కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉన్నారు. వారికి ఏ ఒక్కరోజు కూడా ప్రజలు గుర్తుకురాలేదు. బీజేపీని 400 సీట్లలో గెలి పించాలని మోదీ అంటున్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే.. దేశంలో రిజర్వేషన్లను ఎత్తివేయడం ఖాయం. బీజేపీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి అధికారం కొత్తకాదు. 70 ఏళ్లు ఈ దేశాన్ని పాలించింది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించింది. ఆ రిజర్వేషన్లను మోదీ ప్రభుత్వం రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోంది.

రూ.లక్ష కోట్లతో మూసీ అభివృద్ధి..: వికారాబాద్‌లో మొదలైన మూసీ నది నల్లగొండ దాకా కలుషితంగా మారిపోయింది. ఈ మూసీని ప్రక్షాళన చేసి, హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లను అభివృద్ధి చేయాలన్నా.. వికారాబాద్‌ను పర్యాటక ప్రదేశంగా మార్చాలన్నా చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిను గెలిపించాలి. గతంలో కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ శాటిలైట్ సిటీ, ఎంఎంటీఎస్ రైలును మంజూరు చేస్తే.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక వాటిని రద్దు చేసింది. రూ.లక్ష కోట్లతో మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేస్తాం. కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు భూముల ధరలు పెంచే బాధ్యత నాది.

మతవాదులకు బుద్ధి చెప్పాలి: దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. బీజేపీ వాళ్లు ఇప్పుడే శ్రీరామనవమి, హనుమాన్ జయంతిని కనిపెట్టినట్టు చెప్తున్నారు. ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మతతత్వ వాదులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కుటుంబానికి మంచి చరిత్ర ఉంది. కానీ ఆయన బీజేపీలో చేరి కలుషితమయ్యారు. చేవెళ్లలో రంజిత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి.

బిడ్డకు బెయిల్ కోసం బలహీన అభ్యర్థి: కేసీఆర్ సీఎంగా పదేళ్లు కొనసాగారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు. బీఆర్ఎస్ కారు పనైపోయింది. ఇది తెలిసే కేసీఆర్ బస్సు వేసుకుని బయలు దేరారు. ఆయన ఎంత మొసలి కన్నీరు కార్చినా ప్రజలు నమ్మడం లేదు. బిడ్డకు బెయిల్ కోసమే చేవెళ్లలో బలహీనమైన అభ్యర్థిని బరిలో నిలిపారు..''అని పేర్కొన్నారు.

సంక్షేమానికి పెద్ద పీట వేసేది కాంగ్రెసే..: రంజిత్‌రెడ్డి

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేసి మాట నిలబెట్టు కుందని ఆ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి చెప్పారు. రాజేంద్రనగర్ రోడ్ షోలో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రస్తుతం సెక్యులర్ కాంగ్రెస్ పార్టీ, మతతత్వ బీజేపీ మధ్య పోరు జరుగుతోందని వ్యాఖ్యానించారు.

కంటోన్మెంట్ సమస్యలు తీరుస్తాం..: రేవంత్

రసూల్‌పురా (హైదరాబాద్): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీరుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. గురువారం మల్కాజిగిరి లోక్‌సభ స్థానం పరిధిలోని బాలంరాయి కమాన్ నుంచి అన్నానగర్ వరకు నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రాంతంలో రోడ్లు మూసేసి ప్రజలను ఇబ్బందులు పెట్టిందని ఆరోపించారు. ఇక్కడ రిజిస్ట్రేషన్ల విషయంలో, తాగునీటి విషయంలో సమస్యలు ఉన్నాయన్నారు. ''కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న నాకు మంచి మిత్రుడు. ఆయన ఎమ్మెల్యే పదవిలో ఉండగా మరణించారు. అయినా కేసీఆర్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయించలేదు. అదే సినిమా వాళ్లు చనిపోతే మాత్రం ఏడు రౌండ్లు గాల్లోకి పోలీసు కాల్పులతో అధికార లాంఛనాలు చేయించారు..'' అని మండిపడ్డారు. కాంగ్రెస్ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేశ్‌లను గెలిపించాలని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా...

జేఈఈలో బీసీ గురుకుల విద్యార్థుల విజయకేతనం

- అర్హత సాధించిన 44 మంది అబ్బాయిలు, 28 మంది అమ్మాయిలు

సాక్షి, హైదరాబాద్: ఐఐటీ, ఎన్ఐటీలో ప్రవేశాల కోసం 2023-24 సంవత్సరంలో నిర్వహించిన జేఈఈ మెయిన్ ప్రవేశ పరీక్షలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత సాధించారు. కె.శ్రీనివాస్ 97.51 పర్సంటైల్ సాధించగా, ఇ.వైష్ణవి 96.78 పర్సంటైల్ సాధించారు. 90 పర్సంటైల్ కన్నా ఎక్కువ 8 మంది అబ్బాయిలు, 6 అమ్మాయిలు సాధించారు. అబ్బాయిల్లో 44 మంది, అమ్మాయిల్లో 28 మంది జేఈఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, అధ్యాపక సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయాల సెక్రటరీ బి.సైదులు అభినందించారు.

జేఈఈ మెయిన్‌లో నారాయణ రికార్డు

సాక్షి, హైదరాబాద్: జేఈఈ మెయిన్ ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు చరిత్ర సృష్టించాయని ఆ సంస్థ యాజమాన్యం వెల్లడించింది. అఖిల భారత స్థాయిలో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు 10 లోపు ఆరు ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు పి.సింధునారాయణ, శరణినారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అఖిల భారత స్థాయిలో జి.నీల్‌కృష్ణ 1వ ర్యాంక్, హెచ్.విదిత్ 5వ ర్యాంక్, ఎం.అనూప్ 6వ ర్యాంక్, ఎం.సాయితేజ 7వ ర్యాంక్, సీహెచ్ సతీష్ కుమార్ 8వ ర్యాంక్, ఆర్యన్ ప్రకాష్ 10 ర్యాంక్, పి.రోహన్ సాయి 12వ ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. 100లోపు తమ సంస్థకు చెందిన విద్యార్థులు 17, 24, 28, 34, 39, 47, 62, 64, 66, 69, 78, 82, 84, 88 వంటి ర్యాంక్‌లు సొంతం చేసుకున్నట్లు వెల్లడించారు. 1000 లోపు 735 ర్యాంకుల్ని నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు కైవశం చేసుకున్నట్లు తెలిపారు.

శ్రీచైతన్య విద్యార్థుల విజయకేతనం

మాదాపూర్ (హైదరాబాద్): జేఈఈ మెయిన్‌లో శ్రీచైతన్య విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు ఆ సంస్థ యాజమాన్యం తెలియజేసింది. 300కి 300 మార్కులతో కేసీ బసవరెడ్డి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారని, టి.నిఖిలేష్ 3వ ర్యాంక్, హిమాంషు తాలర్ 6వ ర్యాంక్, రెడ్డి అనిల్ 9వ ర్యాంకు సాధించినట్లు వెల్లడించింది. తమ సంస్థకు చెందిన విద్యార్థులు అఖిల భారత కేటగిరీలో 10లోపు 4ర్యాంకు లు, 100లోపు 25ర్యాంకులు, 200లోపు 46 ర్యాంకులు సాధించారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలిపారు. 272 మంది విద్యార్థులు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో హండ్రెడ్ పర్సంటైల్ సాధించారన్నారు.

సత్తా చాటిన గౌతమ్ విద్యాసంస్థలు

సాక్షి, హైదరాబాద్: జేఈఈ మెయిన్ ఫలితాల్లో డా.కేకేఆర్ గౌతమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యార్థులు సత్తా చాటినట్లు ఆ సంస్థ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. అఖిల భారత స్థాయిలో 100 లోపు 17 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని పేర్కొంది. తోటంశెట్టి నికిలేష్ 3 వ ర్యాంక్, అరిపికట్ల తేజస్వి 8 వ ర్యాంక్, పి.విద్యా ప్రవీణ్ 14వ ర్యాంక్, సతివాడ జోతిరాదిత్య 17వ ర్యాంక్ సాధించినట్లు తెలిపింది. వీరితోపాటు 100 లోపు వివిధ కేటగిరీలలో 20, 21, 23, 28, 31, 35, 41, 48, 55, 56, 69, 84, 99 ర్యాంక్‌లు సొంతం చేసుకున్నారని తెలిపింది.

జేఈఈ మెయిన్‌లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

విద్యారణ్యపురి: జేఈఈ (మెయిన్) ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారని ఆ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి, బధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి తెలిపారు. దొంతుల మనీష్ జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో 126వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. జి.నవీన్ జాతీయ స్థాయిలో రిజర్వేషన్ కేటగిరిలో 5వ ర్యాంకు, ఎ.నందిని 12వ ర్యాంకు, వై.సాత్విక్‌రెడ్డి 42వ ర్యాంకు, జి.కాలు 55వ ర్యాంకు సాధించినట్లు వివరించారు. మే 26వ తేదీన జరగబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 కు ఇప్పటివరకు 3,256 మందికిపైగా విద్యార్థులు అర్హత సాధించారన్నారు. ఇంకా పలువు రు మంచి ర్యాంకులు సాధించినట్లు చెప్పారు.

ముగ్గురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య

నస్పూర్/పెద్దవంగర/తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఇంటర్ పరీక్షల్లో ఫెయిలయ్యామనే మనస్తాపంతో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌కు చెందిన ఎస్.అరవింద్ ఫస్టియర్ ఎంపీసీ పరీక్షలు రాశాడు. మ్యాథమెటిక్స్‌లో ఫెయిల్ కావడంతో ఇంట్లోనే ఉరేసుకున్నాడు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం సుంకిశాలతండాకు చెందిన గీతాంజలి బైపీసీ ఫస్టియర్ పరీక్షలు రాసింది. మార్కులు తక్కువగా రావడంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం చిట్యాలకు చెందిన ప్రవళిక ఇంటర్ పీఎస్‌టీటీ (ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్) మొదటి సంవత్సరం పరీక్షలు రాసింది. ఫెయిలవడంతో గురువారం ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

మెయిన్‌లోనూ మనోళ్లు టాప్ గేర్‌లో

- జేఈఈ మెయిన్‌లో 22 మంది తెలుగు విద్యార్థులకు వంద పర్సంటైల్
- ఈసారి పెరిగిన కటాఫ్... జనరల్‌కు 93
- దేశంలో అడ్వాన్స్‌డ్ పరీక్షకు 2.5 లక్షల మందికి, తెలుగు రాష్ట్రాల నుంచి 49,532 మందికి అర్హత


విదిత్ (ర్యాంక్ 5) అనూప్ (ర్యాంక్6) సాయితేజ (ర్యాంక్7) సతీష్ (ర్యాంక్8) రోహన్ (ర్యాంక్12)

సాక్షి, హైదరాబాద్: దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలు, జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష (జేఈఈ మెయిన్)లో ఈ ఏడాది కూడా తెలుగు విద్యార్థుల హవా కొనసాగింది. మొదటి 11 జాతీయ ర్యాంకుల్లో మూడింటిని తెలంగాణ విద్యార్థులు దక్కించుకున్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన హందేకర్ విదిత్ ఐదో ర్యాంకు, ముత్తవరపు అనూప్ 6వ ర్యాంకు, వెంకట సాయితేజ మాదినేని 7వ ర్యాంకు దక్కించుకున్నారు. అలాగే, దేశంలో 56 మందికి వందశాతం పర్సంటైల్ వస్తే, వీరిలో 22 మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులున్నారు. అందులో తెలంగాణ నుంచి 15 మంది, ఏపీ నుంచి ఏడుగురు ఉన్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది అర్హత సాధించగా, తెలుగు రాష్ట్రాల నుంచి 49,532 మంది ఆ జాబితాలో ఉన్నారు. జేఈఈ మెయిన్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జనవరి, ఏప్రిల్‌లో రెండు సెషన్లుగా నిర్వహించింది. ఈ రెండు సెషన్లకు కలిపి 9,24,636 మంది దరఖాస్తు చేస్తే, 8,22,899 మంది పరీక్ష రాశారు. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) బుధవారం అర్ధరాత్రి వెల్లడించింది. కేటగిరీల వారీగా కటాఫ్ మార్కులు, తుది మెరిట్ జాబితాను విడుదల చేసింది.

ఫలితాల్లో మూడో స్థానంలో తెలంగాణ

జేఈఈ మెయిన్‌లో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన 2,50,284 మంది అభ్యర్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. వీరిలో ఉత్తరప్రదేశ్ విద్యార్థులు అత్యధికంగా ఉన్నారు. ఆ తర్వాత మహారాష్ట్ర, తెలంగాణ నిలిచాయి. ఈ ఏడాది ఎక్కువ మంది జేఈఈ మెయిన్ రాయడంతో అన్ని కేటగిరీల్లో గత ఏడాదితో పోలిస్తే కటాఫ్ పెరిగింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఏప్రిల్ 27 నుంచి మే 7 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అపరాధ రుసుముతో మే 10 వరకు గడువు ఉంది. మే 17 నుంచి 26 మధ్య అడ్మిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి. మే 26న అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహిస్తారు. ఫలితాలను జూన్ రెండో వారంలో విడుదల చేయనున్నట్టు సమాచారం. జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ ద్వారా ఎన్ఐటీల్లో దాదాపు 24 వేల సీట్లు, ఐఐటీల్లో 17,385, ట్రిపుల్ ఐటీల్లో మరో 16వేల సీట్లను భర్తీ చేస్తారు.

వంద పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థులు.. వారి ర్యాంకులు

తెలంగాణ: హందేకర్ విదిత్(5), ముత్తవరపు అనూప్(6), వెంకట సాయితేజ మాదినేని(7), రెడ్డి అనిల్(9), రోహన్ సాయిబాబా(12), శ్రేయాశస్ మోహన్ కల్లూరి(13), కేసం చెన్నబసవరెడ్డి(14), మురికినాటి సాయి దివ్య తేజరెడ్డి(15), రిషి శేఖర్ శుక్లా(19), తవ్వ దినేశ్ రెడ్డి(24), గంగ శ్రేయాస్(35), పొలిశెట్టి రితిష్ బాలాజీ(39), తమటం జయదేవ్ రెడ్డి(43), మావూరు జస్విత్(49), దొరిసాల శ్రీనివాసరెడ్డి (52).
ఆంధ్రప్రదేశ్: చింటు సతీష్ కుమార్ (8), షేక్ సూరజ్ (17), మాకినేని జిష్ణు సాయి(18), తోటంశెట్టి నిఖిలేష్(20), అన్నరెడ్డి వెంకట తనిష్ రెడ్డి(21), తోట సాయికార్తీక్ (23), మురసాని సాయి యశ్వంత్ రెడ్డి(36).

- ఈడబ్ల్యూఎస్ విభాగంలో తొలి 6 స్థానాల్లో ఇద్దరు ఆంధ్రా, నలుగురు తెలంగాణ విద్యార్థులు ఉన్నారు. తెలంగాణకు చెందిన కేసం చెన్నబసవరెడ్డి మొదటిస్థానంలో నిలవగా, తోటంశెట్టి నిఖిలేష్ మూడో స్థానంలో నిలిచాడు.
- తెలంగాణ నుంచి ఓబీసీ కోటాలో మరువూరి జస్వంత్ వందశాతం, ఎస్టీ కోటాలో జగన్నాథం మోహిత్ 99 శాతం పర్సంటైల్ సాధించారు. పీడబ్ల్యూడీ కోటాలో చుంకిచర్ల శ్రీచరణ్ జాతీయ ర్యాంకర్‌గా నిలిచారు.

ఈసారి కటాఫ్ పర్సంటైల్ ఇలా...

కేటగిరీ	పర్సంటైల్	అర్హత సాధించిన వారు
జనరల్	93	97,351
ఈడబ్ల్యూఎస్	81	25,029
ఓబీసీ	79	67,570
ఎస్సీ	60	37,581
ఎస్టీ	46	18,780
పీడబ్ల్యూడీ	0.001	3,973

ఐఐటీ-బాంబేలో చదవాలనుంది: హందేకర్ విదిత్

జాతీయ స్థాయిలో 5వ ర్యాంకు సాధించడం సంతోషంగా ఉంది. మా తండ్రి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాగా, తల్లి ప్రభుత్వ టీచర్. వారి చేయూతతోనే నేను ముందుకెళ్లాను. నాకు ఐఐటీ-బాంబేలో కంప్యూటర్ సైన్స్ చదవాలని ఉంది. ఆ తర్వాత స్టార్టప్ పెట్టి పదిమందికి ఉపాధి కల్పించాలన్నది నా ఆశయం. క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికబద్ధమైన ప్రిపరేషన్‌తోనే ఈ ర్యాంకు సాధించాను.

పేదింటి పిల్లలు మెరిశారు!


వై. సాయిరామ్


యు. వెంకటేశ్


ఆర్. శ్రుతిక


ఎస్. వైష్ణవి


ఎం. ధరణి

- 'జేఈఈ మెయిన్‌లో సత్తాచాటిన గౌలిదొడ్డి ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల
- బాలుర కళాశాలలో 83 మందికి అడ్వాన్స్‌డ్‌కు అర్హత
- బాలికల కళాశాలలోనూ 66 మంది

రాయదుర్గం: జేఈఈ మెయిన్‌లో శేరిలింగంపల్లిలోని గౌలిదొడ్డి ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర, బాలికల కళాశాలలు ప్రభంజనం సృష్టించాయి. బాలికల కళాశాలలో జేఈఈ మెయిన్‌కి ఈ విద్యా సంవత్సరంలో 80 మంది బాలికలు పోటీపడగా, అందులో 66 మంది ఏకంగా అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించడం విశేషం. అందులో 90 పర్సంటైల్ కన్నా ఎక్కువగా 9 మంది బాలికలు, 85 పర్సంటైల్ కంటే ఎక్కువగా 12 మంది, 80 పర్సంటైల్ కన్నా ఎక్కువగా 12 మంది, 70 పర్సంటైల్ కంటే ఎక్కువగా 17 మంది, 60 పర్సంటైల్ కంటే ఎక్కువగా 16 మంది సాధించారు. బాలికల కళాశాల నుంచి ఆర్ శ్రుతిక 97.80 పర్సంటైల్‌తో ప్రథమ స్థానంలో నిలిచింది. వైష్ణవి 96.19 పర్సంటైల్‌ను, బి భార్గవి 93.07 పర్సంటైల్ సాధించి తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా ఎం.ధరణి 92.73, టి.శ్రీజ 92.29 సాధించి తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శారద మాట్లాడుతూ పేదింటి పిల్లలు తమ ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారన్నారు.

బాలుర కళాశాలలో 83 మందికి అర్హత..

జేఈఈ మెయిన్ పరీక్షలో 104 మంది బాలురు పరీక్షలు రాయగా అందులో ఏకంగా 83 మంది అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు. ఎర్రంబాటి సాయిరామ్ 99.62 పర్సంటైల్‌తో కళాశాలలో అగ్రస్థానంలో నిలిచారు. ఊటుకూరి వెంకటేశ్ 99.31తో ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా 27 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ సాధించగా 54 మంది విద్యార్థులు 80 పర్సంటైల్‌ను, 84 మంది విద్యార్థులు 60 పర్సంటైల్‌ను సాధించి అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వట్టికొండ పాపారావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం, నిరుపేద కుటుంబాల నుంచి వచ్చినా ప్రభుత్వ ప్రోత్సాహంతో ఇంతటి విజయాన్ని సాధించారని ప్రశంసించారు. కాగా, గౌలి దొడ్డిలోని బాలుర, బాలికల కళాశాలల్లో చదివే విద్యార్థులంతా పేదింటి పిల్లలే. డ్రైవర్, రైతుకూలీ, నిత్యకూలీ, ప్రైవేటు ఉద్యోగి, కూరగాయల విక్రయదారు, చిన్న కారురైతు, పవర్‌లూమ్ వర్కర్‌గా పనిచేసే వారి పిల్లలే జేఈఈ మెయిన్‌లో సత్తా చాటడం విశేషం.

కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలే

- విద్యుత్ రంగంపై ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నం
- మేము యూనిట్‌ను కేవలం రూ.3.90కు కొంటున్నాం
- బీఆర్ఎస్ హయాంలో రూ.20కి కూడా కొన్నారు
- దీనిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం: డిప్యూటీ సీఎం భట్టి



సాక్షి, హైదరాబాద్: విద్యుత్ రంగంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావు అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని, ఎన్నికల ముందు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ రంగం కోలుకోలేని నష్టాల్లోకి వెళ్లిందని దుయ్యబట్టారు. 2014 జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ సమయానికి డిస్కంల నష్టాలు రూ.12,186 కోట్లు కాగా బీఆర్ఎస్ పదేళ్ల పాలన పూర్తయ్యేసరికి ఆ నష్టాల భారం రూ.62,461 కోట్లకు చేరిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఆ శాఖ మంత్రిగా తాను చర్చకు సిద్ధమని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్ రంగాన్ని సంస్కరిస్తూ కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్నామని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీర్ఘకాలిక అవసరాల కోసమే ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు చేశామనే కేసీఆర్ మాటల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. తాము రూ.13 పెట్టి విద్యుత్ కొనుగోలు చేసినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని, యూనిట్‌ను కేవలం రూ.3.90కు కొంటున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బీఆర్ఎస్ హయంలో రూ.20లకు కూడా విద్యుత్ కొన్నట్లు రికార్డుల్లో నమోదైందని తెలిపారు. ఎన్టీపీసీ నుంచి తాము ఒక యూనిట్‌ను రూ. 5.60లకు కొనుగోలు చేస్తున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. కేసీఆర్ హయంలో థర్మల్ విద్యుత్ కొత్త కేంద్రం భద్రాద్రి నుంచి 1080 మెగావాట్లు మాత్రమే వచ్చిందని, ఛత్తీస్‌గఢ్ నుంచి తీసుకున్న 1000 మెగావాట్లను కలిపితే 2080 మెగావాట్లని వివరించారు. 2022లోనే ఛత్తీస్‌గఢ్ విద్యుత్ ఆగిపోయిందని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాతే అత్యధిక విద్యుత్ సరఫరా చేశామని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్‌ను పవర్ ఐల్యాండ్‌గా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే

2012లో గ్రిడ్ కుప్పకూలిన తరువాత హైదరాబాద్‌ను పవర్ ఐల్యాండ్‌గా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని భట్టి స్పష్టం చేశారు. ''దేశంలోని 20 కంటే ఎక్కువ ప్రధాన నగరాల్లో ఇలాంటి పవర్ ఐలాండ్ కార్యక్రమాలు అమల్లో ఉన్నాయి. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 24 గంటల కరెంటు ఇచ్చాం' అని వివరించారు.

ఫిబ్రవరి నాటికి యాదాద్రి ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి

యాదాద్రి విద్యుత్ ప్లాంట్ నుంచి 2025 ఫిబ్రవరి నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు పర్యావరణ అనుమతులు రావడానికి సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 4000 మెగావాట్ల ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని గురువారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లేవనెత్తిన అభ్యంతరాలకు పరిష్కారం చూపి కేవలం రెండు నెలల వ్యవధిలోనే యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు తీసుకువచ్చామని భట్టి తెలిపారు.

అవసరమైతే అందరికీ నోటీసులు

- కాళేశ్వరం బ్యారేజీలపై నిపుణుల అభిప్రాయాలు తీసుకున్నాకే విచారణ
- అవసరమైతే ప్రజా ప్రతినిధులను పిలిపించి వారి పాత్రపై ఆరా తీస్తాం
- జస్టిస్ పినాకి చంద్రఘోష్



సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, నిర్మాణ సంస్థలు, అధికారులకు అవసరమైతే త్వరలోనే నోటీసులు జారీ చేస్తామని జస్టిస్ పినాకి చంద్రఘోష్ తెలిపారు. అవసరమైతే ప్రజాప్రతినిధులను పిలి పించి బ్యారేజీల నిర్మాణంపై తీసుకున్న నిర్ణయాల్లో వారి పాత్రను తెలుసుకుంటామన్నారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంపై న్యాయ విచారణను ప్రారంభించిన సందర్భంగా గురువారం బీఆర్‌కేఆర్ భవన్‌లోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో ముచ్చటించారు. కాళేశ్వరం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును విచారిస్తారా? అని ప్రశ్నించగా.. కేసీఆర్ పేరును ప్రస్తావించకుండా జస్టిస్ ఘోష్ పైవిధంగా బదులిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న లోపాలపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం త్వరలోనే పత్రికల్లో బహిరంగ ప్రకటన జారీ చేస్తామని చెప్పారు. నిపుణుల అభిప్రాయాలను తీసుకున్నాకే విచారణ ప్రారంభిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యా మ్ సేఫ్టీ ఆథారిటీ (ఎన్డీఎస్ఏ) నియమించిన నిపుణుల కమిటీ నివేదికలు, విజిలెన్స్ దర్యాప్తు నివేదికలు, కాగ్ ఆడిట్ నివేదికలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సైతం పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ఇంజనీర్లతో పాటు ఎన్డీఎస్ఏ నిపుణులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

న్యాయపరమైన అంశాలకు లోబడే..

వ్యక్తుల ముఖాలు చూసి కాకుండా న్యాయపరమైన అంశాలకు లోబడే విచారణ ఉంటుందని జస్టిస్ ఘోష్ పేర్కొన్నారు. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా విచారణ కొనసాగుతుందని, ఏవైనా పొరపాట్లు జరిగితే కోర్టులు స్టే విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్యారేజీల నిర్మాణంతో సంబంధం ఉన్న అందరినీ కలుస్తామని చెప్పారు. రెండో పర్యాయం రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు బ్యారేజీలను సందర్శిస్తానని వివరించారు.

ప్రజాభిప్రాయ సేకరణకు ప్రకటన జారీ

కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణంలో లోపాలపై న్యాయ విచారణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ కోసం గురువారం రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రకటన జారీ చేసింది. బ్యారేజీల నిర్మాణంలో చోటుచేసుకున్న లోపాలు, నిధుల దుర్వినియోగాన్ని వెలికితీసి బాధ్యులను గుర్తించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ వేసినట్టు తెలిపింది. **సాక్ష్యాధారాలు తప్పనిసరి:** ప్రజలు తమ ఫిర్యాదులు, నివేదనలను సాక్ష్యాధారాలతో పాటు నోటరీ ద్వారా అఫిడవిట్ల రూపంలో సీల్డ్ కవర్‌లో మే 31లోగా బీఆర్‌కేఆర్ భవన్‌లోని కమిషన్ కార్యాలయంలోని ఫిర్యాదుల పెట్టెల్లో వేయాలని ప్రకటన సూచించింది. పోస్టు ద్వారా కూడా ఫిర్యాదులను పంపవచ్చని తెలిపింది. తగిన సాక్ష్యాధారాలు లేని, నోటరీ ద్వారా అఫిడవిట్ పొందుపర్చని ఫిర్యాదులను తిరస్కరిస్తామని పేర్కొంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా పేరుతో ఈ ప్రకటన విడుదలైంది.

నాలుగైదు రోజుల్లో కాళేశ్వరంపై మధ్యంతర నివేదిక

- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్



సాక్షి, హైదరాబాద్: కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ మరో నాలుగైదు రోజుల్లో మధ్యంతర నివేదిక ఇవ్వనుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోని లోపాలపై అధ్యయనం చేసి, పరిష్కారాలను సిఫారసు చేయడానికి ఎన్డీఎస్ఏ ఈ కమిటీని నియమించింది. కమిటీ మధ్యంతర నివేదిక ఆధారంగా వెంటనే బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు చేపడతామని, మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు పూర్తి చేసి వీలైతే వచ్చే వర్షాకాలంలోపే వినియోగంలోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. కేవలం నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగానే బ్యారేజీలకు మరమ్మతుల నిర్వహణపై నిర్ణయం ఉంటుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై న్యాయ విచారణ ప్రారంభించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్‌ను మంత్రి ఉత్తమ్ గురువారం బీఆర్‌కేఆర్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వెనుక నిజాలను తెలుసుకోవడానికే ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ వేసిందన్నారు. విచారణకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని జస్టిస్ చంద్రఘోష్‌కు హామీ ఇచ్చినట్టు తెలిపారు.

లాసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: టీఎస్ లాసెట్, పీజీ లాసెట్-2024 దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించారు. ఈ నెల 25తో ముగిసిన గడువును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా వచ్చే నెల 4 వరకు పొడిగించినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ విజయలక్ష్మి గురువారం పేర్కొన్నారు. డిగ్రీతో మూడేళ్ల ఎల్ఎల్‌బీ, ఇంటర్ అర్హతతో అయిదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సుల్లో ప్రవేశానికి లాసెట్-2024లో అర్హత సాధించాలని వివరించారు. లా కోర్సుల్లో ప్రవేశాలకు వయోపరిమితి లేదని స్పష్టం చేశారు.

అతి వేగం నిద్ర మత్తు | ఆరు ప్రాణాలు బలి

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు
- కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం బైపాస్ వద్ద ఘటన


లారీని వెనుక నుండి ఢీకొట్టిన కారు

కోదాడ రూరల్: సూర్యాపేట జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం బైపాస్ వద్ద హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. నలుగురికి గాయాలయ్యాయి. కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన జిల్లా శ్రీకాంత్(32) కుటుంబం, ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గోవిందపురం గ్రామానికి చెందిన అత్తమామల కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని మణికొండ ప్రాంతంలో కలిసి ఉంటున్నారు. శ్రీకాంత్‌తోపాటు అతని బావమరిది నల్లమల్ల కృష్ణంరాజు కారు డ్రైవింగ్ చేస్తుండగా, మామ రాంచందర్‌రావు వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. శ్రీకాంత్ తన చిన్నకుమార్తె లావణ్యకు విజయవాడలోని గుణదల చర్చి వద్ద పుట్టువెంట్రుకలు తీయించడంతోపాటు చెవులు కుట్టించేందుకు భార్య నాగమణి, ఇద్దరు పిల్లలు, అత్తామామ, బావమరిది దంపతులు, వీరి ఇద్దరు పిల్లలు మొత్తం 10 మంది కలిసి బుధవారం అర్ధ రాత్రి 1.30 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి కారులో బయలుదేరారు. మార్గమధ్యలో కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం వద్ద ఉదయం 5గంటల సమయంలో రోడ్డుపై మరమ్మతులకు గురై ఆగి ఉన్న కోళ్లదాణా లారీని వెనుక నుంచి కారు వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీకాంత్, అతని పెద్ద కూతురు లాస్య (4) మామ రాంచందర్‌రావు(50), అత్త మాణిక్యమ్మ(45), బావమరిది కృష్ణంరాజు(26), బావమరిది భార్య స్వర్ణకుమారి(23)అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీకాంత్ చిన్న కుమార్తె లావణ్య, బావమరిది ఇద్దరి కుమారులు కౌసిక్, కార్తీక్‌లు స్వల్పగాయాలు కాగా, శ్రీకాంత్ భార్య నాగమణికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కోదాడలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన నాగమణిని మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తీసుకెళ్లారు.

నిద్రమత్తు..అతివేగం.. రోడ్డుపై లారీ నిలపడం

ప్రమాద సమయంలో శ్రీకాంత్ బావమరిది కృష్ణంరాజు కారు నడుపుతున్నట్టు పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కారు డ్రైవర్ నిద్రమత్తు, అతివేగంతోపాటు లారీ ఎక్కువ భాగం ప్రధాన రోడ్డుపై నిలిపి ఉంచడమే ప్రమాదానికి కారణం కావొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే సందర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. మృతుడు శ్రీకాంత్ సోదరుడు నందిగామ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

సొంతూరు చిమిర్యాలకు చేరుకునేలోపే..

చిమిర్యాలలో ఉంటున్న పెద్దమ్మ కుమారిని కూడా శ్రీకాంత్ తన వెంట తీసుకెళ్లాల్సి ఉంది. మరో పది నిమిషాల్లో సొంతూరుకు చేరుకునేలోపే ఘోరం జరిగింది.


శ్రీకాంత్


లాస్య


రాంచందర్‌రావు


స్వర్ణకుమారి


మాణిక్యమ్మ


కృష్ణంరాజు

సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

శ్రీరంగాపురం బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబసభ్యులకు సీఎం తన సంతాపం వ్యక్తంచేశారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ప్రమాదంలో క్షతగాత్రులైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

పని దొరక్క ఇద్దరు నేత కార్మికుల ఆత్మహత్య

- ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కుంగుబాటు
- ఉపాధికోసం ఎంత తిరిగినా ఫలితంలేక బలవన్మరణం


సాయి


మల్లేశం

సిరిసిల్ల: అందరికీ వస్త్రాలు అందించే సిరిసిల్ల నేతన్నలు ప్రస్తుతం చేసేందుకు పనిదొరకక ఉరితాళ్లు పేనుకునే పరిస్థితిలో పడ్డారు. ఖార్ఖానాల్లో చేద్దామంటే పని లేదు. చేతిలో డబ్బులు లేవు. అప్పులు పుట్టే దారి లేదు. దీంతో ఇల్లు గడవని పరిస్థితుల్లో మానసికంగా కుంగిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా సిరిసిల్లలో గురువారం ఇద్దరు నేతకార్మికులు ఉరివేసుకుని ఆత్మహత్యలకు పాల్పడ్డారు. పట్టణంలోని పద్మనగర్‌కు చెందిన అడిచెర్ల సాయి (26) వార్పిన్ కార్మికుడు. ఇంకా పెళ్లి కాలేదు. తల్లి పద్మ (55) బీడీ కార్మికురాలు. తండ్రి కై లాసం (60) మెడికల్ షాపులో పనిచేస్తాడు. సాయికి గత నాలుగు నెలలుగా పని లేక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో పడ్డాడు. తండ్రి కైలాసం కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. తల్లి కూడా అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. ఈ క్రమంలో సాయి చేసేందుకు పని లేక.. తల్లిదండ్రుల వైద్యానికి డబ్బులు లేక తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. తెలిసినవారి వద్ద అప్పులు చేసి నాలుగు నెలలుగా కుటుంబాన్ని నెట్టుకొచ్చాడు. పని కోసం సిరిసిల్ల వస్త్రోత్పత్తిదారుల వద్దకు ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకపోయింది. రూ.2 లక్షల వరకు అప్పులు కావడంతో మానసికంగా కుంగిపోయాడు. దీంతో గురువారం ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొడుకు శవాన్ని చూసిన కన్నహృదయాలు తల్లడిల్లాయి. కళ్ల ముందే ఎదిగిన కొడుకు ఆత్మహత్యకు పాల్పడడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు.

తంగళ్లపల్లి శివారులో చెట్టుకు వేలాడిన మల్లేశం

సిరిసిల్ల శివారులోని తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన ఆంకారపు మల్లేశం (57) పవర్‌లూమ్ కార్మికుడు. అనేక ఏళ్లుగా సాంచాలు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్య భారతి బీడీ కార్మికురాలు. కొడుకు మహేశ్ (30) కూలి పనిచేస్తాడు. కూతురు మనీషాకు పెళ్లి చేశాడు. గత మూడు నెలలుగా మల్లేశంకు సాంచాల పని లేదు. ప్రభుత్వ ఆర్డర్లు లేక పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి నిలిచిపోయింది. పని కోసం మల్లేశం తంగళ్లపల్లిలో పవర్‌లూమ్ కార్ఖానాల్లో ఎంత తిరిగినా దొరకలేదు. కూతురు పెళ్లికి చేసిన అప్పులు రూ.3 లక్షల వరకు ఉన్నాయి. దీంతో ఇటు పనిలేక, అటు అప్పుల బాధలతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు. ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మల్లేశం పని కోసం కార్ఖానాలకు వెళ్లాడు. ఎక్కడా పని దొరకకపోవడంతో తంగళ్లపల్లి శివారులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి పెద్దదిక్కు ఉరితాడుకు వేలాడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

₹5,362 కోట్లు!

'గ్రేటర్'లోని లోక్‌సభ అభ్యర్థుల ఆస్తుల విలువ ఇది

నామినేషన్‌తో పాటు దాఖలు చేసిన అఫిడవిట్లలో వివరాలు

దానం నాగేందర్‌కు మాత్రం ఆస్తుల కంటే అప్పులే అధికం

లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయడానికి కొత్తగా టికెట్ దక్కించుకుని తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న వారి విషయం అటుంచితే.. ఇప్పటికే ఎమ్మెల్యే, ఎంపీలుగా పోటీ చేసిన, గెలిచిన వారు తమ అఫిడవిట్లలో పొందుపరిచిన వివరాలు పరిశీలిస్తే అనేక ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పటికే ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అనుభవం ఉండి, ప్రధాన పార్టీల నుంచి రంగంలోకి దిగిన ఎనిమిది మంది ఆస్తుల విలువ అక్షరాలా రూ.5,362,96,10,259గా లెక్కతేలింది. వీరికి ఉన్న అప్పులు సైతం రూ.133,83,45,557గా ఉంది. ఆస్తుల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మొదటి స్థానంలో ఉన్నారు. క్రిమినల్ కేసుల సంఖ్యలో మాత్రం ఈటల రాజేందర్ ప్రథమ స్థానంలో నిలిచారు. దానం నాగేందర్ వద్దకు వచ్చేసరికి ఆయనతో పాటు ఆయన కుటుంబీకుల పేరుపై ఉన్న ఆస్తుల కన్నా అప్పులే ఎక్కువగా ఉన్నాయి. రూ.వందలు, రూ.వేల కోట్ల ఆస్తులున్నా, ఇళ్లు, స్థలాలు, ఫ్యాక్టరీలకు యజమానులైనా కొందరు నేతలతో పాటు వారి కుటుంబీకులకు కార్లు లేవు. వీళ్లు సాధారణంగా తమ కంపెనీల పేర్లతో ఉన్న కార్లను వినియోగించడంతో పాటు కొన్ని తరహా ప్రమాదాలు వంటివి జరిగినప్పుడు ఆ వాహన యజమానిగా ఉంటే కేసు తప్పదనే ఉద్దేశంతోనూ సొంత వాహనాలకు దూరంగా ఉంటున్నారు.

– సాక్షి, సిటీబ్యూరో

కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



2019లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశారు. తాజాగా భారతీయ జనతా పార్టీ టికెట్‌పై అదే స్థానానికి పోటీ పడుతున్నారు. ఈయనపై 2019లో వికారాబాద్‌లో ఒకే కేసు ఉండగా.. 2024 నాటికి సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణా, బంజారాహిల్స్ పోలీసుస్టేషన్లతో పాటు ఢిల్లీలోని డక్రీ ఠాణాలోనూ కేసులు నమోదయ్యాయి. రూ.వేల కోట్లకు అధిపతి అయిన ఈయన కుటుంబంలో ఎవరికీ కారు లేకపోవడం గమనార్హం.

కేసులు: 4
చేతిలో నగదు (కుటుంబ సభ్యులది కలిపి): రూ.9,78,081
ఆస్తులు (కుటుంబసభ్యులవి కలిపి): రూ.4490,08,21,858
ఆభరణాల విలువ (కుటుంబసభ్యులవి కలిపి): రూ.11 కోట్లు
అప్పులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.13,83,36,195
వాహనాలు: లేవు
విద్యార్హత: చెన్నైలోని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ నుంచి బీఈ, అమెరికాలో ఎంఎస్

కాసాని జ్ఞానేశ్వర్



2018లో కాంగ్రెస్ పార్టీ తరఫున సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఇప్పుడు భారత రాష్ట్ర సమితి టికెట్‌పై చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో కాసాని తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగానూ కొనసాగారు. ఈయనపై 1997లో సీఐడీ అధికారులు ఓ కేసు నమోదు చేశారు.

కేసులు: 1
చేతిలో నగదు (కుటుంబసభ్యులది కలిపి): రూ.1,86,232
ఆస్తులు (కుటుంబసభ్యులవి కలిపి): రూ.212,35,00,000
ఆభరణాల విలువ (కుటుంబసభ్యులవి కలిపి): రూ.72 లక్షలు
అప్పులు (కుటుంబసభ్యులవి కలిపి): రూ.30,00,000
వాహనాలు: నాలుగు కార్లు
విద్యార్హత: సికింద్రాబాద్‌లోని ఆదయ్య మెమోరియల్ స్కూల్ నుంచి తొమ్మిదో తరగతి

జి.కిషన్ రెడ్డి



భారతీయ జనతా పార్టీ తరఫున 2018లో అంబర్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తర్వాత ఏడాది వచ్చిన సాధారణ ఎన్నికల్లో అదే పార్టీ టికెట్‌పై సికింద్రాబాద్ ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయ్యారు. ప్రసుత్తం రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగానూ ఉంటూ.. మళ్లీ సికింద్రాబాద్ నుంచే పోటీ పడుతున్నారు.

కేసులు: లేవు
చేతిలో నగదు (కుటుంబ సభ్యులది కలిపి): రూ.95 వేలు
ఆస్తులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ. 19,22,41,811
ఆభరణాల విలువ (కుటుంబసభ్యులవి కలిపి): రూ.58,40,000
అప్పులు (కుటుంబసభ్యులవి కలిపి): రూ. 1.63 కోట్లు
వాహనాలు: ఒకటి
విద్యార్హత: బాలానగర్‌లోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్స్ నుంచి డిప్లొమా

టి.పద్మారావు



గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున సికింద్రాబాద్ ఎమ్మెల్యే స్థానానికి పోటీ పడి గెలిచారు. ప్రస్తుతం అదే పార్టీ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఈయనపై ముషీరాబాద్, మార్కెట్, చిలకలగూడ ఠాణాల్లో కేసులు నమోదై ఉన్నాయి.

కేసులు: 3
చేతిలో నగదు (కుటుంబ సభ్యులది కలిపి): రూ.3,50,000
ఆస్తులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ. 4,19,34,118
ఆభరణాల విలువ (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.59,45,000
అప్పులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.50 లక్షలు
వాహనాలు: మూడు కార్లు
విద్యార్హత: సికింద్రాబాద్‌లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుంచి ఇంటర్మీడియట్ (ఫెయిల్)



సాక్షి హైదరాబాద్

శుక్రవారం । 26 । ఏప్రిల్ । 2024





అదే జోష్



చంటీ.. నేనూ చంటినే!

ఉప్పల్ స్టేడియంలో గురువారం సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కు భారీ ఎత్తున అభిమానులు హాజరయ్యారు. అభిమానుల కోలాహలంతో స్టేడియం కిక్కిరిసింది. సీఎం రేవంత్‌రెడ్డి కూతురుతో సినీ హీరో వెంకటేష్ (ఇన్‌సెట్‌లో)

ఎక్కడ? ఎన్ని?

అభ్యర్థులు 292.. నామినేషన్లు 425

ముగిసిన నామినేషన్ల ఘట్టం



రాజేంద్రనగర్: రంజిత్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి



కంటోన్మెంట్: ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి..

సాక్షి, సిటీబ్యూరో: లోక్‌సభ స్థానాలకు నామినేషన్ల ఘట్టం ముగిసింది. గ్రేటర్ పరిధిలోని నాలుగు స్థానాలకు మొత్తం 292 మంది అభ్యర్థులు 425 నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి 24 మంది అభ్యర్థులు 50 నామినేషన్లు సమర్పించారు. చివరి రోజు గురువారం పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటికే నామినేషన్లు వేసిన అభ్యర్థులు సైతం మరో దఫా నామినేషన్లను సమర్పించారు. ఎన్నికల అధికారులు శుక్రవారం వీటిని పరిశీలించనున్నారు.

లోక్‌సభ	అభ్యర్థులు	నామినేషన్లు
హైదరాబాద్	57	85
సికింద్రాబాద్	57	75
మల్కాజిగిరి	114	177
చేవెళ్ల	64	88

పోల్ టెన్షన్!

సిటీలో పోలింగ్ శాతం పెరగడం డౌటే

వరుస సెలవులతో పాటు వివిధ కారణాలు

ఆందోళనలో ఎన్నికల యంత్రాంగం


సాక్షి, సిటీబ్యూరో: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు హైదరాబాద్ జిల్లా యంత్రాంగం పడరాని పాట్లు పడుతోంది. ఈసారి ఎలాగైనా పోలింగ్ శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో 'స్వీప్' కార్యక్రమాల కింద జీహెచ్ఎంసీ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతున్నారు. ఆటపాటలతోనూ అవగాహన కల్పిస్తున్నారు. రింగ్‌టోన్ల నుంచి మెసేజ్‌ల దాకా వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన చర్యలు చేపడుతున్నారు. కానీ.. ఎన్ని చేసినా పోలింగ్ శాతం పెరగడం అనుమానంగానే కనిపిస్తోంది.

వరుస సెలవులు

పోలింగ్ తేదీ మే 13న సోమవారం. ఆ రోజు ఎలాగూ సెలవు. అంతకుముందు రెండు రోజులు 12 ఆదివారం, 11 రెండో శనివారం సెలవులు. సహజంగానే సెలవంటే రెస్టు తీసుకోవడానికో, లేదంటే ఇతరత్రా ఎంజాయ్ చేయడానికో మొగ్గు చూపే వారే ఎక్కువ. అలాంటి వరుస సెలవులు వస్తే ఏదైనా టూర్ వేసేవారు ఎందరో. అందులోనూ చదువుకునే పిల్లలకు సెలవుల సీజన్ కావడంతో అందరికీ కలిసి వచ్చేలా టూర్‌లకు వెళ్లేవారు ఎక్కువగా ఉంటారు. తిరుపతి వంటి పుణ్యక్షేత్రాల సందర్శనకూ సెలవుల్ని వినియోగించుకునే వారెక్కువగానే ఉంటారు. అందులోనూ పోలింగ్‌కు ముందు రోజుల్లో అయితే తిరుమలలోనూ రద్దీ తక్కువగా ఉండి దర్శనాలకు, వసతికి సదుపాయంగా ఉంటుందని భావించి వెళ్లేవారు ఎక్కువే.

ఏపీలో ఓట్లేసేందుకు..

ఇవన్నీ ఒక ఎత్తయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఓట్లుండి ఇక్కడ వృత్తివ్యాపారాలు, ఉద్యోగాల్లో ఉన్నవారు భారీ సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు చెందిన వారు నగరంలో అధిక సంఖ్యలో ఉన్నారు. వీరిని దృష్టిలో పెట్టుకునే ఏపీలోని వివిధ అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుయాయులు ఇప్పటికే నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి పోలింగ్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. రవాణా ఏర్పాట్లు సైతం చేస్తామని హామీలిచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న వారు భారీ సంఖ్యలోనే ఉన్నారు. అక్కడ కూడా పోలింగ్ మే 13నే. పోలింగ్‌లో ఓటేసేందుకు వెళ్లేవారు అక్కడే ఉన్న తమ కుటుంబీకులు, బంధుమిత్రులతో గడిపేందుకు ముందస్తుగానే వెళ్లేవారు ఎక్కువే ఉంటారు. ఇక్కడ ఐటీ రంగంలో ఉద్యోగాలు చేస్తున్న ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారు సైతం వరుస సెలవులు వస్తుండటంతో స్వస్థలాలకు వెళ్లే అవకాశాలున్నాయి.




హైదరాబాద్ జిల్లాలో (15 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో) గత మూడు లోక్‌సభ ఎన్నికల్లో నమోదైన పోలింగ్ శాతం


సంవత్సరం	పోలింగ్ శాతం
2009	53.81
2014	52.99
2019	45.65

గత నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 47.88 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది.

ఎండలు కూడా ఓ కారణమే..

మే నెల మధ్యలో ఎండల తీవ్రత అధికం. నగరంలో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 42 డిగ్రీలు దాటుతున్నాయి. పోలింగ్ జరగబోయే వారంలో 43– 45 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రతలుంటాయనే అంచనాలున్నాయి. వాతావరణ శాఖ సైతం ఇప్పటికే ఎండ తీవ్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తోంది. వేసవిలో చల్లటి ప్రాంతాలకు వెళ్లేవారుంటారు. నగరంలో ఉండే వారిలోనూ వడదెబ్బ తగులుతుందనే భయంతో బయటకు వెళ్లని వారూ ఉండే అవకాశాలున్నాయి. అలాంటి వారిలో వృద్ధులెక్కువగా ఉంటారని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇలా వివిధ కారణాలతో తామెంత కష్టపడినా ఈసారి కూడా పోలింగ్ శాతం పెరగడం అనుమానమేనని ఎన్నికల విభాగంలోని వారు సైతం వ్యక్తిగత సంభాషణల్లో అభిప్రాయపడుతున్నారు.





ఎలక్షన్ స్పెషల్

'ఎన్నికల రైళ్లకు' భారీ వెయిటింగ్

వేసవి సెలవులు, ఎన్నికల రాకపోకలతో పెరిగిన రద్దీ

ఇప్పటికే 150కిపైగా ప్రత్యేక రైళ్ల ఏర్పాటు

సాక్షి, సిటీబ్యూరో: వేసవి ప్రయాణికుల రద్దీతో వివిధ మార్గాల్లో నడిచే రైళ్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. నగరం నుంచి ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు రాకపోకలు సాగించే రెగ్యులర్ రైళ్లలో వెయిటింగ్ లిస్టుల్లో వందల్లోకి చేరింది. విశాఖ, తిరుపతి, కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్లే రెగ్యులర్ రైళ్లలో ఇప్పటికే ఏసీ, నాన్ ఏసీ కోచ్‌లలో రిజర్వేషన్ బుకింగ్‌లు నిలిచిపోయాయి. పాట్నా, భువనేశ్వర్, కోల్‌కతా, జైపూర్ తదితర దూరప్రాంతాలకు వెళ్లే రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ 150 నుంచి 200 వరకు నమోదైంది. రోజురోజుకూ ప్రయాణికుల రద్దీ, డిమాండ్ పెరుగుతున్నాయి. ఒకవైపు వేసవి సెలవులు.. మరోవైపు దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో అన్ని వైపులా ప్రయాణాలు పెరిగాయి. సాధారణంగా సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ప్రతిరోజూ 1.85 లక్షల మంది రాకపోకలు సాగిస్తారు. ప్రస్తుతం 2.20 లక్షల నుంచి 2.50 లక్షల ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నట్లు అంచనా.

150కి పైగా ప్రత్యేక రైళ్లు..

- వేసవి సెలవులు, ఎన్నికల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణమధ్య రైల్వే హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు ఇప్పటి వరకు 150కిపైగా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇప్పటికే పలు మార్గాల్లో నడుస్తున్న ప్రత్యేక రైళ్లను జూన్ నెలాఖరు వరకు పొడిగించారు. సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు ప్రతిరోజూ ఓ రెగ్యులర్ రైలు అందుబాటులో ఉంటుంది. ప్రస్తుత రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆ మార్గంలో 20 రైళ్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.
- హైదరాబాద్ నుంచి ఏపీ, ఒడిశా, పశ్చిమబెంగాల్‌లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్ నుంచి సంత్రాగచ్చికి మరో 20 సాధారణ రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేశారు.
- కాచిగూడ నుంచి కాకినాడ, కాచిగూడ– నాందేడ్– కాకినాడ, హైదరాబాద్– నర్సాపూర్, సికింద్రాబాద్– కాకినాడ తదితర ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. మే నెలలో జరగనున్న ఎన్నికల రద్దీని దృష్టిలో ఉంచుకొని మే 9, 10, 11, 12, 13, 14 తేదీల్లో వివిధప్రాంతాల మధ్య రాకపోకలు సాగించనున్నాయి. ఇప్పటికే రెగ్యులర్ రైళ్లన్నీ భర్తీ అయిన దృష్ట్యా ఈ ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

మే నెలలో 'నో రూమ్'..

ఏపీలో లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్న నేపథ్యంలో ఓటుహక్కును వినియోగించుకొనేందుకు లక్షలాది మంది సొంత ఊళ్లకు బయలుదేరేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారు. దీంతో మే నెలాఖరు వరకు అన్ని ప్రధాన రైళ్లలో 'నో రూమ్' దర్శనమిస్తోంది. కాకినాడ, నర్సాపూర్, తిరుపతి తదితర ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినప్పటికీ ప్రయాణికుల డిమాండ్ మేరకు అందుబాటులో లేవు. ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రైవేట్ బస్సుల్లో ఇప్పటికే చార్జీలను భారీగా పెంచారు. విశాఖ, విజయవాడ, ఏలూరు, కాకినాడ, నర్సాపూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో చార్జీలను రెట్టింపు చేశారు. దీంతో సొంత రాష్ట్రంలో ఓటు వేయాలని భావించే నగరవాసులకు ప్రయాణం భారంగానే మారనుంది.

చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి 2019లో టీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన ఈయన ఇప్పుడు కాంగ్రెస్ టికెట్‌పై బరిలో దిగుతున్నారు. ఈయనపై బంజారాహిల్స్ ఠాణాలో ఒక కేసు నమోదై ఉంది. ఈయనతో పాటు కుటుంబీకుల పేరుపై ఎలాంటి వాహనాలు లేవు.

గడ్డం రంజిత్ రెడ్డి



కేసులు: 1
చేతిలో నగదు (కుటుంబ సభ్యులది కలిపి): రూ. 1,87,796
ఆస్తులు (కుటుంబసభ్యులవి కలిపి): రూ. 435,49,09,793
ఆభరణాల విలువ (కుటుంబసభ్యులవి కలిపి): రూ.19,73,160
అప్పులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.23,01,22,146
వాహనాలు: లేవు.
విద్యార్హత: రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి వెటర్నరీ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ

అసదుద్దీన్ ఒవైసీ



గడచిన కొన్నేళ్లుగా ఎంఐఎం పార్టీ నుంచి హైదరాబాద్ ఎంపీగా పోటీ పడుతున్నారు. ఈయనతో పాటు కుటుంబీకులకు కూడా వాహనాలు లేవు.

కేసులు: లేవు
చేతిలో నగదు (కుటుంబ సభ్యులది కలిపి): రూ.2,50,000
ఆస్తులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.23,86,66,044
ఆభరణాల విలువ (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.14,41,400
అప్పులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.7,05,00,000, వాహనాలు: లేవు
విద్యార్హత: లండన్‌లో బార్ ఎట్ లా, ఎల్ఎల్‌బీ.

పట్నం సునీతా మహేందర్ రెడ్డి



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెండుసార్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా పని చేశారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా పరిషత్‌కు నేతృత్వం వహిస్తున్నారు. తొలిసారిగా మల్కాజిగిరి లోక్‌సభ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీలోకి దిగారు.

కేసులు: లేవు
చేతిలో నగదు (కుటుంబ సభ్యులది కలిపి): రూ.2,05,000
ఆస్తులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ. 57,44,81,716
ఆభరణాల విలువ (కుటుంబ సభ్యులవి కలిపి): రూ. 47,28,000
అప్పులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.2,50,00,000
వాహనాలు: లేవు, విద్యార్హత: ఎస్ఎస్‌సీ

దానం నాగేందర్



గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఇటీవలే కాంగ్రెస్ గూటికి చేరిన దానం.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఈయనపై ఖైరతాబాద్, బంజారాహిల్స్, నారాయణగూడ ఠాణాల్లో ఏడు కేసులు నమోదై ఉన్నాయి.

కేసులు: 7
చేతిలో నగదు (కుటుంబసభ్యులది కలిపి): రూ. 14,87,600
ఆస్తులు (కుటుంబసభ్యులవి కలిపి): రూ. 59,61,87,718
ఆభరణాల విలువ (కుటుంబసభ్యులవి కలిపి): రూ.7,25,00,000
అప్పులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.64,59,30,000
వాహనాలు: లేవు.
విద్యార్హత: మధురై కామరాజ్ యూనివర్సిటీ నుంచి ఎంఏ

ఈటల రాజేందర్



సుదీర్ఘకాలం టీఆర్ఎస్‌తో (బీఆర్ఎస్) కలిసి పని చేసినా అనివార్య కారణాల నేపథ్యంలో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ తరఫున హుజూరాబాద్, గజ్వేల్‌లో పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం అదే పార్టీ నుంచి మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఈయనపై రాష్ట్రంలోని వివిధ ఠాణాల్లో పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి. ఈయన పేరుతో ఒక్క వాహనమూ లేకపోయినా భార్య పేరుతో మూడు ఉన్నాయి.

కేసులు: 54
చేతిలో నగదు (కుటుంబ సభ్యులది కలిపి): రూ. 2,42,800
ఆస్తులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ. 60,68,67,201
ఆభరణాల విలువ (కుటుంబసభ్యులవి కలిపి): రూ.50,00,000
అప్పులు (కుటుంబ సభ్యులవి కలిపి): రూ.20,41,57,216
వాహనాలు: మూడు కార్లు
విద్యార్హత: ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీఎస్సీ

తరగని అభిమానం

ఉప్పల్ క్రికెట్ స్టేడియం అభిమానులతో పోటెత్తింది. ఐపీఎల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఎండను సైతం లెక్క చేయకుండా క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా క్రికెట్ అభిమానుల కోలాహలం కనిపించింది. పలువురు సినీనటులు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. – సాక్షి, సిటీబ్యూరో



ఐకానిక్.. ఆర్ట్స్ కాలేజ్!



సాక్షి, సిటీబ్యూరో: నిజాం నగరంలో చాలా వరకూ వారసత్వాన్ని ప్రతిబింబించే కట్టడాలే. అలాంటి వాటిల్లో ఒకటైన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల భవనం ట్రేడ్‌మార్క్ (టీఎం) గుర్తింపు కోసం ఇండియన్ పేటెంట్ ఆఫీసుకు దరఖాస్తు చేశారు. ఓయూ తరుపున ట్రేడ్‌మార్క్ ఏజెంట్, ఐపీ ప్రాక్టీషనర్ సుభాజిత్ సాహా దరఖాస్తు చేశారు. ఆమోదం లభిస్తే న్యూయార్క్‌లోని ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, ఆస్ట్రేలియాలోని ఒపెరా హౌస్, ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ల సరసన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల భవనం నిలుస్తుంది. చారిత్రక భవనాలు సాంస్కృతిక చిహ్నాలకు ప్రాతినిథ్యంగా నిలుస్తాయి. సాంస్కృతిక వైవిధ్యాన్ని, వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి. భవన నిర్మాణ శైలి, సమగ్రతను కాపాడేందుకు ట్రేడ్‌మార్క్ గుర్తింపు అనేది అత్యవసరం. అనేక ప్రైవేట్ సంస్థలు తమ సేవలను మార్కెటింగ్ చేసుకునేందుకు కళాశాల ఐకానిక్ భవన చిత్రాన్ని ఉపయోగించడం తమ దృష్టికి వచ్చిందని, దీంతో భవన డిజైన్‌ను ట్రేడ్‌మార్క్ చేయాలని నిర్ణయించామని ఓయూ డీపీఐఐటీ–ఐపీఆర్ చైర్ ప్రొఫెసర్ జీబీ రెడ్డి అన్నారు. ట్రేడ్‌మార్క్ గుర్తింపు ప్రక్రియ పూర్తికావడానికి నాలుగు నెలల సమయం పడుతుందన్నారు.

ట్రేడ్‌మార్క్‌తో ప్రయోజనాలు ఇవీ..

భవనం ట్రేడ్‌మార్క్ గుర్తింపు పొందాలంటే ఆయా భవనం డిజైన్ దృశ్యమానంగా వర్ణించబడే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. అలాగే భవన నిర్మాణంలో వినియోగించిన వస్తువులు లేదా సేవల మూలాలను తప్పనిసరిగా తెలియజేయాల్సి ఉంటుంది. కాపీక్యాట్ ఆర్కిటెక్చర్ పద్ధతులను నుంచి భవనాన్ని కాపాడటానికి ట్రేడ్‌మార్క్ అత్యవసరం. ఒకసారి టీఎం ఆమోదముద్ర వస్తే ఎవరైనా సరే మార్కెటింగ్, బ్రాండింగ్, సేవలు, వాణిజ్యం కోసం భవన చిత్రాన్ని ముందస్తు అనుమతి లేకుండా ఉపయోగించకూడదు. అనుమతి లేదా రాయల్టీ చెల్లించకుండా టీ–షర్ట్‌లు, లాకెట్‌లు, లోగోలు, సావనీర్ వంటి వాటిపై భవన చిత్రాలను వినియోగించరాదు.

ఆమోదం లభిస్తే తొలి భవనంగా రికార్డు

ప్రస్తుతం దేశంలో కేవలం రెండే ట్రేడ్‌మార్క్ భవనాలున్నాయి. తొలిసారిగా 2017లో తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్‌కు, 2018లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) భవనాలు ట్రేడ్ మార్క్ గుర్తింపు పొందాయి. ఈ రెండూ ముంబైలోనే ఉండటం గమనార్హం. తాజాగా ఆర్ట్స్ కళాశాల భవనానికి ట్రేడ్‌మార్క్ లభిస్తే దేశంలో మూడోది, హైదరాబాద్‌లో తొలి భవనంగా రికార్డుల్లో నిలుస్తుంది.

నిర్మాణ శైలి ప్రత్యేకతలివీ..

ఆర్ట్స్ కళాశాల భవన నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్.. దేశ, విదేశాల్లోని భవన నిర్మాణ శైలి, ప్రణాళికలపై అధ్యయనం చేసేందుకు ఇంజినీర్ సయ్యద్ అలీ రజా, ఆర్కిటెక్ట్ నవాబ్ జైన్ యార్ జంగ్‌లను విదేశాలకు పంపారు. యూరప్, అమెరికా, జపాన్, ఈజిప్ట్, టర్కీ దేశాల్లోని వారసత్వ కట్టడాలను అధ్యయనం చేసిన వీరు బెల్జియన్ ఆర్కిటెక్ట్ ఎర్నెస్ట్ జాస్పర్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. ఆర్ట్స్ కళాశాల భవన నిర్మాణ శైలిని రూపొందించారు. 1934 జులై 5న భవన నిర్మాణానికి పునాది రాయి పడింది. 1939 డిసెంబర్ 4న ఆర్ట్స్ కళాశాల భవనం ప్రారంభమైంది. నల్లగొండ నుంచి పింక్ కలర్ గ్రానైట్ రాయితో ఈ భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఇండో–సార్సెనిక్ సంప్రదాయాన్ని సూచించే ఆర్చ్‌లున్నాయి. 19వ శతాబ్దం చివరిలో ఇండియాలోని బ్రిటీష్ వాస్తు శిల్పులు ఎక్కువగా ఈ సాంప్రదాయ వాస్తు శిలలతో ప్రభుత్వ, రాజభవనాలను నిర్మించేవారు. ఆర్ట్స్ కాలేజీ భవనం పైన గోపురం ఉండదు. కుతుబ్ షాహీ, మొఘల్ వాస్తు శిల్ప మిళితంగా నిర్మాణ శైలి ఉంటుంది.

ఓయూ బ్రాండ్ పెరుగుతుంది



ట్రేడ్‌మార్క్ గుర్తింపుతో ఓయూ బ్రాండ్ దేశ, విదేశాల్లో మరింత పెరుగుతుంది. ఓయూ బ్రాండ్‌గా ఆర్ట్స్ కాలేజీ భవనాన్ని చేసేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాం. గుర్తింపు లభించేందుకు కొంత సమయం పడుతుంది.

– ప్రొఫెసర్ డీ రవీందర్, వీసీ, ఉస్మానియా యూనివర్సిటీ

ఎన్ఆర్ఐ రిమాండ్.. విదేశీయులకు బెయిల్

జూబ్లీహిల్స్ బెంజ్‌కారు రోడ్డు ప్రమాద ఘటనలో కోర్టు ఆదేశాలు



ప్రమాదానికి కారణమైన బెంజ్‌కారు

బంజారాహిల్స్: తెల్లవారుజాము వరకు పబ్‌లో మద్యం సేవించి అతివేగంగా దూసుకొచ్చి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన బెంజ్ కారు ఘటనలో కారు నడుపుతున్న ఎన్ఆర్ఐకి 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. కారులో ప్రయాణిస్తున్న మిగతా నలుగురు విదేశీయులకు బెయిల్ మంజూరు చేశారు. వివరాల్లోకి వెళితే... జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్–45లో ఉంటున్న అవినాష్ అనే ఎన్ఆర్ఐ సోదరుడి వివాహానికి హాజరయ్యేందుకు ఈ నెల 20 అమెరికా, జర్మనీ నుంచి నలుగురు స్నేహితులతో కలిసి నగరానికి వచ్చాడు. వారు బంజారాహిల్స్‌లోని పార్క్ హయాత్ హోటల్‌లో బస చేశారు. మంగళవారం రాత్రి వీరు జూబ్లీహిల్స్ కారా పబ్‌లో మద్యం సేవించి బుధవారం తెల్లవారుజామున బెంజ్ కారులో వస్తుండగా కారు అదుపుతప్పి ట్రాన్స్‌ఫార్మర్ పైకి ఎక్కింది. ఈ ఘటనలో పోలీసులు కారు నడుపుతున్న అమెరికాలో నివసించే టార్గెట్ సెక్యూరిటీ సీఈఓ ఈతెన్ వెంకటేష్‌తో సహా కారులో ఉన్న ఎన్ఆర్ఐ అవినాష్ చలసాని, దుబాయ్‌కు చెందిన సాషా, జర్మనీకి చెందిన మ్యాక్‌మిలన్ హెన్రీ రాడింగర్, అమెరికాలో ఉంటున్న సాయిప్రియతమ్ కాశంలపై కేసు నమోదు చేసి నిందితులను బుధవారం న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా కోర్టు రిమాండ్‌కు తిరస్కరించి గురువారం తీసుకురావాల్సిందిగా ఆదేశించింది. దీంతో పోలీసులు వారిని గురువారం నాంపల్లిలోని 17వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి ప్రధాన నిందితుడు వెంకటేష్‌కు రెండు వారాల రిమాండ్ విధిస్తూ మిగతా వారికి బెయిల్ ఇస్తూ తీర్పునిచ్చారు. కాగా జూబ్లీహిల్స్ పోలీసులు ఘటనాస్థలంలోనే వీరికి డ్రంకన్ అండ్ డ్రైవ్ నిర్వహించగా వెంకటేష్‌కు 360 బీఏసీ (బ్లడ్ ఆల్కాహాల్ కంటెంట్)గా నమోదైంది. మిగతా నలుగురు సైతం మద్యం సేవించినట్లుగా నిర్ధారించారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మైనారిటీ గురుకులాల సత్తా

సాక్షి, హైదరాబాద్: మైనారిటీ గురుకుల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ పరీక్షలో సత్తా చాటారు. హైదరాబాద్‌లోని బార్కస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు చెందిన 30 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరు కాగా, అందులో 22 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ సొసైటీ కార్యదర్శి ఆయేషా మసరత్ ఖానం తెలిపారు. సుఫియాన్ మొహియుద్దీన్ 99.05 పర్సంటైల్ మార్కులతో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ర్యాంక్ 15,119, ఈడబ్ల్యూఎస్ విభాగంలో 2,251 ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి షానవాజ్ ఖాసీం, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి తఫ్సీర్ ఎక్బాల్ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు.

మధుయాష్కి తల్లికి సీఎం నివాళి



మధుయాష్కి తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి తదితరులు

హయత్‌నగర్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తల్లికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం నివాళులర్పించాడు. మధుయాష్కిగౌడ్ తల్లి అనసూయ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. గురువారం ఆమె దశదిన కర్మ సందర్భంగా ముఖ్యమంత్రి హయత్‌నగర్‌లోని మధుయాష్కి ఇంటికి వచ్చి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఉన్నారు.

రూ. కోటి విలువైన వజ్రాభరణాల చోరీ

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగికి చెందిన రూ.కోటి విలువైన వజ్రాభరణాలు చోరీకి గురైన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్–71లోని నవనిర్మాణ్‌నగర్‌లో నివసించే బాబ్జీ భాగవతుల అనే రిటైర్డ్ ఉద్యోగి తన భార్య శీలతో కలిసి ఈ నెల 20న బెంగుళూరు నుంచి విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చాడు. అక్కడ ట్యాక్సీ మాట్లాడుకుని నవనిర్మాణ్‌నగర్‌లోని తన ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఫిలింఛాంబర్ ఎదురుగా విజేత సూపర్ మార్కెట్ వద్ద ట్యాక్సీ డ్రైవర్ కారును ఆపి శుభ్రం చేసుకున్నాడు. కొద్దిసేపటికి వారిద్దరినీ ఇంటి వద్ద దింపడమే కాకుండా కారు డిక్కీలో ఉన్న రెండు సూట్‌కేసులు తీసుకెళ్లి ఇంట్లో పెట్టాడు. ఈ నెల 24న సాయంత్రం బాబ్జీ సూట్ కేసుల్లో ఉన్న ఆభరణాలను భద్రపరిచేందుకు చూడగా అందులో ఉండాల్సిన జ్యువెలరీ బాక్స్ కనిపించలేదు. ఆ జ్యువెలరీ బాక్స్‌లో మూడు డైమండ్ నెక్లెస్‌లు, మూడు జతల డైమండ్ చెవి రింగులు ఉన్నాయని, వీటి విలువ రూ.కోటి ఉంటుందని ఆయన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ట్యాక్సీ డ్రైవర్‌పై అనుమానం ఉందని, కారును ఆపినప్పుడు డిక్కీలో నుంచి వాటిని తీసి ఉంటాడని, లేదా ఇంట్లోకి సూట్‌కేసులు తెచ్చే క్రమంలో జ్యువెలరీ బాక్స్‌ను చోరీ చేసి ఉండవచ్చునని తెలిపాడు. ఈ మేరకు జూబ్లీహిల్స్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ఆ సమయంలో ట్యాక్సీ ఎవరు బుక్ చేశారు, దాని నెంబర్ తదితర వివరాలను ఆరా తీస్తున్నారు.

ప్రజలకు అందుబాటులో ఎన్నికల పరిశీలకులు

సాక్షి,సిటీబ్యూరో: త్వరలో జరగనున్న హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు సంబంధించి సాధారణ, వ్యయ, పోలీసు పరిశీలకులు నగరంలో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం నియమించిన అఖిలభారత సర్వీసులకు చెందిన వారిని కలిసి ఎన్నికలకు సంబంధించి ఏవైనా సూచనలివ్వాలనుకున్నా, ఫిర్యాదులు చేయాలనుకున్నా నిర్ణీత సమయంలో కలవవచ్చునని తెలిపారు. వారిలో ఎవరిని ఎక్కడ, ఏ సమయంలో కలవవచ్చో వివరాలిలా ఉన్నాయి.

- సికింద్రాబాద్ లోక్‌సభ సాధారణ పరిశీలకులు డా.సరోజ్‌కుమార్ ఫోన్ నెంబర్ 9154342022. బంజారాహిల్స్‌లోని సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ గెస్ట్‌హౌస్ మూడో అంతస్తు లాబీలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య.
- సికింద్రాబాద్ లోక్‌సభ వ్యయ పరిశీలకులు అమిత్‌శుక్లా ఫోన్ నెంబర్ 9154342028. బంజారాహిల్స్‌లోని సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ గెస్ట్‌హౌస్ మూడో అంతస్తు లాబీలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య.
- హైదరాబాద్ లోక్‌సభ సాధారణ పరిశీలకులు పీఐ శ్రీవిద్య ఫోన్ నెంబర్ 9154342023.బంజారాహిల్స్‌లోని సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ గెస్ట్‌హౌస్ రెండో అంతస్తు లాబీలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య.
- హైదరాబాద్ లోక్‌సభ వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమారన్ ఫోన్ నెంబర్ 9154342027.బంజారాహిల్స్‌లోని సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ గెస్ట్‌హౌస్ రెండో అంతస్తు లాబీలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య.
- హైదరాబాద్,సికింద్రాబాద్ లోక్‌సభల పోలీస్ పరిశీలకులు శశాంక్ ఆనంద్ ఫోన్ నెంబర్ 9154342168. బంజారాహిల్స్‌లోని సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ గెస్ట్‌హౌస్ మూడో అంతస్తు లాబీలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య.
- కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి వ్యయ పరిశీలకులు అమిత్ శుక్లాను బంజారాహిల్స్‌లోని సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్ గెస్ట్‌హౌస్ మూడో అంతస్తు లాబీలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య కలవవచ్చు.
- మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలోకొచ్చే కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఫిర్యాదులకు సాధారణ పరిశీలకులు డా. ప్రియాంక శుక్లాను మేడ్చల్–మల్కాజిగిరి కలెక్టరేట్‌లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కలవవచ్చు. ఫోన్ నెంబర్ 7337047776.

మంగళ్‌హాట్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్



మహేందర్‌రెడ్డి

అబిడ్స్: మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆయనను సస్పెండ్ చేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. అతడిని కమిషనరేట్‌కు పిలిపించిన సీపీ సస్పెన్షన్ ఉత్తర్వులను నేరుగా ఆయన చేతికే ఇచ్చి పంపడం గమనార్హం. ధూల్‌పేటకు చెందిన పలువురు గంజాయి వ్యాపారులు, జూదరులతో కలిసి ఆయన ఇటీవల ఓ జూద గృహంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

విధి పరీక్షలో ఓడిపోయాడు!

- అనారోగ్యంతో పోరాడుతూనే ఇంటర్ పరీక్షలు రాశాడు
- 671 మార్కులతో పాసయ్యాడు
- మృత్యువుతో పోరాడి అలసిపోయాడు



మీర్జా హంజాబేగ్ రిజల్ట్స్



మీర్జా హంజాబేగ్ (ఫైల్)

జీడిమెట్ల: అనారోగ్యంతో పోరాడుతూనే ఇంటర్ పరీక్షలు రాశాడు.. భవిష్యత్తు బాగుండాలని అందరిలానే కలలు కన్నాడు.. బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఫస్ట్ క్లాస్ మార్కులతో పాసయ్యాడు.. కానీ తన రిజల్ట్స్ చూసుకోకుండానే విధి వక్రీకరించడంతో సదరు బాలుడు మృతి చెందాడు.. వివరాల్లోకెళితే గాజులరామారం డివిజన్ రోడామేస్త్రీనగర్‌కు చెందిన మీర్జా నయీమ్‌బేగ్, అస్రాబేగంలకు కుమారుడు మీర్జా హంజాబేగ్(17) ఐదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయినా పట్టుదలతో చదివి 10వ తరగతి పరీక్షల్లో ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు. అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకోమ్మని తల్లిదండ్రులు కోరినా చదవాలనే కోరికతో ఐడీపీఎల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్‌లో అడ్మిషన్ తీసుకున్నాడు. మార్చి 2024లో అనారోగ్యంతో పోరాడుతూనే ఇంటర్ పరీక్షలు రాశాడు. ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రిలో చేరిన హంజాబేగ్ చికిత్స పొందుతూ మార్చి 27న మృతి చెందాడు. బుధవారం ఇంటర్ ఫలితాలు చూసిన తల్లిదండ్రులు తమ కుమారుడు 671మార్కులతో పాసయ్యాడని తెలుసుకుని బోరున విలపించారు.

అత్యాచారం, హత్య కేసులో నిందితుల అరెస్టు

నిందితుల్లో ఒకరు మైనర్



వివరాలు వెల్లడిస్తున్న కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు



రివార్డు అందుకుంటున్న పోలీసు అధికారులు, సిబ్బంది

మూసాపేట: ఓ మహిళపై లైంగికదాడికి పాల్పడటమేగాక హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం కూకట్‌పల్లి పీఎస్‌లో ఏసీపీ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. ఈ నెల 21న వై జంక్షన్ సమీపంలోని సెల్లార్‌లో మహిళ మృతదేహాన్ని గుర్తించిన స్థానికుల పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా ఇద్దరు వ్యక్తులు ఓ మహిళను సెల్లార్‌లోకి లాక్కెళ్లి లైంగికదాడికి పాల్పడిన అనంతరం బైక్‌పై కూకట్‌పల్లి వై జంక్షన్ వైపు వెళ్లినట్లుగా గుర్తించారు.

నాలుగు బృందాలతో గాలింపు

కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి పటాన్ చెరువు వరకు సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు బైక్ నెంబర్ ఆధారంగా బైక్ యజమాని ఇంటికి వెళ్లి అతడిని ప్రశ్నించారు. అయితే అతను చాలా రోజుల క్రితమే బైక్‌ను మరొకరికి విక్రయించాడు. ఆ తర్వాత సదరు వాహనం ముగ్గురి చేతులు మారినట్లు వెల్లడైంది. మూడో వ్యక్తి ఢిల్లీలో ఉన్నట్లు తెలియడంతో అతడిని ఫోన్‌లో సంప్రదించగా అతను తెలిసిన వ్యక్తికి బైక్ అప్పగించినట్లు చెప్పాడు. దీంతో పోలీసులు సంగారెడ్డిలోని తిరుమల బార్ అండ్ రెస్టారెంట్‌లో పని చేస్తున్న బీహార్‌కు చెందిన నితీష్ కుమార్ దేవ్ అలియాస్ మహాకాల్ దేవ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు.

చెడు వ్యసనాలకు బానిసై..

బీహార్ రాష్టానికి చెందిన నితీష్ కుమార్ దేవ్ అలియాస్ మహాకాల్ దేవ్ సంగారెడ్డిలోని తిరుమల బార్ అండ్ రెస్టారెంట్‌లో వెయిటర్‌గా పనిచేస్తూ, అదే భవనంలో ఉంటున్నాడు. లాక్‌డౌన్ సమయంలో స్వగ్రామానికి వెళ్లిన అతను మళ్లీ నగరానికి తిరిగి వచ్చాడు. ఏడాదిగా తిరుమల బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడు. చెడు వ్యసనాలకు బానిసైన అతను తరచూ వ్యభిచార గృహాలకు వెళ్లేవాడు. అదే గ్రామానికి చెందిన మరో బాలుడు కూడా అదే బార్‌లో పని చేస్తూ నితీష్ కుమార్‌తో పాటే ఉంటున్నాడు. ఇదిలా ఉండగా తన స్నేహితుడు స్వగ్రామానికి వెళుతుండటంతో కొన్ని వస్తువులు, బ్యాగులను అతడికి ఇచ్చేందుకు మైనర్‌తో కలిసి పారడైజ్ వరకు వచ్చిన నితీష్ కుమార్ పని పూర్తయిన తర్వాత సంగారెడ్డికి బయలుదేరారు. మార్గమధ్యలో కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ వద్ద టీ తాగేందుకు ఆగారు. టీ తాగుతున్న సమయంలో నితీష్ ఒంటరిగా వెళుతున్న మహిళను గమనించాడు. అతడి సూచనతో మైనర్ బాలుడు పక్కనే ఉన్న సెల్లార్ వద్దకు వెళ్లి వేచి ఉన్నాడు.

మహిళతో మాట్లాడుకున్న నితీస్ ఆమెను సెల్లార్‌లోకి లాక్కెళ్లగా ఇద్దరూ కలిసి లైంగికదాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమె తలను నేలకేసి బాదడంతో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడినుంచి నిందితులు బైక్‌పై పరారయ్యారు. కాగా మృతురాలు రాజమండ్రికి చెందిన మహిళగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి పల్సర్ బైక్, రెండు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరగా చేదించిన కూకట్‌పల్లి పోలీస్‌లను ఏసీపీ శ్రీనివాసరావు అభినందిస్తూ రివార్డులు అందజేశారు.

నేటి నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ

● పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసిన అధికారులు ● ఇంటింటికీ తిరిగి అందజేయనున్న బీఎల్ఓలు
● వారం రోజుల పాటు చీటీల పంపిణీ ● పారదర్శకంగా పంపిణీ చేస్తామంటున్న అధికారులు

బంజారాహిల్స్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఓటరు తమ సమీప పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసేవిధంగా ఓటర్లకు ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం నుంచి ప్రారంభించనున్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు చీటీలు ప్రతిఒక్క ఓటరుకు చేరేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించారు. ఓటరు చీటీల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేయడంతో వాటిని పూర్తి స్థాయిలో అమలుపర్చాలని ఖైరతాబాద్ నియోజకవర్గం ఎన్నికల అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారు.


జూబ్లీహిల్స్ సర్కిల్ కార్యాలయానికి చేరిన ఓటరు స్లిప్పులు

◆ నియోజకవర్గం పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్ డివిజన్ల పరిధిలోని మొత్తం 245 పోలింగ్ బూత్‌లు ఉండగా 245 మంది బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) శుక్రవారం నుంచి వారం రోజుల పాటు ఓటరు స్లిప్పుల పంపిణీ చేపడతారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంపిణీ చేపట్టాలని ఇప్పటికే బీఎల్ఓలకు దిశానిర్దేశం చేశారు.

◆ నియోజకవర్గంలో మొత్తం 296383 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 153833 మంది పురుషులు, 142516 మంది మహిళలు, 34 మంది ఇతరులు ఉన్నారు.

◆ నియోజకవర్గానికి సంబంధించి 296383 మంది ఓటర్లకు పంపిణీ చేయాల్సిన ఓటరు స్లిప్పులు గురువారం ఖైరతాబాద్‌లోని జీహెచ్ఎంసీ జూబ్లీహిల్స్ సర్కిల్ కార్యాలయంలో భద్రపరిచారు.

◆ నేటి నుంచి 245 మంది బీఎల్ఓలు తమ పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లకు ఈ చీటీలకు ఇంటింటికీ తిరిగి అందజేశారు.

◆ ఓటరు స్లిప్పులు అందనివారు తమ సమీప బీఎల్ఓలను సంప్రదించవచ్చని సర్కిల్-18 డీఎంసీ ప్రశాంతి తెలిపారు.

◆ ప్రతి పోలింగ్ బూత్ ముందు సంబంధిత బీఎల్ఓ ఫోన్‌నెంబర్ కూడా ఉంటుందని, ఓటర్లు తమకు ఏమైనా సందేహాలు ఉంటే, ఓటరు స్లిప్పులు రాకపోతే ఆ నెంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

◆ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటరు స్లిప్పులు తీసుకోవడం ద్వారా మే 13న జరిగే సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో తేలికగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులు సూచించారు.

◆ ఓటరు స్లిప్పుల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఇప్పటికే ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్ అధికారులకు సూచించారు.

ప్రతి ఇంటికీ వెళ్లి పంపిణీ చేయాలి

వెంగళరావునగర్: పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు బూత్ లెవల్ అధికారులు సమర్థవంతంగా తమ విధులను నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్‌డీఓ దశరథ్‌సింగ్ రాథోడ్, జీహెచ్ఎంసీ సర్కిల్-19 ఉప కమిషనర్ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ సాగి రామకృష్ణంరాజు కమ్యూనిటీహాల్‌లో గురువారం సర్కిల్-19 పరిధిలో బూత్‌లెవల్ అధికారులతో (బీఎల్ఓ) ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అధికారులు మాట్లాడుతూ... ఇంటింటికీ వెళ్లి ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని సూచించారు. ఎవరైనా ఇంట్లో లేనట్టయితే పక్కవారిని పూర్తిగా వివరాలను అడిగి వారికి అందజేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్కరికీ కూడా స్లిప్‌లు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత సూపర్‌వైజర్లపై ఉందన్నారు. బీఎల్ఓలపై ఫిర్యాదులు అందితే ఎట్టి పరిస్థితిల్లోనూ ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాణి, సెక్షన్ ఆఫీసర్ మంజుభార్గవి, ఈఈ రాజ్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, బీఎల్ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంలకు సాయుధ బలగాల భద్రత

బంజారాహిల్స్: సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో తాము తీసుకుంటున్న చర్యలు, ఏర్పాటు చేస్తున్న సమావేశాలు తదితర అంశాలపై గురువారం ఖైరతాబాద్‌లోని జీహెచ్ఎంసీ సర్కిల్-18 కార్యాలయంలో రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజవకర్గ ఎన్నికల అధికారిణి ప్రశాంతి మాట్లాడుతూ... కొత్తగా ఓటు కోసం నమోదు చేసుకున్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. అనుబంధ జాబితా త్వరలోనే విడుదల అవుతుందన్నారు. కొత్తగా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నది రెండు రోజుల్లో తెలుస్తుందన్నారు. అలాగే పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ వారం రోజుల పాటు చేపడుతున్నామన్నారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు తెలితే సంబంధిత యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. పోలింగ్ సందర్భంగా మూడు రోజుల క్రితం ఈవీఎంలు, వీవీ ప్యాట్లను కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచామని, నిఘా నేత్రాల కింద, సాయుధ బలగాల భద్రత కల్పించినట్లు చెప్పారు.


మాట్లాడుతున్న ఎన్నికల అధికారిణి ప్రశాంతి

ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుల సంతృప్తి


ఎన్నికల ఏర్పాట్లను పరిశీలకులకు వివరిస్తున్న రొనాల్డ్‌రాస్

హిమాయత్‌నగర్: హైదరాబాద్ జిల్లాలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల జనరల్, పోలీస్ ఎన్నికల పరిశీలకులు జిల్లాకు వచ్చారు. సికింద్రాబాద్-8 పార్లమెంట్ నియోజకవర్గానికి డాక్టర్ సరోజ్ కుమార్, హైదరాబాద్-9 పార్లమెంట్ నియోజకవర్గానికి పి.శ్రీవిద్య, హైదరాబాద్, సికింద్రాబాద్ రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు శాశంక్ ఆనంద్ బుధవారం హైదరాబాద్ చేరుకొన్నారు. గురువారం జీహెచ్ఎంసీ కార్యాలయానికి రాగా జిల్లా ఎన్నికల అధికారి, రోనాల్డ్ రాస్ వారిని సాదరంగా ఆహ్వానించి, హైదరాబాద్ సికింద్రాబాద్, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను వారికి వివరించారు. పోలీసులు చేపట్టిన చర్యలపై పోలీస్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్‌మాన్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై జనరల్, పోలీస్ పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా 'కురుక్షేత్ర-24'


మాట్లాడుతున్న జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ సురేష్

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో కురుక్షేత్ర 2024 క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి.సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ... ఏటా తమ కాలేజీ నుంచి కురుక్షేత్ర పేరుతో ఆర్కిటెక్ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 10 ఆర్కిటెక్ కాలేజీల నుంచి విద్యార్థులు 12 రకాల క్రీడల్లో మూడు రోజుల పాటు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. క్రీడలతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్, జర్నలిజం, డిజైనింగ్, ఫొటోగ్రఫీ రంగాల్లో కూడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. గడచిన పది సంవత్సరాలుగా ఈ కురుక్షేత్ర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఎన్ఐఏఎస్ ప్రిన్సిపాల్ శాలిని, కో ఆర్డినేటర్ ఏకే సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశం సుభిక్షం: చింతల

బంజారాహిల్స్: ప్రధాని నరేంద్రమోదీ పాలనలోనే దేశం సుభిక్షంగా ఉందని.. ఇదిలా కొనసాగాలంటే మళ్లీ ప్రధానిగా మోదీనే కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బంజారాహిల్స్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వినయ్ అధ్యక్షతన గురువారం జరిగిన సంస్థాగత సమావేశంలో పలు కీలకాంశాలపై చర్చించారు. ముఖ్యంగా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన విషయాలపై కూలంకషంగా చర్చించారు. పదేళ్ల కాలంలో మోదీ నాయకత్వంలో ఎలాంటి బాంబుపేలుళ్లు, ఉగ్రవాద దాడులు గానీ జరగలేదన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి పదేళ్ల పాలనపై ప్రజలకు నివేదిక పుస్తకాలు ఇస్తూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాఘవరెడ్డి, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, నాగరాజ్‌యాదవ్, రమణ, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


సంస్థాగత సమావేశంలో
మాజీ ఎమ్మెల్యే చింతల

ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి అటానమస్ హోదా


అటానమస్ సర్టిఫికెట్ ప్రదర్శిస్తున్న
ప్రిన్సిపాల్ రాజేంద్రకుమార్

పంజగుట్ట: ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు 2024-25వ విద్యా సంవత్సరం నుంచి 2028-29వ విద్యా సంవత్సరం వరకు 5 సంవత్సరాల పాటు స్వయంప్రతిపత్తి (అటానమస్) హోదాను కల్పించింది. ఈ సందర్భంగా గురువారం కాలేజీ ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నత విద్యా ప్రిన్సిపల్ సెక్రటరీ, ఉన్నత విద్యా కమిషనర్ బుర్రా వెంకటేశం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కళ్లెం సేవలకు గుర్తింపు

శ్రీనగర్‌కాలనీ: ప్రజాసేవతో పాటు ఎన్నో ఉపయుక్తకర సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఎర్రగడ్డకు చెందిన సామాజికవేత్త కళ్లెం శ్రీనివాసరెడ్డికి మరో గుర్తింపు లభించింది. గురువారం కోఠిలోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించన కార్యక్రమంలో సామాజికసేవ విభాగంలో కళ్లెం శ్రీనివాసరెడ్డిని మెమోంటో, సర్టిఫికెట్‌తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ ఆకుల రమేష్, గూడూరి శ్రీధర్‌రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.


మెమొంటో అందుకుంటున్న శ్రీనివాసరెడ్డి

ఎండలు బాబోయ్.. ఎండలు

మండుతున్న ఎండలకు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని ప్రధాన రహదారులన్నీ ఉదయం 11.30 గంటల తర్వాత నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా మిట్ట మధ్యాహ్నం వేళల్లో రోడ్లన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. భానుడి ప్రతాపానికి నగరవాసులు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. మరో వైపు జలమండలితో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు చలి వేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీరుస్తున్నాయి.
– బంజారాహిల్స్


నిర్మానుష్యంగా ఉన్న
తెలంగాణ భవన్ రోడ్డు


రద్దీలేని కేబీఆర్ పార్కు జంక్షన్

పాన్ ఇండియా సినిమా క్యాంపెయిన్ ప్రారంభం

ఖైరతాబాద్: దేశంతో పాటు ప్రపంచ సినిమాలన్నింటినీ ఒకే వేదికపై తీసుకువచ్చేందుకు ప్రపంచంలోనే అతి పెద్ద సినిమా లైబ్రరీ నిర్మితం కానుందని జైపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హను రోజ్ తెలిపారు. గురువారం సాయంత్రం ఐమాక్స్ థియేటర్‌లో భారత దేశంలోని చిత్రాలతో పాటు తెలుగు చిత్రపరిశ్రమాభివృద్ధి, పాన్ ఇండియా సినిమాలకు తగిన ప్రోత్సాహం అందించాలన్న లక్ష్యంతో ఇంటర్నేషనల్ టార్చ్ క్యాంపెయిన్‌ను నిర్వహించారు. ఈ క్యాంపెయిన్‌ను ఫిలించాంబర్ కార్యదర్శి తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షులు దామోదర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్నకుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాన్ ఇండియా సినిమాలకు తెలుగు రాష్ట్రాలు మంచి వేదికగా ఉన్నాయని, ఇలాంటి చిత్రాల నిర్మాణం కోసం నిర్మాతలకు సహరిస్తున్నామన్నారు. నిర్మాత నాగులపల్లి పద్మిని, ఉమామహేశ్వర్‌రావు, ఎంఎస్ ప్రసాద్, వై.అనిల్, రామకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ టికెట్ల జారీలో కొరవడిన పారదర్శకత

హిమాయత్‌నగర్: ఐపీఎల్ టికెట్ల జారీలో పారదర్శకత లేకుండా వ్యవహరించిన హెచ్‌సీఏ బోర్డ్, సన్ రైజర్స్ ఫ్రాంఛైజీ యాజమాన్యాల తీరు సిగ్గుచేటని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్), డీవైఎఫ్ఐ, ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నేతలు పేర్కొన్నారు. టికెట్లను బ్లాక్ దందాలో అమ్ముకుంటున్న హెచ్ సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని చలో ఉప్పల్ స్టేడియంకు బయలుదేరిన యువజన సంఘ నేతలు హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్ రోడ్డుపై గురువారం నల్ల జెండాలను చేతపట్టి నిరసన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కొద్దిసేపు పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు హస్మి, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్.ప్రదీప్ తదితరులు మాట్లాడారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్య ప్రసాద్, శ్రీమాన్, షేక్ మహమూద్, మజీద్, కళ్యాణ్, పీవైఎల్ రవి కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెడ్‌రూంలో దాచిన బంగారు ఆభరణాలు మాయం


వెంగళరావునగర్: ఇంట్లో దాచిన బంగారు ఆభరణాలు మాయమైన సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మధురానగర్‌కాలనీలో నివాసం ఉండే సి.హెచ్.క్రాంతి యూసుఫ్‌గూడ స్టేడియంలో బ్యాడ్మింటన్ కోచ్‌గా విధులు నిర్వహిస్తుంటారు. ఆమెకు సంబంధించిన బంగారు ఆభరణాలైన చైన్, రింగ్, 2చెవిరింగ్స్, 4గాజులు కనిపించలేదు. బెడ్‌రూంలోకి అనుమతి ఉన్న పనిమనిషి హైమా తస్కరించి ఉండవచ్చని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె కొడుకు భరత్, కుమార్తె నవ్య, అల్లుడు నవీన్‌ల ప్రమేయం కూడా ఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూరగాయల ధరలు

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ రైతుబజార్‌లో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 15, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 35, పచ్చి మిర్చి 50, బజ్జీమిర్చి 45, క్యాప్సికమ్ 60, పచ్చ కాకర 35, పందిరి బీర 40, క్యాబేజీ 18, క్యారెట్ 37, దొండ 28, గుండుబీన్స్ 80, గింజ చిక్కుడు 45, గోకరకాయ 35, కీర 25, దోసకాయ 15, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 19, ఆలుగడ్డ 33, చామగడ్డ 37, మొరంగడ్డ 18, కందగడ్డ 70, సొరకాయ 9, పొట్లకాయ 9, అరటికాయ 9, మునగకాయ 3-4.

ఉత్సాహంగా 'ఉస్మానియా తక్స్-24'

బంజారాహిల్స్: ఉస్మానియా తక్స్-2024 ఉత్సవాల పేరిట నిర్వహిస్తున్న ఉస్మానియా ఫౌండేషన్ పోగ్రామ్‌ను సైఫాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఓపెన్ డే వేడుకలను వైభవంగా జరిపారు. విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2ల ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వైద్య సిబ్బంది హాజరై తమ సహకారాన్ని అందించారు. దాదాపు 50 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జె.లక్ష్మణ్‌నాయక్ అన్ని విభాగాలను సందర్శించి ఓపెన్ డే వేడుకలను వీక్షించారు. రక్తదాన శిబిరం నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ అరవింద్‌లను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నవీనత్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


ఉస్మానియా తక్స్-2024లో రక్తదాన శిబిరం

కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే రాజ్యాంగానికి రక్ష


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న
చెన్నయ్య తదితరులు

పంజగుట్ట: రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు కాపాడుకోవాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎంతో ముఖ్యమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య పేర్కొన్నారు. గురువారం మాల మహానాడు జాతీయ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా దళితవాడల్లో పర్యటించి కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తామన్నారు. మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీధర్ రావు, బంగి ఆనంద్, గోకుల్ కళ్యాణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ఫిలింనగర్: పైప్‌లైన్ వాల్వ్ సమస్య కారణంగా 20 రోజులుగా ఫిలింనగర్ ప్రాంతంలో తాగునీటి సరఫరా సరిగా జరగడం లేదని మాల వెలుగు సంఘం నేతలు గురువారం జలమండలి జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. నీరు లో ప్రెషర్‌తో వస్తున్నందున రోజువారీ అవి ఏమాత్రం అవసరాలకు సరిపోవడం లేదని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ జీఎం దృష్టికి తీసుకెళ్లారు. వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువవుతున్న దృష్ట్యా నీటి వినియోగం భారీగా పెరిగిందని, ఈ క్రమంలో సరిపడా నీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. నల్లాల్లో వచ్చే కొద్దిపాటి నీరు కూడా ఎప్పుడు వస్తాయో అర్థంకాక పనులు మానుకుని వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.


జలమండలి జీఎంకు
వినతిపత్రం అందజేస్తున్న నేతలు

'మాయమాటలతో ప్రజలను వంచించిన బీజేపీ'


బీజేపీ నయవంచన పేరుతో
ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

శ్రీనగర్‌కాలనీ: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి వంచించిందని, తెలంగాణ ప్రజలను తీవ్రంగా మోసగించిందని యూత్ కాంగ్రెస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రెసిడెంట్ మనోజ్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ కుందన్‌యాదవ్ ఆరోపించారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్‌గూడతో పాటు పలు ప్రాంతాల్లో బీజేపీ తెలంగాణకు చేసిన ద్రోహాన్ని తెలుపుతూ నయవంచన (పదేండ్ల మోసం- పదేండ్ల విధ్వంసం) పేరుతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి బీజేపీ చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. బీజేపీ నమ్మి మరోసారి మోసపోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నేతలు ఫిరోజ్, లక్ష్మణ్, రిత్విక్, సుషాంత్, నాగ ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

కారాకారా పబ్ యజమానిపై కేసు నమోదు

బంజారాహిల్స్: నిబంధనలకు విరుద్ధంగా తెల్లవారుజాము 3 గంటల వరకు పోలీసుల కళ్లుగప్పి పబ్‌ను నడిపించిన దస్పల్లా హోటల్ కారాకారా పబ్ యజమాని శశాంక్, మేనేజర్ హరీష్‌లపై జూబ్లీహిల్స్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 188, 290, 21/76 సీపీ యాక్ట్ కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..బుధవారం రాత్రి 12 గంటలకు పబ్‌ను మూసివేయకుండా తెల్లవారుజామున 3 గంటల వరకు నడపడంతో ఇద్దరు విదేశీయులతో పాటు ముగ్గురు ఎన్ఆర్ఐలు ఈ పబ్‌లో పీకలదాకా మద్యం సేవించి బెంజ్‌కారులో దూసుకొస్తూ రోడ్డు ప్రమాదానికి కారకులయ్యారు. ఈ ఘటనలో ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతింది. వీరందరిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా తెల్లవారుజామున 3 గంటల వరకు పబ్‌లో మద్యం సేవించినట్లుగా చెప్పారు. దీంతో పోలీసులు పబ్ యజమాని, మేనేజర్‌ను అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌కే గిరిజనులు, ఆదివాసీల మద్దతు

పంజగుట్ట: ఆదివాసీ, బంజారా, ఏకలవ్య అందరూ ఐక్యమై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని నేనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్ పిలుపునిచ్చారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గిరిజన రిజర్వేషన్లు పెంపు, ప్రత్యేక ఎస్టీ కమిషన్, ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు, పోడుభూముల శాశ్వత పరిష్కారం ట్రైబల్ కార్పొరేషన్లు ఏర్పాటు గూర్చి 8 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎన్నో పోరాటాలు చేశామన్నారు. అయినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ విజయ్, దేవర విజయ, రమేష్, స్టీఫెన్, బలుమూరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ కోరుకున్న సమానత్వం లేదు

ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి


సెమినార్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న లింబాద్రి, సీతారామారావు

బంజారాహిల్స్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో గురువారం 'అంబేడ్కర్ రాజ్యాంగ వాదం-భారత పాలన' అనే అంశంపై స్మారకోపన్యాసం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ రాజకీయాలను పరిపాలనా విభాగాలను వ్యవస్థలను, వనరులను సమానంగా అందరికీ పంచాలని అంబేడ్కర్ కోరుకున్నారని, ఆ సంపద కొందరి వద్దే కేంద్రీకృతం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.సీతారామారావు మాట్లాడుతూ... విశ్వవిద్యాలయంలో 25 అడుగుల ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరిస్తామన్నారు. దేశంలో ప్రభుత్వ పరిపాలన శాస్త్రం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతర్జాతీయ సదస్సును మే 17, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇందుకు సబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందించారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన 'ఆకాశ్' విద్యార్థులు



హిమాయత్‌నగర్: జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మెయిన్-2024 పరీక్షలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ఆకాష్ ఎడ్యుకేషనల్ సంస్థ విద్యార్థులు వరుసగా ఆల్ ఇండియా 15, 19 ర్యాంక్‌లు సాధించి తెలంగాణ స్టేట్ టాపర్స్‌గా నిలవడం పట్ల ఆకాష్ చీఫ్ అకడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ మిశ్రా ఆనందం వ్యక్తం చేశారు. గురువారం జేఈఈ ఫలితాలు వెల్లడించిన సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిషి శేఖర్ శుక్లా, మురికినాటి సాయి దివ్య తేజ రెడ్డి, ఇద్దరూ వంద పర్సంటైల్‌ను సాధించడం ద్వారా అకడమిక్ ఎక్సలెన్స్ వార్షిక పరీక్షలలో అగ్రస్థానాల్లో నిలిచారాన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు.

Affidavit

నీలం మధుపై 14 కేసులు



జోగిపేట (అందోల్): మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు 1998లో ముత్తంగి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి వరకు చదివినట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేర 8.15 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, 14 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. స్థిర ఆస్తులు విలువ(భూములు, భవనాలు) రూ.4,51,07,500, వివిధ బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు(లోన్లు) 1,42,87,555 కాగా, ఇందులో ఆయన సతీమణి కవిత పేరుతో ఉన్న అప్పులు రూ.98,976గా చూపించారు.

రఘురాంరెడ్డి ఆస్తులు రూ.58.27 కోట్లు



ఖమ్మం మయూరి సెంటర్: ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి తన ఆస్తులను రూ.58,27,70,537గా అఫిడవిట్‌లో వెల్లడించారు. ఇందులో తన పేరిట రూ.28,16,17,745 చరాస్తులు, రూ.16,33,08,438 స్థిరాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. హిందూ అవిభాజ్య కుటుంబ ఆస్తులు రూ.13,78,44,354 ఉన్నట్లు వెల్లడించారు. ఇందులో చరాస్తులు రూ.2,91,60,354గా, స్థిరాస్తులు రూ.10,86,84,000గా పొందుపర్చారు.

సమష్టి కృషితోనే పార్టీ గెలుపు

- జగ్గారెడ్డి, కోదండరెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఓయూ నేత మానవతారాయ్



సుధారాణిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న జగ్గారెడ్డి. చిత్రంలో కోదండరెడ్డి తదితరులు

సాక్షి, హైదరాబాద్: సమష్టి కృషితోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, చేరికల కమిటీ చైర్మన్ కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం గాంధీభవన్‌లో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, ఉస్మానియా వర్సిటీ జేఏసీ నేత మానవతారాయ్‌తో పాటు యువనేతలు కాట ప్రదీప్‌గౌడ్, మెదక్ బాలకృష్ణ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలోకి అందరూ ఆహ్వానితులే అని, ఎవరు వచ్చినా చేర్చుకోవాలని ఏఐసీసీ ఆదేశించిందని తెలిపారు. ఇటీవల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి నష్టం చేసినవాళ్లు అయినా పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. బీఆర్‌ఎస్ నుంచి ఎవరు వచ్చినా చేర్చుకోవాలనే ఆదేశాలు ఉన్నాయన్నారు. పార్టీలో చేరే వాళ్లంతా డిక్లరేషన్ ఇవ్వాలని, జవాబుదారీగా చేరికలు ఉండాలని అన్నారు. చేరికల కమిటీ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కి పార్టీకి నిర్దిష్ట సిద్ధాంతం, నియమాలు ఉన్నాయని, కానీ ప్రాంతీయ పార్టీలకు అవకాశవాదమే ఎజెండా అని అన్నారు.

కాంగ్రెస్‌లోకి జై గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు



సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన రామారావుగౌడ్

సాక్షి, హైదరాబాద్: ఓయూ జేఏసీ నేత, జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సభలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం రామారావు గౌడ్ మాట్లాడుతూ...రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని చెప్పారు. తన చేరికకు సహకరించిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, కపిలవాయి దిలీప్ కుమార్, మాదు సత్యం గౌడ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి: మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దున ఉన్న జహీరాబాద్ ఎంపీ సెగ్మెంట్ ఈసారి పోరు ఆసక్తికరంగా మారింది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు బీఆర్‌ఎస్ అన్ని ప్రయత్నాలు చేస్తుండగా, ఎలాగైనా పాగా వేసేందుకు కాంగ్రెస్, బీజేపీలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. మూడు పార్టీల మధ్య కొనసాగుతున్న ఆసక్తికరమైన పోరులో విజయం ఎవరిని వరిస్తుందనే అంశంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో ఈ సెగ్మెంట్ కొత్తగా ఏర్పడింది. 2009లో ఈ నియోజకవర్గానికి తొలిసారిగా ఎన్నికలు జరిగాయి. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లను ఇందులో కలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు మూడు పర్యాయాలు ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ ఒకసారి, రెండుసార్లు వరుసగా బీఆర్‌ఎస్ గెలిచింది.



జహీరాబాద్ ఎంపీ సెగ్మెంట్‌లో త్రిముఖ పోరు

బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్

బీఆర్‌ఎస్ నుంచి ఉద్యమకారుడు గాలి అనిల్‌కుమార్

జహీరోబాద్ ఎవరు?

బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీలో చేరి..

బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ బీబీ.పాటిల్ బరిలో ఉన్నారు. బీఆర్‌ఎస్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచిన పాటిల్ ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్ది రోజుల ముందే ఆ పార్టీని వీడి బీజేపీలో చేరి ఎంపీ టికెట్ దక్కించుకున్నారు. అయితే పదేళ్లు ఎంపీగా పనిచేసినా, పాటిల్ నియోజకవర్గ అభివృద్ధిపై తనదైన ముద్ర వేసుకోలేకపోయారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రధాని మోదీ చరిష్మా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గ పరిధిలో ఒక్క కామారెడ్డి అసెంబ్లీ స్థానంలో మాత్రమే బీజేపీ విజయం సాధించింది. మిగిలిన చోట్ల చెప్పుకోదగిన ఓట్లు రాబట్టలేకపోయింది. జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్‌లలో కమలం పార్టీ అత్తెసరు ఓట్లతో సరిపెట్టుకుంది.



బీఆర్‌ఎస్ నుంచి ఉద్యమకారుడు

బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుడు గాలి అనిల్‌కుమార్‌ను బరిలో దింపింది. గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మెదక్ నుంచి పోటీ చేసిన అనిల్‌కుమార్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్‌ఎస్‌లో చేరారు. కేంద్రంలో బీజేపీ సర్కారు వైఫల్యాలు, హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్న అనిల్‌కుమార్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో మున్నూరుకాపు సామాజికవర్గ ఓటర్లు అధికంగా ఉండటం ఆయనకు కలిసొచ్చే అంశం కాగా, ప్రధాన పార్టీల ప్రత్యర్థులు షెట్కార్, పాటిల్‌లు లింగాయత్ సామాజికవర్గానికి చెందినవారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్, బాన్సువాడ స్థానాలను గులాబీ పార్టీ గెలుచుకుంది.

ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసి ఎంపీగా..

కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే టికెట్‌ను త్యాగం చేసిన ఆయనకు ఆ పార్టీ అధినాయకత్వం ఎంపీ టికెట్‌ను కట్టబెట్టింది. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో అందోల్, నారాయణఖేడ్, ఎల్లారెడ్డి, జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్లను ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇదే ఊపు కూడా ఈ లోక్‌సభ ఎన్నికల్లో కొనసాగుతుందనే దీమాతో షెట్కార్ ఉన్నారు.



బీబీ పాటిల్
బీజేపీ



గాలి అనిల్‌కుమార్
బీఆర్‌ఎస్



సురేష్ షెట్కార్
కాంగ్రెస్

ప్రభావితం చేసే అంశాలు..

- జాతీయ పెట్టుబడులు, ఉత్పాదక మండలి (నిమ్జ్)లో భూములు కోల్పోయిన రైతులకు పరిహార పంపిణీ అంశం ఈ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలున్నాయి. జహీరాబాద్ అసెంబ్లీ పరిధిలోని న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో మొత్తం 12,635 ఎకరాల భూమిని సేకరిస్తోంది. భూములు కోల్పోయిన రైతులకు నామమాత్రంగా పరిహారం పంపిణీ చేశారు.
- మైనార్టీలు, లింగాయత్‌లు, మున్నూరు కాపు సామాజికవర్గాలకు చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించడంలో వీరు కీలకం. ఎస్సీ, ఎస్టీ ఓటర్లు కూడా అధికంగా ఉన్నారు. దీంతో ఆయా సామాజికవర్గాల ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.
- బోధన్–బీదర్ రైల్వేలైను పెండింగ్ ఉంది. షెట్కార్ ఎంపీగా ఉన్నప్పుడు సర్వే జరిగింది. అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. ఎన్నికల వేళ ఈ అంశం ఇప్పుడు తెరపైకి వస్తోంది.

అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓటర్ల వివరాలు...

అసెంబ్లీ స్థానం	పురుషులు	స్త్రీలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
నారాయణఖేడ్	1,18,410	1,17,958	9	2,36,377
ఆందోల్ (ఎస్సీ)	1,22,296	1,27,785	5	2,50,086
జహీరాబాద్ (ఎస్సీ)	1,37,054	1,37,140	2	2,74,196
జుక్కల్ (ఎస్సీ)	99,230	1,02,991	9	2,02,230
ఎల్లారెడ్డి	1,06,550	1,15,708	2	2,22,260
కామారెడ్డి	1,21,980	1,31,882	19	2,53,881
బాన్సువాడ	93,368	1,02,631	13	1,96,012
మొత్తం	7,98,888	8,36,095	59	16,35,042

2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఇలా..

బీబీ పాటిల్ (టీఆర్‌ఎస్)
4,34,244 (41.58 శాతం)

మదన్‌మోహన్‌రావు (కాంగ్రెస్)
4,28,015 (40.98 శాతం)

బాణాల లక్ష్మారెడ్డి (బీజేపీ)
1,38,947 (13.30 శాతం)

వీల్‌చైర్‌లో నామినేషన్‌కు..



మాజీ మంత్రి బాబూమోహన్ వరంగల్ పార్లమెంట్ స్థానానికి గురువారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన కారు దిగి వీల్‌చైర్‌లో కూర్చుని కలెక్టరేట్ లోపలికి వెళ్లడంతో అందరూ ఆశ్చర్యంగా చూశారు. దీనిపై ఆరా తీయగా తాను నడుం నొప్పితో బాధపడుతున్నానని, అందుకే వీల్‌చైర్‌లో వచ్చానని బాబూమోహన్ బదులిచ్చారు.

అవి కుటుంబ పార్టీలు

- కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌పై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ ధ్వజం
- ధర్మపురి అర్వింద్ నామినేషన్ కార్యక్రమానికి హాజరు



అర్వింద్‌ను గెలిపించాలని కోరుతున్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామీ

సుభాష్‌నగర్: కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అవినీతి కుటుంబ పార్టీలని, వాటిని నమ్ముకుంటే దేశం అభివృద్ధి చెందదని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ అన్నారు. గురువారం నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా పుష్కర్ సింగ్ హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభలో పుష్కర్ సింగ్ ధామీ మాట్లాడారు. దేశం చుట్టూ ఉన్న శత్రుదేశాలు మన వైపు కన్నెత్తి చూడకుండా ప్రధాని మోదీ భారత సైన్యాన్ని బలపర్చారని గుర్తుచేశారు పదేళ్ల క్రితం వరకు హిందువులు జైశ్రీరాం అనాలంటే భయపడేవారని, బీజేపీ పాలనలో అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపట్టిన తర్వాత ప్రతిఒక్కరూ రాముడిని స్మరించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇందూరు ఇంద్రపురి కావాలంటే కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, నిజామాబాద్‌లో ధర్మపురి అర్వింద్ గెలవాలని ఆకాంక్షించారు. సభలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్, ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పాల్గొన్నారు.

మతతత్వ శక్తులను ఓడించండి

- దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణాలర్పించింది
- కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి నామినేషన్ ర్యాలీలో మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రేణుక

ఖమ్మం మయూరిసెంటర్: మతతత్వ, ఫాసిస్ట్ శక్తులను ఓడించి దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రేణుకా చౌదరి పిలుపునిచ్చారు. ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ దాఖలు అనంతరం మీడియా పాయింట్ వద్ద మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ, దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని, సోనియా, రాహుల్ ప్రధాని పదవిని సైతం వదులుకున్నారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రఘురాంరెడ్డి కుటుంబం ప్రజలందరికీ తెలుసునని, జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్నాకే అధినాయకత్వం ఆయనను అభ్యర్థిగా ఎంపిక చేసిందని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం నేత పోతినేని మాట్లాడుతూ మతాన్ని అడ్డుపెట్టుకుని మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌ను ఓడించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నామని కూనంనేని వెల్లడించగా, భువనగిరి తప్ప మిగతా అన్ని స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఉంటుందని సీపీఎం నేత సుదర్శన్ తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి మాట్లాడుతూ తనది ఖమ్మం జిల్లానేనని.. ప్రజలు, ప్రభుత్వ అవసరాల కోసం ఏళ్ల క్రితమే తమ భూములు ఇచ్చామని చెప్పారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘురాంరెడ్డి, పక్కన తుమ్మల, పొంగులేటి, కూనంనేని, రేణుకా చౌదరి

40 ఏళ్లుగా నిజాయితీగా రాజకీయాలు

సికింద్రాబాద్ నుంచి గెలిపించండి.. ఎన్నికల ప్రచార సభలో కిషన్‌రెడ్డి

కవాడిగూడ (హైదరాబాద్): నాలుగు దశాబ్దాలుగా భారతీయ జనతాపార్టీలోనే కొనసాగుతూ ఎమ్మెల్యేగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు స్థానం అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎక్కడా భూకబ్జాలు, అక్రమాలకు పాల్పడలేదని స్పష్టం చేశారు. తనను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి సికింద్రాబాద్ స్థానం నుంచి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం కవాడిగూడ డివిజన్‌లోని సంకట విమోచన హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కొత్త బజార్, ఉన్నికోట బస్తీ, చిత్రాల నగర్, మసీద్‌లేన్ తదితర బస్తీలలో స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా.. అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తోందని విమర్శించారు.

తెలంగాణ సంక్షేమ బాధ్యత మోదీదే

- బండి సంజయ్ నామినేషన్ సభలో గుజరాత్ సీఎం భూపేంద్ర రజనీకాంత్ పటేల్
- సంజయ్ గెలుపు ఖాయమన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నాన్‌లోకల్, నేను లోకల్ : బండి

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: తెలంగాణ రాష్ట్ర సంక్షేమ బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోదీనే చూసుకుంటారనీ, మళ్లీ ఆయన పీఎం కావడం ఖాయమని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ పటేల్ స్పష్టం చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ నామినేషన్ సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో గుజరాత్ సీఎం భూపేంద్ర, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. భూపేంద్ర మాట్లాడుతూ కమలంపువ్వు గుర్తుకు ఓట్లు వేసి రాష్ట్రం నుంచి బీజేపీకి ఎక్కువ సీట్లు ఇవ్వాలని కోరారు. బీజేపీకొచ్చే 400 సీట్లలో కచ్చితంగా కరీంనగర్ నుంచి పోటీ చేస్తున్న సంజయ్ సీటు ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులను చూసిన తరువాత సంజయ్ ప్రచారం కూడా చేయాల్సిన అవసరం లేదన్నారు. సంజయ్ రాష్ట్రమంతా తిరిగి ఎన్నికల ప్రచారం చేయాలని కోరారు.

కేసీఆర్ అనే నాణేనికి ఆ పార్టీలు బొమ్మా, బొరుసు

'ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) కెప్టెన్ నరేంద్ర మోదీ అయితే.., కాంగ్రెస్ కనీసం కెప్టెన్ కూడా లేకుండా బరిలోకి దిగుతోందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కెప్టెన్ లేని జట్టును ఎవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు కేసీఆర్ అనే నాణేనికి బొమ్మ–బొరుసులాంటివని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ నాన్ లోకల్ అని.. తాను పక్కా లోకల్ అని చెప్పారు. 'కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు రూ.వందల కోట్లు ఉన్నోళ్లు. నాకు కోట్ల ఆస్తుల్లేవు.. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులు న్నోడిని.. గడీల వారసులు కావాల్నా? గరీబోళ్ల బిడ్డ బండి సంజయ్ కావాలో గుండెమీద చేయి వేసుకుని ఓటేయండి''అని ప్రజలకు పిలుపునిచ్చారు. ''బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్ నాన్‌లోకల్ అని, ఏ రోజైనా రైతుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పోరాడారా.. ఉద్యోగుల కోసం సీఎంకు లేఖ రాశారా? అధికారంలో ఉంటూ సాయమందించారా?..''అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి లోకలా? నాన్ లోకలా? అన్న విషయంలో కాంగ్రెస్ కేడర్‌లోనే గందరగోళం ఉందన్నారు.



నామినేషన్‌కు ముందు తల్లి నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న బండి సంజయ్

మళ్లీ మోసపోతే మనదే తప్పు

- మొన్న మోసం పార్ట్–1, ఇప్పుడు పార్ట్–2
- కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకుందాం
- 10 నుంచి 12 ఎంపీ సీట్లు వస్తే మళ్లీ కేసీఆర్ శాసిస్తారు
- కోనరావుపేట రోడ్‌షోలో కేటీఆర్



కోనరావుపేట రోడ్‌షోకు హాజరైన ప్రజలు. మాట్లాడుతున్న కేటీఆర్

సిరిసిల్ల: ఒక్కసారి మోసపోతే.. మోసం చేసిన వాడిది తప్పు, రెండోసారి మళ్లీ వారి చేతిలోనే మోసపోతే.. తప్పు మనదే అవుతుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు వ్యాఖ్యానించారు. 'ఢిల్లీలో మోదీ.. ఇక్కడ కేడీ.. ఇద్దరూ మోసగాళ్లు, వాళ్ల మాయలో పడొద్దు.. ఆలోచించండి' అని పిలుపునిచ్చారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మోసం పార్ట్–1 చూపిస్తే ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పార్ట్–2 చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలకేంద్రంలో గురువారం రాత్రి నిర్వహించిన రోడ్‌షోలో కేటీఆర్ మాట్లాడారు. రైతుబంధు లేదు, రుణమాఫీ కాలేదు, మహిళలకు రూ.2,500 ఇయ్యలే.. పెన్షన్లు రూ.4వేలకు పెంచలే.. ఇంట్లో ఇద్దరికీ పెన్షన్లు ఇయ్యలే.. కరెంట్ లేదు, నీళ్లకు గోస, కరెంట్ మోటార్లు కాలుడు.. ఇదంతా కాంగ్రెస్ పాలన తీరు.. అని విమర్శించారు.

భార్యాపిల్లలపై ఎందుకు ఒట్టేయడం లేదు

పార్లమెంట్ ఎన్నికలు కాగానే ఆగస్టులో రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి దేవుడిపై ఒట్టు పెడుతున్నాడని, అదే ఆయన భార్య, పిల్లల మీద ఎందుకు ఒట్టు పెట్టడం లేదని కేటీఆర్ నిలదీశారు. దేవుడు ఏమీ అనడని మళ్లీ మోసం చేయొచ్చని సీఎం చూస్తున్నాడని ఆరోపించారు. రైతుబంధు ఇయ్యనోడు, రూ.40 వేల కోట్లు మాఫీ చేస్తాడా ? అని ప్రశ్నించారు. రైతుబంధుకు రాంరాం.. అంటున్నారని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని మోసం చేశారని ఎద్దేవా చేశారు. జనవరి నెల ఆసరా పెన్షన్లను రేవంత్‌రెడ్డి ఎగ్గొట్టారని ఆరోపించారు.

కాంగ్రెస్ హామీలు అమలుకావాలంటే.. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలవాలి

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే.. వాళ్లకు భయం ఉండాలంటే.. బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవాలని కేటీఆర్ అన్నారు. 10 నుంచి 12 ఎంపీ సీట్లు వస్తే.. కేసీఆర్ మళ్లీ రాజకీయాలను శాసిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ బండి సంజయ్ ఒక్క గుడికి నిధులు తేలేదు.. బడికి నిధులు ఇవ్వలేదు.. దేవున్ని అడ్డం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. బండి సంజయ్.. అమిత్‌షా చెప్పులు మోసుడు తప్ప ఐదేళ్లలో ఏం చేయనోడికి మళ్లీ ఓట్లు ఎందుకు వేయాలని కేటీఆర్ నిలదీశారు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్‌ఎస్ అభ్యర్థి బి.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు

సిరిసిల్లలో ఒకే రోజు ఇద్దరు నేతకార్మికులు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రభుత్వ వైఖరే కారణమని ఆగ్రహించిన కేటీఆర్.. సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో ఆత్మహత్యకు పాల్పడిన నేతకార్మిక కుటుంబాలను గురువారం రాత్రి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50వేల చొప్పున సాయం అందించారు.

17 ఎంపీ సీట్లకు 893 నామినేషన్లు


- కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి 24
- నామినేషన్ల ఘట్టం సమాప్తం
- నేడు నామినేషన్ల పరిశీలన..

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సాధారణ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో నామినేషన్ల దాఖలుకు గడువు గురువారంతో ముగిసింది. ఈ నెల నుంచి 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, చివరి రోజు గురువారం నాటికి 17 లోక్‌సభ స్థానాల పరిధిలో మొత్తం 893 మంది అభ్యర్థులు 1488 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇక కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి 24 మంది అభ్యర్థులు మొత్తం 50 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. శుక్రవా రం నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు 29తో ముగియనుంది. మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణతో సహా దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో పోలైన ఓట్లను జూన్ 4న లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు.

అత్యధికంగా మల్కాజ్‌గిరిలో..

అత్యధికంగా మల్కాజ్ గిరి నియోజకవర్గం పరిధిలో 114 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ఆ తర్వాత చేవెళ్లలో 66 మంది, పెద్దపల్లిలో 63 మంది, భువనగిరిలో 61 మంది, సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చెరో 57 మంది, నల్లగొండలో 56 మంది, మెదక్‌లో 54 మంది, కరీంనగర్‌లో 53 మంది, వరంగల్‌లో 58 మంది, ఖమ్మంలో 45 మంది, మహబూబ్ నగర్‌లో 42 మంది, నిజామాబాద్‌లో 42 మంది జహీరాబాద్‌లో 40 మంది నాగర్ కర్నూల్‌లో 34 మంది, మహబూబాబాద్‌లో 30 మంది, ఆదిలాబాద్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు.





తొమ్మిదేళ్లయినా చెరగని సిరా గుర్తు!

ఓటేసినప్పుడు వేలిపై పెట్టే ఇంకు గుర్తు ఎన్ని రోజులుంటుంది? వారం. నెల. మహా అయితే రెండు మూడు నెలలు. కానీ కేరళకు చెందిన ఉష అనే ఓటరును మాత్రం తొమ్మిదేళ్లయినా సిరా గుర్తు వదలడం లేదు. ఆమెకు ఇదో పెద్ద తలనొప్పిగా కూడా మారింది!

షొరన్‌పూర్‌లోని గురువాయూరప్పన్ నగర్‌లో ఉండే 62 ఏళ్ల ఉష 2016లో ఓటేసింది. ఆ సందర్భంగా వేలిపై వేసిన ఇంకు గుర్తు 9 ఏళ్లయినా మాసిపోలేదు. అనేక రకాల సబ్బులు, ద్రావణాలతో కడిగినా లాభం లేకపోయింది. ఆ తర్వాతి స్థానిక ఎన్నికల్లో ఓటేయడానికి వెళ్తే వేలిపై గుర్తు చూసి 'నువ్విప్పటికే ఓటేశావు పొ'మ్మన్నారట ఎన్నికల అధికారులు! పోలింగ్ బూత్‌లోని ఏజెంట్లు అసలు విషయం చెప్పడంతో చివరికి ఓటేయడానికి అనుమతించారు. పోలింగ్ బూత్‌ల్లో ఎందుకీ గోల అని 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఉష ఓటే వేయలేదు! ఈసారీ అదే సమస్య ఎదురవుతుందేమోనని భయపడుతున్నారు. ప్రచారానికి వచ్చిన ఓ నాయకునికి విషయం చెప్పడంతో ఆయన ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిష్కరిస్తామని వాళ్లు హామీ ఇచ్చారట. ఎన్నికల సిరా గుర్తు ఇంతకాలం పాటు చెరగకుండా ఉన్న ఘటనలు ఎక్కడా లేవని వారు విస్తుపోతున్నారు! అయితే ఇలా జరిగేందుకు అవకాశం ఉందని చర్మ వ్యాధి నిపుణులు అంటున్నారు. ''సిరా చుక్క గోళ్ల కింద చేరితే మచ్చ అలాగే ఉండే చాన్సుంది. సమగ్ర వైద్య పరీక్షలు చేస్తే కారణం తెలుస్తుంది'' అని చెబుతున్నారు.

కాంగ్రెస్, బీజేపీ కూటమి హోరాహోరీ

14 లోక్‌సభ స్థానాలకు నేడే పోలింగ్ • వీటిలో 11 బీజేపీ సిట్టింగ్ స్థానాలే

• కన్నడిగుల తొలి ఓటెవరికో!

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కర్నాటకలో 14 లోక్‌సభ స్థానాలకు శుక్రవారం రెండో విడతలో పోలింగ్ జరగనుంది. 2019లో రాష్ట్రంలో బీజేపీ క్లీన్‌స్వీప్ చేయగా ఈసారి బీజేపీ-జేడీ(ఎస్) కూటమితో కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతోంది. జేడీ(ఎస్) పోటీ చేస్తున్న హసన్, మండ్య, కోలార్ స్థానాలకు రెండో విడతలోనే పోలింగ్ ముగియనుంది. ఆ పార్టీ 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో జట్టు కట్టడం విశేషం! ఈసారి పలు స్థానాల్లో పోటీ నువ్వా నేనా అన్నట్టుగా సాగుతోంది...


- సాక్షి, నేషనల్ డెస్క్

బెంగళూరు రూరల్

2019 లోక్‌సభ ఎన్నికల్లో కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిన ఏకైక స్థానమిది. ఈసారి కూడా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తమ్ముడు, సిట్టింగ్ ఎంపీ డీకే సురేశ్ పోటీలో ఉన్నారు. ఇక్కడ 2009లో జేడీ(ఎస్) నేత కుమారస్వామి గెలిచారు. కాంగ్రెస్ ఇక్కడ బలంగా ఉండటంతో దేవెగౌడ అల్లుడు, ప్రముఖ వైద్యుడు సి.ఎన్.మంజునాథను బీజేపీ బరిలో దింపింది. ఇద్దరూ బలమైన అభ్యర్థులు కావడంతో పోటీ రసవత్తరంగా మారింది. చారిత్రకంగా ఇక్కడ హస్తానిదే ఆధిపత్యం. ఆ పార్టీ ఏకంగా 13 సార్లు నెగ్గగా మూడు సార్లు జేడీ(ఎస్) గెలిచింది.

బెంగళూరు నార్త్

బీజేపీ నేత సదానంద గౌడ 2014 నుంచీ ఇక్కడ గెలుస్తున్నారు. ఈసారి మాత్రం కేంద్ర సహాయ మంత్రి శోభ కరంద్లాజె పోటీ చేస్తున్నారు. ప్రముఖ విద్యావేత్త, కాంగ్రెస్ నేత ఎంవీ రాజీవ్‌గౌడను ఆమె ఢీకొడుతున్నారు. గౌడ బెంగళూరు ఐఐఎం ప్రొఫెసర్. ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డ్ సభ్యుడు. ఈ స్థానం 1999 దాకా కాంగ్రెస్ కంచుకోట. 2004 నుంచీ బీజేపీ జైత్రయాత్రే సాగుతోంది. దీనికి ఈసారి ఎలాగైనా చెక్ పెట్టాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది.



కోలార్

ఒకప్పుడు కాంగ్రెస్‌కు బలమైన పట్టున్న కోలార్‌లో ఈసారి గట్టి పోటీ నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇక్కడ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేత ఎస్.మునిస్వామి 2.1 లక్షల మెజారిటీతో కాంగ్రెస్ నేత కె.హెచ్.మునియప్పపై నెగ్గారు. ఈసారి పొత్తులో భాగంగా జేడీ(ఎస్) అభ్యర్థి ఎం.మల్లేశ్‌బాబు పోటీ చేస్తున్నారు. అంతర్గత విభేదాలు కూడా ఇక్కడ కాంగ్రెస్‌కు చేటు చేసేలా ఉన్నాయి. ఇక్కడ ఆరుసార్లు గెలిచిన మునియప్ప ఇటీవలి అసెంబ్లీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. లోక్‌సభ టికెట్‌ను తన అల్లుడికి ఇప్పించుకునేందుకు ప్రయత్నించగా సొంత పార్టీ నేతలే మోకాలడ్డారు.

బెంగళూరు సౌత్

1996 నుంచి ఈ స్థానం బీజేపీకి కంచుకోట. బీజేపీ దివంగత నేత అనంతకుమార్ ఇక్కడినుంచి ఏకంగా 28 ఏళ్ల లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు! 2019 ఎన్నికల్లో యువ నేత తేజస్వి సూర్య బీజేపీ తరఫున 3.31 లక్షల ఓట్ల మెజారిటీతో నెగ్గారు. ఈసారీ ఆయనకే బీజేపీ టికెటిచ్చింది. కాంగ్రెస్ నుంచి రాష్ట్ర మంత్రి రామలింగారెడ్డి కుమార్తె సౌమ్యా రెడ్డి బరిలో ఉన్నారు. ఈసారీ విజయం తనదేనని తేజస్వి ధీమాగా ఉన్నా పోరు హోరాహోరీగా సాగవచ్చంటున్నారు.

మండ్య

వొక్కళిగ ఆధిపత్యమున్న స్థానమిది. గత ఎన్నికల్లో నటి సుమలత బీజేపీ మద్దతుతో 1.26 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మాజీ సీఎం కుమారస్వామి కుమారుడు నిఖిల్ కుమారస్వామిని ఓడించారు. ఈ స్థానం పొత్తులో భాగంగా ఈసారి జేడీ(ఎస్)కు వెళ్లింది. కుమారస్వామే బరిలో ఉన్నారు. సుమలత బీజేపీలో చేరడం ఆయనకు మరింత కలిసి రానుంది. కాంగ్రెస్ నుంచి వెంకటరమణ గౌడ (స్టార్ చంద్రు) బరిలో ఉన్నారు. 2009, 2014 ఎన్నికల్లో ఇక్కడి నుంచి జేడీ(ఎస్) విజయం సాధించడం కూడా కుమారస్వామికి కలిసొచ్చే అంశాల్లో ఒకటి.

సామాజిక వర్గాల ప్రభావం..

రెండో దశలో భాగంగా ఎన్నికలు నిర్వహించే 14 స్థానాలకు గాను మెజారిటీ చోట్ల వొక్కళిగ సామాజిక వర్గం ఓటర్లు కీలకంగా వ్యవహరించనున్నారు. వీరు బీజేపీ వైపు మొగ్గు చూపిస్తుంటారు. వీరితోపాటు ఎస్సీ, ఎస్టీ ఓట్లపైనా బీజేపీ దృష్టి సారించింది. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం ఓటర్లను ఆకర్షించడంపై కాంగ్రెస్ ప్రధానంగా దృష్టి పెట్టింది.

హసన్

మాజీ ప్రధాని దేవెగౌడ ఐదుసార్లు నెగ్గిన స్థానమిది. 2019లో మనవడు ప్రజ్వల్ రేవణ్ణను బరిలో దింపారు. బీజేపీ నేత ఎ.మంజుపై ఆయన 1.41 లక్షల ఓట్ల మెజారిటీతో నెగ్గారు. ఈసారి కూడా జేడీ(ఎస్) నుంచి ప్రజ్వలే బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి బలమైన నేతగా పేరున్న జి.పుట్టస్వామి గౌడ మనవడు శ్రేయస్ పటేల్ పోటీలో ఉన్నారు. ఒకప్పుడు దేవెగౌడ, పుట్టస్వామి పోటీకి వేదికైన హసన్ వారి మనవళ్ల పోరుకు కేంద్రంగా మారింది!

కరవు కోరలు

కర్ణాటకలోని అధిక ప్రాంతాలు ప్రస్తుతం చరిత్రలోనే అతి తీవ్రమైన కరువును చూస్తున్నాయి. దాదాపు అధిక శాతం పట్టణాలను కరువు ప్రాంతాలుగా ఇటీవలే ప్రభుత్వం ప్రకటించింది. ఫలితంగా నిత్యావసరాల ధరలు భగ్గుమంటున్నాయి. కరువు కోరల్లోనే జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఐదు గ్యారంటీలతో నెగ్గుకొచ్చిన కాంగ్రెస్‌కు.. లోక్‌సభ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఆ గ్యారంటీల ప్రభావం ఇప్పుడు అంతగా పనిచేయకపోవచ్చన్న అభిప్రాయం వినిపిస్తోంది.

నాలెడ్జ్ కేపిటల్. ఐటీ హబ్. దిగ్గజ శాస్త్ర సాంకేతిక సంస్థల నిలయం. కాస్మోపాలిటన్ సంస్కృతి. చెప్పుకుంటూ పోతే బెంగళూరు నగర ప్రత్యేకతలు అన్నీ ఇన్నీ కావు. కానీ ఎన్నికల విషయానికి వచ్చేసరికి మాత్రం ఈ లెక్కలన్నింటినీ పక్కన పెట్టేస్తున్నారు నగర ఓటర్లు. అన్నిచోట్లా ఉన్నట్టే కులం, మతం, పార్టీ విధేయతలకే ఓటేస్తున్నారు! బెంగళూరు నగర పరిధిలో 4 లోక్‌సభ సీట్లకూ శుక్రవారం రెండో విడతలో పోలింగ్ జరగనుంది. 2008లో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పటి నుంచీ ఆ స్థానాల్లో ఓటర్లు ఎప్పుడూ ఒకే పార్టీకో, అభ్యర్థికో పట్టం కడుతుండటం విశేషం...

- సాక్షి, నేషనల్ డెస్క్

బెంగళూరు పరిధిలోని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో గెలిచిన అభ్యర్థే గెలవడం, ఒకే పార్టీకి ఓటర్లు జై కొట్టడానికి నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తీరే కారణమనేది రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. నేతలు తమకు అనుకూలమైన కులాలు, మతాల ఓటర్లు ఒకే నియోజకవర్గంలోకి వచ్చేలా జాగ్రత్త పడటం వల్లే ఈ ట్రెండ్ కొనసాగుతోందనే వాదనలు బలంగా ఉన్నాయి. లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ధోరణి ప్రతిఫలిస్తోంది. 2008 నుంచి బెంగళూరులోని మొత్తం 28 అసెంబ్లీ స్థానాల్లో 57 శాతం సీట్లను సిట్టింగ్ ఎమ్మెల్యేలే గెలుస్తూ వస్తున్నారు. మరో 18 శాతం సీట్లను ఒకే ఎమ్మెల్యే లేదా పార్టీ కనీసం రెండుసార్లు గెలవడం విశేషం. ఆ లెక్కన చూస్తే నగరంలోని 75 శాతం స్థానాలు ఒకే అభ్యర్థికో, ఒకే పార్టీకో 'రిజర్వ్' అయిపోయాయన్నమాట! రాజకీయాల్లో తరచూ వినిపించే ఓటర్ల వ్యతిరేకత, సిట్టింగ్ ప్రజాప్రతినిధిపై అసంతృప్తి వంటివి బెంగళూరుకు వర్తించవు! నగర పరిధిలోని తొమ్మిది అసెంబ్లీ సీట్లలో బీజేపీ నుంచి, ఏడు స్థానాల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన అభ్యర్థులే మళ్లీ గెలిచారు. శివాజీనగర్‌లో 2008 నుంచి వరుసగా మూడుసార్లు కాంగ్రెస్ టికెట్‌పై ఎమ్మెల్యే అయిన రోషన్ బేగ్ 2019లో బీజేపీలోకి దూకారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి రిజ్వాన్ అర్షద్ చేతిలో ఆయన చిత్తుగా ఓడటం విశేషం! అర్షద్‌కు ఎమ్మెల్యేగా అది రెండో విజయం. చామరాజ్‌పేట్ నుంచి మూడుసార్లు గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే జమీర్ అహ్మద్ మాత్రం రెండుసార్లు జేడీ(ఎస్) టికెట్‌పైనా గెలిచారు.

బెంగళూరు సిటీ... రిజర్వ్‌డ్!

అదే పార్టీ, వారే అభ్యర్థులు

- పునర్విభజన నుంచీ ఇదే ట్రెండ్
- కాస్మోపాలిటన్ సిటీలో కులాధిపత్యం



వొక్కళిగలే కీలకం...

బెంగళూరులో ఇలా ఒకే పార్టీ, ఒకే అభ్యర్థి వరుసగా గెలుస్తున్న ట్రెండ్ వెనక పలు ఇతర కారణాలూ ఉన్నా కులమే కీలక ఫ్యాక్టర్‌గా నిలుస్తోంది. పార్టీ ఓటు బ్యాంకుతో పాటు పార్టీలు, నేతల మధ్య లోపాయకారీ అవగాహన, తటస్థ ఓటర్ల మొగ్గు కూడా ప్రభావం చూపుతున్నాయి.

- బెంగళూరులోని 28 అసెంబ్లీ స్థానాల్లో 4 ఎస్సీ రిజర్వుడు సీట్లు. వాటిని బీజేపీ, కాంగ్రెస్ చెరో రెండు చొప్పున తమ ఖాతాలో వేసుకుంటూ వస్తున్నాయి.
- బెంగళూరు పరిధిలోని 28 మంది ఎమ్మెల్యేల్లో 13 మంది వొక్కళిగ కులానికి చెందినవారే. మిగతా సీట్లలో కూడా వారి ప్రభావం గట్టిగా కనబడుతుండటం నగరంలో కులాలవారీ ఓటింగ్ కీలకంగా నిలుస్తోందనేందుకు తిరుగులేని నిదర్శనం.
- పునర్విభజన తర్వాత పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి బెంగళూరు నగర పరిధిలోని నియోజకవర్గాలకు ఓటర్ల వలస కూడా ఈ ధోరణికి మరింత దోహదపడుతోంది.
- వొక్కళిగ, ఎస్సీ రిజర్వ్‌డ్‌తో పాటు ముగ్గురు ముస్లిం, ఒక క్రిస్టియన్ అభ్యర్థులు శివాజీనగర్ శాంతినగర్, చామరాజ్‌పేట్, సర్వజ్ఞనగర్‌లో అసెంబ్లీ స్థానాల్లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు.
- రాజాజీనగర్, గాంధీనగర్, బసవనగుడి, చిక్పేట్ నియోజవర్గాల్లో ఎప్పుడూ బ్రాహ్మణ సామాజిక వర్గమే గెలుస్తోంది.
- ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో నగరంలో టికెట్ల కేటాయింపులోనూ వొక్కళిగల ఆధిపత్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. నాలుగు సీట్లలో మూడింటిని కాంగ్రెస్ ఆ సామాజికవర్గానికే కట్టబెట్టింది. బెంగళూరు నార్త్ నుంచి రాజీవ్ గౌడ, సౌత్ నుంచి సౌమ్యా రెడ్డి, రూరల్‌లో డీకే సురేశ్ బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి బెంగళూరు నార్త్ అభ్యర్థి శోభ కరంద్లాజె, రూరల్ నుంచి సీఎన్ మంజునాథ కూడా వొక్కళిగలే.
- బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో చాలావరకు మైనారిటీల ఆధిపత్యమే కావడంతో మన్సూర్ అలీకి కాంగ్రెస్ టికెటిచ్చింది.

లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే ధోరణి

- నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ బెంగళూరు పరిధిలోని స్థానాల్లో దాదాపు ఒకే పార్టీ, లేదా అభ్యర్థే గెలిచారు.
- బెంగళూరు రూరల్ 2013 ఉపఎన్నిక నుంచీ కాంగ్రెస్ కంచుకోటగా మారింది. పీసీసీ చీఫ్ డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్ ఇక్కడ హ్యాట్రిక్ కొట్టారు. నాలుగో విజయం కోసం మళ్లీ బరిలో దిగారు. ఆయనదీ వొక్కళిగ కులమే. ఇక్కడ బీజేపీ కూడా అదే సామాజిక వర్గానికి చెందిన దేవెగౌడ అల్లుడు సి.ఎన్.మంజునాథను బరిలో దింపింది.
- బెంగళూరు సెంట్రల్ బీజేపీ సిట్టింగ్ ఎంపీ పీసీ మోహన్ కూడా హ్యాట్రిక్ వీరుడే. ఈసారి కూడా ఆయనే బరిలో ఉన్నారు. కాంగ్రెస్ మాత్రం అభ్యర్థిని మార్చి మన్సూర్ అలీతో అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది.
- బెంగళూరు సౌత్ నుంచి బీజేపీ సిట్టింగ్ ఎంపీ తేజస్వీ సూర్య మళ్లీ పోటీలో ఉన్నారు. ఇక్కడ 1991 నుంచీ కాషాయ జెండానే ఎగురుతుండటం విశేషం! దాంతో ఈసారి రాష్ట్ర మంత్రి రామలింగారెడ్డి కుమార్తె సౌమ్యా రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపింది.
- బెంగళూరు నార్త్‌లో మాత్రం 2014 నుంచీ గెలుస్తున్న సదానంద గౌడను బీజేపీ ఈసారి పక్కనబెట్టింది. ఉడుపి-చిక్‌మగళూరు ఎంపీ, కేంద్ర మంత్రి శోభ కరంద్లాజెను బరిలో దింపింది. ఆమె కోస్తా వొక్కళిగ కాగా కాంగ్రెస్ అభ్యర్థి రాజీవ్ గౌడ స్థానిక వొక్కలిగ కావడం విశేషం.

బెంగళూరు నగర పరిధిలోని లోక్‌సభ స్థానాలు
బెంగళూరు నార్త్, బెంగళూరు రూరల్, బెంగళూరు సెంట్రల్, బెంగళూరు సౌత్

నోట్ 'గతం' శీర్షికన అందిస్తున్న లోక్‌సభ ఎన్నికల సిరీస్‌కు రెండో విడత పోలింగ్ కవరేజీ కారణంగా ఈ రోజు విరామం. ఆ సిరీస్ రేపటినుంచి యథావిధిగా కొనసాగుతుంది.

హస్తానికి అందని ద్రాక్షేనా!

మధ్యప్రదేశ్‌లో ఆరు సీట్లకు నేడే పోలింగ్

రెండు దశాబ్దాలుగా కాషాయ జెండానే • యువ అభ్యర్థులతో కాంగ్రెస్ ప్రయోగం



హిందీ బెల్టులో కీలక రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. 2009లో 12 స్థానాల్లో గెలిచిన హస్తం పార్టీ 2014లో 2 స్థానాలకు పడిపోయింది. 2019కి వచ్చేసరికి ఒకే సీటుకు పరిమితమైంది. మిగతా 28 చోట్లా కాషాయ జెండాయే ఎగిరింది! గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ దుమ్ము రేపింది. శుక్రవారం రెండో విడతలో రాష్ట్రంలో ఆరు కీలక స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇవన్నీ బీజేపీ కంచుకోటలే. ఇక్కడ బీజేపీని ఎదుర్కోలేక రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ అష్టకష్టాలు పడుతోంది. ఆ స్థానాల్లో బరిలో ఉన్న అభ్యర్థులు, వారి బలాబలాలపై ఫోకస్...

- సాక్షి, నేషనల్ డెస్క్

ఖజురహో... కాంగ్రెస్ సెల్ఫ్ గోల్

బలమైన బీజేపీని దీటుగా ఢీకొట్టాల్సిన వేళ హస్తం పార్టీ ఆదిలోనే 'చేయి' కాల్చుకుంది. పోలింగ్‌కు ముందే ఈ స్థానాన్ని చేజేతులా 'కమలం' పువ్వులో పెట్టి మరీ అందిస్తోంది. పొత్తులో భాగంగా ఖజురహోను సమాజ్‌వాదీ పార్టీకి కాంగ్రెస్ త్యాగం చేసింది. ఇక్కడ బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, సిట్టింగ్ ఎంపీ వీడీ శర్మపై అనామకుడైన మనోజ్ యాదవ్‌ను ఎస్పీ తొలుత అభ్యర్థిగా ప్రకటించింది. తర్వాత మాజీ ఎమ్మెల్యే మీరా దీపక్ యాదవ్‌కు సీటిచ్చింది. కానీ నామినేషన్ పత్రాల్లో సంతకం మర్చిపోవడంతో ఆమె అభ్యర్థిత్వాన్ని ఈసీ తిరస్కరించింది. దాంతో కంగుతిన్న కాంగ్రెస్, ఎస్పీ పెద్దగా సోదిలో లేని ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి ఆర్.బి.ప్రజాపతికి మద్దతివ్వాల్సి వస్తోంది. దీంతో ఇక్కడ విజయం బీజేపీకి నల్లేరుపై నడకే కానుంది. 2019లో 4.3 లక్షల పై చిలుకు మెజారిటీతో గెలిచిన శర్మ ఈసారి దాన్ని మరింత పెంచుకుంటారంటున్నారు. ''వీడీ శర్మ చూడ్డానికి సన్నగా కనిపించినా ఆయన నాయకత్వంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కొత్త రికార్డులు కొట్టింది'' అంటూ తాజాగా దామోహ్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ ఆకాశానికెత్తారు.

హోషంగాబాద్.. కుబేరుడితో సరస్వతీ పుత్రుడు ఢీ!

ఇక్కడ బీజేపీ సిట్టింగ్ ఎంపీ ఉదయ్ ప్రతాప్ సింగ్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మంత్రి అయ్యారు. దాంతో ఈసారి ఐదు మాస్టర్ డిగ్రీల వీరుడు, రైతు ఉద్యమకారుడు దర్శన్ సింగ్ చౌదరిని బీజేపీ బరిలో దింపింది. నెరిసిన గడ్డం, తెల్లటి తలపాగాతో సౌమ్యంగా కనిపించే ఈయన సరస్వతీ పుత్రుడు. ఫిలాసఫీ, ఇంగ్లిష్, చరిత్ర, ఆర్థిక శాస్త్రం, సోషియాలజీల్లో ఎంఏ చేశారు. నర్మదా లోయలో పలు రైతు ఉద్యమాలకు సారథ్యం వహించారు. బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడయ్యారు. లోక్‌సభ ఎన్నికలకు కొత్తే అయినా బాగా గుర్తింపున్న నాయకుడు. కాంగ్రెస్ అభ్యర్థి సంజయ్ శర్మ రాష్ట్రంలోనే అత్యంత సంపన్నుల్లో ఒకరు. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆయన ఆస్తి రూ.233 కోట్లు. హోషంగాబాద్ నియోజకవర్గ పరిధిలోని తెందుఖేడా అసెంబ్లీ స్థానం నుంచి రెండుసార్లు గెలిచారు. అయితే గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడారు.

తికంగఢ్... యమా టఫ్

2009లో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా మారినప్పటి నుంచీ ఇక్కడ కాషాయ జెండానే ఎగురుతోంది. ఇక్కడ బీజేపీ హ్యాట్రిక్ వీరుడు, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ఖటిక్ మళ్లీ బరిలో ఉన్నారు. గతంలో సాగర్ లోక్‌సభ స్థానంలోనూ నాలుగుసార్లు గెలిచిన రికార్డు ఆయనది. 2009లో తికంగఢ్ స్థానం ఏర్పడ్డప్పటి నుంచీ ఆయనే గెలుస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ ఇక్కడ ప్రతిసారీ అభ్యర్థులను మార్చినా ఫలితం మాత్రం శూన్యం. వీరేంద్ర అంతకంతకూ మెజారిటీ పెంచుకుంటూ పోతున్నారు. ఈసారి పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ అహిర్వార్ రూపంలో యువ నేతను కాంగ్రెస్ బరిలోకి దించింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో జతారా స్థానం నుంచి టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన తిరుగుబావుటా ఎగరేశారు. దాంతో ఇలా ఎంపీ టికెటిచ్చింది. బాహుబలి వంటి కేంద్ర మంత్రి వీరేంద్రపై పోటీకి నిలపడం పంకజ్‌ను బలిపశువును చేయడమేనని కాంగ్రెస్ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు!

దామోహ్.. లోధీ వర్సెస్ లోధీ

బడా నేతలెవరూ రేసులో లేకున్నా ఆసక్తి రేపుతున్న నియోజకవర్గమిది. బీజేపీ అభ్యర్థి రాహుల్ సింగ్ లోధీ, కాంగ్రెస్ అభ్యర్థి తర్బార్‌సింగ్ లోధీ ఇద్దరూ ఒకప్పుడు బీజేపీ ఫైర్ బ్రాండ్ ఉమా భారతి వీరవిధేయులే! పైగా బంధువులు కూడా. 2018 అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఇద్దరూ బీజేపీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. దామోహ్ నుంచి రాహుల్, బాందా నుంచి తర్బార్ ఎమ్మెల్యేలుగా గెలిచారు. 15 నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడంతో రాహుల్ మళ్లీ బీజేపీ పంచన చేరారు. ఈ నేపథ్యంలో వారిద్దరి మధ్య పోటీ హోరాహోరీగానే ఉండొచ్చనేది పరిశీలకుల అభిప్రాయం. ఇక్కడ రెండుసార్లు నెగ్గిన సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ గత డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రాష్ట్ర మంత్రి అయ్యారు.

సత్నా.. హోరాహోరీ

నాలుగుసార్లు ఎంపీగా గెలిచిన బీజేపీ బలశాలి గణేశ్ సింగ్‌పై యువ ఎమ్మెల్యే సిద్దార్థ్ కుశ్వాహను కాంగ్రెస్ బరిలో నిలిపింది. ఐదు నెలల క్రితమే సత్నా అసెంబ్లీ స్థానంలో గణేశ్ సింగ్‌ను కుశ్వాహ మట్టికరిపించడం విశేషం! దాంతో ఈసారి వారిద్దరి పోటీ ఉత్కంఠ రేపుతోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీకి షాకిచ్చిన చరిత్ర కుశ్వాహది. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బీజేపీ నేత శంకర్‌లాల్ తివారీని ఓడించి జెయింట్ కిల్లర్‌గా పేరొందారు.

రేవా.. కమలానికే మొగ్గు

బ్రాహ్మణ ఓట్లు ఎక్కువగా ఉన్న ఈ స్థానంలో ఇరు పార్టీలూ ఆ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులనే నిలబెడుతూ వస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీ జనార్దన్ మిశ్రాకే బీజేపీ మళ్లీ టికెటిచ్చింది. ఇక్కడ 2014లో 1.68 లక్షల ఓట్ల మెజారిటీతో నెగ్గిన మిశ్రా 2019లో దాన్ని 3.12 లక్షలకు పెంచుకున్నారు. ప్రతిసారీ అభ్యర్థులను మారుస్తున్న కాంగ్రెస్ ఈసారి మహిళకు టిక్కెట్ ఇచ్చింది. రేవా మేయర్ అభయ్ మిశ్రా భార్య నీలంను రంగంలోకి దించింది. అయితే ఈ ఎంపీ నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏడు బీజేపీ గుప్పిట్లోనే ఉన్నాయి. ఈసారీ ఆ పార్టీకే విజయావకాశాలు కనిపిస్తున్నాయి.

మంచి చేయడమే.. మాట తప్పకపోవడమే.. మన కల్చర్

పులివెందుల బహిరంగసభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



పులివెందుల కల్చర్.. కడప కల్చర్.. రాయలసీమ కల్చర్.. అంటూ మనపై వేలెత్తి చూపించే కార్యక్రమం నిత్యం జరుగుతోంది.

యస్.. మన కల్చర్ మంచి చేయటం..
మన కల్చర్ మంచి మనసు..
మన కల్చర్ మాట తప్పకపోవటం..
మన కల్చర్ బెదిరింపులకు లొంగకపోవడం..

అని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంచేశారు.



పులివెందుల సీఎస్ఐ చర్చి మైదానంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం

- తెలుగు నేలపై నమ్మకాన్ని అణువణువునా నింపింది పులివెందుల బిడ్డలే
- పులివెందులంటే ఓ నమ్మకం, అభివృద్ధి, సక్సెస్ స్టోరీ
- మీ బిడ్డను ఎదుర్కోలేక బాబు, దత్తపుత్రుడు, వదినమ్మ, ఎల్లోమీడియా ఏకమయ్యారు
- వారి కుట్రలో నా ఇద్దరు చెల్లెళ్లు కూడా భాగస్వాములయ్యారు
- వైఎస్సార్ శత్రువులతో చేతులు కలిపి మోకరిల్లిన వీళ్లా వైఎస్సార్ వారసులు?
- మహానేతకు వారసులు ఎవరనేది చెప్పాల్సిందే ప్రజలే
- పథకాలు, ప్రజలకు మంచి చేయడంలో మీ జగన్‌ను ఎవరూ కొట్టలేరు..

నా ప్రాణానికి ప్రాణం.. నా పులివెందుల

పులివెందుల.. నా సొంత గడ్డ, నా ప్రాణానికి ప్రాణం.. నన్ను నిరంతరం ప్రేమిస్తూ ప్రతి కష్టంలోనూ నా వెంట నిలిచే పులివెందుల అన్నదమ్ములకు, అక్క చెల్లెమ్మలకు, అవ్వాతాతలకు, ప్రతి స్నేహితుడికీ మీ బిడ్డ జగన్ చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాడు. పులివెందుల అభివృద్ధికి మూలం వైఎస్సార్.

వైఎస్సార్ జిల్లా పులివెందుల అసెంబ్లీ స్థానానికి గురువారం పులివెందుల అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు సందర్భంగా సీఎస్ఐ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ఆ వివరాలివీ..

ఒక నమ్మకం.. ధైర్యం.. అభివృద్ధి.. సక్సెస్ స్టోరీ

పులివెందుల అంటే నమ్మకం. పులివెందుల అంటే ధైర్యం. పులివెందుల అంటే అభివృద్ధి. పులివెందుల అంటే ఒక సక్సెస్ స్టోరీ. ఇది ఇక మీదట కూడా కొనసాగే విజయగాథ. కరువు ప్రాంతంగా ప్రయాణాన్ని ప్రారంభించి ఎక్కడో కృష్ణానది నీళ్లు ఈరోజు మన పులివెందులలో కనిపిస్తూ అభివృద్ధి బాటలో పరిగెత్తుతోందంటే ఈ అభివృద్ధి, ఆ మార్పులకు మూలం నా తండ్రి, మనందరి ప్రియతమ నాయకుడు దివంగత వైఎస్సార్ అయితే ఆయన వేసిన రెండు అడుగులకు తోడు మీ జగన్ మరో రెండు అడుగులు ముందుకు వేసింది ఈ 58 నెలల కాలంలోనే అని సవినయంగా తెలియజేస్తున్నా. పులివెందులలో ఏముంది? అని ఒకప్పుడు అడిగిన పరిస్థితుల నుంచి పులివెందులలో ఏం లేదో చెప్పాలని అడిగే స్థాయికి మన పట్టణాన్ని, నియోజకవర్గాన్ని మార్చుకుంటూ అడుగులు వేశాం. రాబోయే రోజుల్లో కూడా వేస్తా.

నమ్మకాన్ని నింపింది పులివెందుల బిడ్డలే

ఒక్కటి గమనించండి. మనందరి పులివెందుల మనకే కాదు... రాష్ట్రానికి కూడా ఎంతో ఇచ్చింది. టీడీపీ మాఫియా నాలుగు దశాబ్దాల దుర్మార్గాలను ఎదిరించి నిలబడే ధైర్యాన్ని ప్రసాదించింది. మాట ఇస్తే మడమ తిప్పడన్న నమ్మకాన్ని, మోసం చేయడన్న విశ్వాసాన్ని తెలుగు నేలపై అణువణువునా నింపింది ఎవరంటే మీ పులివెందుల బిడ్డలే అని సగర్వంగా, సవినయంగా తెలియజేస్తున్నా. కాబట్టే ఆ చంద్రబాబుకు, ఈనాడుకు, ఆంధ్రజ్యోతికి, టీవీ, ఎల్లో మీడియాకు దశాబ్దాలుగా కోపంతో వచ్చే ఊతపదమేమిటి? పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ మనమీద వేలెత్తి చూపించే కార్యక్రమం చేస్తుంటారు. పులివెందులను తెలుగు సీమ అభిమానించింది. నమ్మింది, కలిసి నడిచింది. పులివెందుల, కడప, రాయలసీమ మంచితనం, మాటపై నిలబడే గుండె ధైర్యం రాష్ట్రంలో ప్రతి ఒక్క గ్రామానికీ అర్థమైంది కాబట్టే ఓ వైఎస్సార్, ఓ జగన్‌ను మారుమూల ప్రాంతాల్లో కూడా అభిమానించే కోట్ల మంది ఈరోజు కనిపిస్తున్నారు.

కొత్తగా వైఎస్సార్ వారసులం అంటూ..

వైఎస్సార్, జగన్‌లపై లేనిపోని ముద్రలు వేసి దెబ్బ తీయటానికి చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, దత్తపుత్రుడు, ఓ వదినమ్మ ఎంత దుర్మార్గంగా ప్రయత్నిస్తున్నారో మీరే చూస్తున్నారు. వీరి కుట్రలను మీరంతా చూస్తున్నారు. వీరికి తోడు, వారి కుట్రలో భాగంగా ఈ మధ్య కొత్తగా వైఎస్సార్ వారసులం అంటూ మీ ముందుకు వస్తున్నారు. నేను ఈరోజు మీ అందరి సమక్షంలో అడుగుతున్నా. ఆ మహానేతకు వారసులు ఎవరో చెప్పాల్సింది ప్రజలు, వైఎస్సార్‌ను ప్రేమించేవారు కాదా? ఒక్క విషయం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి. ఆ దివంగత మహానేత, నాన్నగారి మీద కక్షపూరితంగా, కుట్రపూరితంగా, ఆయన చనిపోయిన తర్వాత కూడా కేసులు పెట్టింది ఎవరు? ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు? ఆయన పేరును చివరకు సీబీఐ చార్జిషీట్‌లో కూడా పెట్టింది ఎవరు? ఒక వైఎస్సార్ లెగసీని లేకుండా చేయాలని చూస్తున్నది ఎవరు? వైఎస్సార్ కుటుంబాన్ని పూర్తిగా అణగదొక్కాలని, వారు లేకుండా చూడా లని కుట్రలు పన్నింది ఎవరు? ఇవన్నీ పులివెందుల ప్రజలకు, వైఎస్సార్ జిల్లా ప్రజలకు తెలుసు. తెలుగు నేల మీద ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుసు.

కుట్రలో భాగస్వాములు వారసులా?

వైఎస్సార్ మీద కుట్రలు, కుతంత్రాలు చేసిన ఆయన శత్రువుల ఇళ్లకు పసుపు చీర కట్టుకుని వెళ్లి, వారికి మోకరిల్లి, వారి స్క్రిప్టులను మక్కీకి మక్కీ చదివి వినిపిస్తూ, వారి కుట్రల్లో భాగమవుతున్న వీళ్లా వైఎస్సార్ వారసులు? వైఎస్సార్ కీర్తి ప్రతిష్టలను, ఏకంగా ఆయన పేరునే ప్రజల మనసు నుంచి చెరిపివేయాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే ఉండకూడదని, వైఎస్సార్ విగ్రహాలు ఏ గ్రామంలోనూ ఉండకూడదని, ఆ విగ్రహాలన్నింటినీ ముక్కలు చెక్కలు చేస్తామని బహిరంగంగానే చెబుతున్న వారితో చేతులు కలిపిన వీరా వైఎస్సార్ వారసులు? ఇలాంటి వారికి ఓటు వేస్తే వైఎస్సార్ లెగసీకి ఓటు వేసినట్లా? లేక వైఎస్సార్ పేరు కనపడకుండా చేసే కుట్రలకు ఓటు వేసినట్టా? రాజకీయాలు ఏ స్థాయికి దిగజారిపోయాయో గమనించమని కోరుతున్నా.

వారి వెనుక ఎవరున్నారో కనిపిస్తూనే ఉంది

ఒక చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, దత్తపుత్రుడు, బీజేపీ, కాంగ్రెస్.. వీళ్లందరూ సరిపోరు అన్నట్టుగా నా ఇద్దరి చెల్లెమ్మలతో కూడా కుట్ర రాజకీయాలు చేస్తున్నారు. మీ బిడ్డ ఒక్కడి మీద ఇంత మంది కలిసి ఏకమవుతున్నారు. రాజకీయాలు ఏ స్థాయికి పతనమైపోయాయో గమనించమని కోరుతున్నా. ఇక మా చిన్నాన్న గారి విషయానికే వద్దాం. మా వివేకం చిన్నాన్నను ఎవరు చంపారో, ఎవరు చంపించారో ఆయనకు, ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలందరికీ కూడా తెలుసు ఏం జరిగింది అన్నది. బురద జల్లేందుకు ఇద్దరు చెల్లెమ్మలను ఎవరు పంపించారో, వారి వెనుక ఎవరు ఉన్నారో కూడా మీ అందరికి కనిపిస్తూనే ఉంది. ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే.. వివేకం చిన్నాన్నను అతి దారుణంగా చంపి.. ఔను నేనే చంపానని అతి హేయంగా, బహిరంగంగా చెప్పుకుంటూ తిరుగుతున్న ఆ హంతకుడికి మద్దతు ఇస్తున్నది ఎవరో మీరే చూస్తున్నారు కదా!

చిన్నాన్నను ఎమ్మెల్సీగా ఓడించిన వారితోనే..

నాడు చిన్నాన్నను అన్యాయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించిన వారితో, సంఖ్యాబలం లేకపోయినా కూడా ప్రలోభాలు, అధికార బలంతో ఓడించిన వారితో ఈరోజు చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారంటే దానికి అర్థమేమిటి? చిన్నాన్నకు రెండో భార్య ఉన్న మాట వాస్తవమా? కాదా? ఆ రెండో భార్యతో తనకు సంతానం ఉన్న మాట వాస్తవం అవునా? కాదా? ఆనాడు ఎవరు ఫోన్ చేస్తే అవినాష్ అక్కడికి వెళ్లాడు? అవినాష్ పలు ఇంటర్వ్యూలు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో అడిగిన ప్రశ్నలు సహేతుకమే కదా! ఎవరైనా అవినాష్ వైపు మాట్లాడితే చాలు వెంటనే వారిపై కూడా అడ్డగోలు ఆరోపణలతో కుట్ర రాజకీయాలు చేయడం ధర్మమేనా? చిన్నాన్నను ఓడించిన వారిని గెలిపించాలని తిరగడం కంటే దిగజారుడు రాజకీయాలు ఎక్కడైనా ఉంటాయా?

మన పాలనలో మనసు, మానవత్వం..

ఈరోజు పులివెందులలోగానీ, కడపలోగానీ మొత్తం తెలుగు నేలమీద గానీ ఒక జలయజ్ఞం, ఉచిత విద్యుత్, 108, 104 సేవలు, ఆరోగ్యశ్రీ.. వీటన్నింటితోపాటు మీ జగన్ తెచ్చిన అమ్మ ఒడి, ఇంగ్లీషు మీడియం, నాడు–నేడు, చేయూత, వైఎస్సార్ ఆసరా, 31 లక్షల ఇళ్ల పట్టాలు, 22 లక్షల గృహ నిర్మాణాలు, విస్తరించిన ఆరోగ్యశ్రీ,, ఆరోగ్య ఆసరా, ఆరోగ్య సురక్ష, విలేజ్ క్లినిక్, రైతు భరోసా, ఆర్బీకేలు, సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలు, డీబీటీతో బటన్ నొక్కి నేరుగా రూ.2.70 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ చేయడం.. ఇవన్నీ మన మనసు, మానవత్వాన్ని చూపే అంశాలు. ఇది నచ్చని పసుపు మూకలతో మన చెల్లెమ్మలు చేయి కలపడం కంటే దుర్మార్గమైన కార్యక్రమం మరొకటి ఏదైనా ఉంటుందా?

మంచి చేయడంలో మీ జగన్‌ను కొట్టలేరు!

జగన్‌ను పథకాలలో కొట్టలేరు. పాలనలో, పనితీరులో జగన్‌ను కొట్టలేరు. పల్లెకు మంచి చేయడంలో జగన్‌ను కొట్టలేరు. జగన్‌ను పిల్లలకు చేసినమంచిలో కొట్టలేరు. జగన్‌ను రైతులకు అందించిన రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాల్లో కొట్టలేరు. జగన్‌ను అక్కచెల్లెమ్మలకు చేసిన మంచిలో, మేలులో కొట్టలేరు. జగన్‌ను అవ్వాతాతల పట్ల చూపించిన అనురాగంలో కొట్టలేరు. వారి ఆత్మగౌరవం కాపాడటంలో కూడా జగన్‌ను కొట్టలేరు. జగన్‌ను డీబీటీలో అంటే బటన్లు నొక్కడంలో కొట్టలేరు. ఏ రంగాన్ని తీసుకున్నా జగన్ మంచి చేయలేదు అని వీళ్లు చెప్పలేరు. తమ 14 ఏళ్ల పాలనలో జగన్ కంటే మంచి చేశాం అని వాళ్లు చెప్పలేరు. అందుకే ఆలోచన చేయమని అడుగుతున్నా. మన బ్రాండ్ జగన్, మన బ్రాండ్ వైఎస్సార్, మన బ్రాండ్ కడప, మన బ్రాండ్ పులివెందులను కొట్టాలనుకుంటున్న వీరందరికీ ఓటు ద్వారా గుణపాఠం చెప్పడానికి మీరంతా సిద్ధమేనా?

నాన్న మరణం తర్వాత పట్టించుకున్నారా..?

నాన్నగారి మరణం తర్వాత పదేళ్ల పాటు ఏ ప్రభుత్వాలైనా, ఎవరైనా మన పులివెందులను పట్టించుకున్నారా? అని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయమని కోరుతున్నా. మళ్లీ పులివెందుల దశ మారింది ఎప్పుడంటే? మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే, ఈ 58 నెలల్లోనే కాదా? పులివెందులను, వైఎస్సార్ జిల్లాను ఇంకా అభివృద్ధి చేయాలి. వచ్చే ఐదేళ్లలో మీ అందరి అండతో, ఆ దేవుడి ఆశీస్సులతో మీ బిడ్డ ద్వారా మన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయి. పులివెందుల, కడప, రాయలసీమ, వైఎస్సార్, వైఎస్ జగన్.. ఇవన్నీ మనసున్న పేర్లు కాదా? ఈ పేర్లను చెరిపివేయాలనుకునే వారు ఎన్నటికీ మనకు, ఈ రాష్ట్రానికి కూడా వ్యతిరేకులేనని గమనించాలని కోరుతున్నా. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేయడం ద్వారా మరో ఐదేళ్ల మన పులివెందుల అభివృద్ధి ప్రయాణానికి, మీ జగన్ ప్రయాణానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నా. మీ బిడ్డకు చరిత్రలో కనీవినీ ఎరుగని మెజార్టీ ఇచ్చిన ఈ గడ్డను మరోసారి అలాంటి మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరుతున్నా. అవినాష్‌ను కూడా గొప్ప మెజార్టీతో దీవించాలని ప్రార్థిస్తున్నా.

మీ బిడ్డకు అధికారం.. పేదలకు మంచి చేసేందుకే

పులివెందుల ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు, మరీ ముఖ్యంగా నామీద ఆరోపణలు చేస్తున్న నా బంధువులకు ఒక్కటి చెప్పదల్చుకున్నా. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మమ్మల్ని పక్కన పెట్టాడంటున్న నా బంధువులకు తెలియజేస్తున్నా. ముఖ్యమంత్రిగా దేవుడు మీ బిడ్డకు అధికారం ఇచ్చింది డబ్బులు సంపాదించుకునేదాని కోసం కాదు. నా కుటుంబ సభ్యులను కోటీశ్వరులను చేసేందుకు కాదు. ఆ దేవుడు మీ బిడ్డకు ఈ ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది పేదలందరికీ మంచి చేసేందుకు. పేదలకు మేలు చేసేందుకే దేవుడు ఈ అధికారాన్ని మీ బిడ్డకు, మీ జగన్‌కు ఇచ్చాడు. మరొక్క విషయం కూడా చెబుతున్నా. వైఎస్ అవినాష్ ఏ తప్పూ చేయలేదని నేను బలంగా నమ్మాను కాబట్టే టికెట్ ఇచ్చా. అవినాష్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేని వీరంతా అవినాష్‌ను దూషించడం, అతడిని తెరమరుగు చేయాలనుకోవడం ఎంత దారుణమో ప్రతి ఒక్కరూ గమనించమని కోరుతున్నా. మా అందరి కన్నా అవినాష్ చాలా చిన్నోడు. అటువంటి పిల్లాడి జీవితం నాశనం చేయాలని ఇంత పెద్ద పెద్ద వాళ్లందరూ కూడా కుట్రల్లో భాగం అవుతున్నారంటే నిజంగా వీళ్లందరూ మనుషులేనా?

వైఎస్సార్‌సీపీలోకి వీరశివారెడ్డి



సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వీరశివారెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్/పుంగనూరు: వైఎస్సార్ జిల్లా పులివెందులలోని సీఎం వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయన్ని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. అనంతరం కార్యాలయ ఆవరణలో వీరశివారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వల్ల రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం లేదని చెప్పారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీలో గుర్తింపులేనందువల్ల పార్టీ మారినట్లు చెప్పారు. కాగా, మాజీ మంత్రి అమరనాథరెడ్డి సోదరుడు శ్రీనాథరెడ్డి, ఆయన సతీమణి అనీషారెడ్డి గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

- సాక్షి ప్రతినిధి, కడప

సీఎం జగన్ నామినేషన్ దాఖలు

పులివెందుల: ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల అసెంబ్లీ స్థానానికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం సీయస్ఐ చర్చి మైదానంలో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం 11.10 గంటలకు అంబకపల్లె రోడ్డు మినీ సెక్రటేరియట్‌లో ఉన్న ఆర్‌వో కార్యాలయానికి సీఎం రోడ్డు మార్గాన చేరుకున్నారు. 11.15 గంటలకు ముఖ్యమంత్రి జగన్ తన నామినేషన్ పత్రాలను ఆర్‌వో వెంకటేశులుకు అందజేశారు. ముఖ్యమంత్రి వెంట ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప ఉన్నారు. సీఎం జగన్ తరఫున పులివెందులలో వైఎస్ మనోహర్‌రెడ్డి గత సోమవారం ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన విషయం విదితమే. అనంతరం సీఎం జగన్ భాకరాపురంలోని స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కాసేపు గడిపారు. మధ్యాహ్నం 1.25 గంటల ప్రాంతంలో అక్కడి నుంచి కడప బయలుదేరి వెళ్లారు.

28 నుంచి సీఎం జగన్ ఎన్నికల ప్రచారం

- తాడిపత్రిలో ఉదయం నిర్వహించే సభతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం
- ప్రతి రోజూ మూడు నియోజకవర్గాల్లో బహిరంగ సభలు
- రేపు వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

28 నుంచి మే 1 వరకూ సీఎం జగన్ బహిరంగ సభలు ఇలా..

తేదీ	ఉదయం 10 గంటలు	మధ్యాహ్నం 12.30 గంటలు	మధ్యాహ్నం 3 గంటలు
28.04.2024	తాడిపత్రి	వెంకటగిరి	కందుకూరు
29.04.2024	చోడవరం	పి.గన్నవరం	పొన్నూరు
30.04.2024	కొండెపి	మైదుకూరు	పీలేరు
01.05.2024	బొబ్బిలి	పాయకరావుపేట	ఏలూరు

ముగిసిన నామినేషన్ల ఘట్టం

- 25 లోక్‌సభ స్థానాలకు 965 మంది.. 175 అసెంబ్లీ స్థానాలకు 5,460 మంది
- నేడు పరిశీలన.. ఉపసంహరణకు 29 వరకు గడువు

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

నాడంతా బొక్కుడే!



సాధారణ సేవలు విద్య, వైద్యం, నీటి సరఫరా, ఎస్సీ, ఎస్టీ తదితర సంక్షేమానికి ఈ ఐదేళ్లలో పెద్దపీట

బాబు ఐదేళ్ల కంటే వైఎస్ జగన్ హయాంలో రూ.1.58 లక్షల కోట్లు ఎక్కువ

సాధారణ సేవల వ్యయమూ బాబు కన్నా ఇప్పుడే రూ. 1.38 లక్షల కోట్లు ఎక్కువ

అప్పుడు, ఇప్పుడు దాదాపు ఒకే బడ్జెట్.. మరి అప్పుడు ఈ సంక్షేమం, అభివృద్ధి ఏమైంది?

అవ్వ

అయ్యా.. నా వయసు 63 ఏళ్లు.. పిల్లలు పట్టించుకోవట్లేదు.. సుగర్, బీపీ మందు బిళ్లలకు కూడా డబ్బుల్లేవు.. వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయించండి.. మీకు రుణపడి ఉంటాను.

జన్మభూమి కమిటీ సభ్యుడు

ఏమే ముసల్దానా.. నీకు పింఛన్ కావాల్సి వచ్చిందా.. నువ్వు మాకు ఓటు వేశావో లేదో తెలీదు.. అయినా ఇప్పుడు నేను ఖాళీగా లేను. రేపు పొద్దున ఒకసారి కనిపించు. అప్పుడు చూద్దాం.

అవ్వ: పొద్దుగాలే రమ్మన్నావుగా.. వచ్చానయ్యా.. పింఛన్ ఇప్పించండయ్యా..

జన్మభూమి కమిటీ సభ్యుడు: మనూళ్లో ఇప్పటికే 14 మందికి పింఛన్ వస్తోంది. ఇంతకు మించి ఇవ్వడానికి వీలు లేదు. ఈ 14 మందిలో ఎవరైనా చనిపోతే వారి స్థానంలో నీ పేరు రాయిస్తా. ఈ చెట్టు ఆకులన్నీ మా ఇంటి ముందే రాలుతున్నాయి. రోజూ పొద్దున, సాయంత్రం వచ్చి ఊడ్చు.

మహిళ

అన్నా.. ఇప్పటికే మీకు నాలుగు సార్లు అర్జీ ఇచ్చాను. ఈసారైనా ఇంటి స్థలం ఇచ్చేలా చూడండన్నా.

జన్మభూమి కమిటీ సభ్యుడు

ఏం గట్టిగా మాట్లాడుతున్నావు.. రూపాయి ఖర్చు కాకూడదు కానీ పనులు కావాలంట.. నీకు స్థలం వస్తే నాకేంటి లాభం? మీటింగ్‌లు, మా ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి.. ఓ పది వేల రూపాయలు సర్దు. నీ పని అయ్యేలా నేను మాట్లాడుతా.

రాష్ట్రంలో గత చంద్రబాబు పాలనలో ఏ ఒక్కరికీ అర్హత ప్రాతిపదికనసంక్షేమ పథకాలు అందలేదు. ప్రతి పనికీ లంచం. గట్టిగా అడిగితే వేధింపులు. అలాగని రాష్ట్రంలో చెప్పుకోదగిన అభివృద్ధి ఏమైనా జరిగిందా.. అంటే మచ్చుకు అయినా కనిపించదు. బాబు ఐదేళ్ల పాలనలో, ప్రస్తుతం వైఎస్ జగన్ పాలనలో బడ్జెట్ దాదాపు ఒకటే.అప్పుడు సంక్షేమమూ లేదు.. అభివృద్ధీ లేదు. ఇప్పుడు ఏక కాలంలో సంక్షేమాభివృద్ధి సాధ్యమైంది. ఇది ఎలా జరిగిందంటే ఒకటే సమాధానం.

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

అప్పడంతా దోచుకో.. పంచుకో.. సిద్ధాంతం. ఇప్పుడు నేరుగా ప్రజల ఖాతాల్లోకే డబ్బు జమ

- ఈ ఐదేళ్లలో భారీగా పెరిగిన సంక్షేమం, అభివృద్ధి పద్దు
- న్యాయ, పోలీసు, జైళ్లు, వికలాంగులు, వడ్డీలు, పెన్షన్ తదితర సాధారణ సేవల వ్యయం ఇప్పుడే ఎక్కువ
- ఆర్థిక సేవల వ్యయం కూడా వైఎస్ జగన్ హయాంలోనే రూ.40,508 వేల కోట్లు అధికం
- ఆర్థిక సేవలంటే వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఇరిగేషన్, ఇంధన, పరిశ్రమలు, రవాణా వ్యయం
- సీఎం జగన్ హయాంలో ఓ వైపు సంక్షేమం.. మరో వైపు అభివృద్ధికి పెద్ద పీట
- ఇంకో వైపు మూలధన వ్యయం బాబు ఐదేళ్లలో రూ.76,139 కోట్లు.. ఈ ఐదేళ్లలో రూ.87,634 కోట్లు
- అర్హులైన పేదలందరికీ ఐదేళ్లలో రూ.2.70 లక్షల కోట్లు నేరుగా బదిలీ
- మరో రూ.1.84 లక్షల కోట్లు నగదేతర బదిలీ ద్వారా పేదల సంక్షేమానికి వ్యయం
- మొత్తంగా డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.4.54 లక్షల కోట్ల వ్యయం
- అప్పుల వృద్ధిలో మాత్రమే బాబు ముందంజ

ఫ్యాషన్



పార్టీ వేర్ అనగానే ముందుగా మనకు ఫాస్ట్ ఫ్యాషన్ గుర్తుకు వస్తుంది. కానీ, వేసవి వేడికి భరించలేం అనే ఆలోచన వచ్చిన వెంటనే ఎక్కడలేని నీరసం వచ్చేస్తుంది. సస్టెయినబుల్ ఫ్యాబ్రిక్‌తో పార్టీవేర్‌ను రెడీ చేసుకుంటే.. మరీ సంప్రదాయ బద్ధంగా ఉంటాం అనుకునే నవతరపు ఆలోచనను దృష్టిలో పెట్టుకొని రెట్రో లుక్‌తో ఏ సీజన్‌కైనా స్టైలిష్ లుక్‌తో మెరిసిపోయేలా మల్ చందేరీ, పట్టు, ఫ్లోరల్ కాంబినేషన్స్‌తో చేసిన డిజైన్స్ ఇవి.

సీజనల్ స్టైల్







రెట్రో గులాబీ

చేనేతల నుంచి ఎంచుకున్న ప్లెయిన్ మల్ చందేరీ, పట్టుతో డిజైన్ చేసిన డ్రెస్సులు ఇవి. నవతరానికి పాత కాన్సెప్ట్స్‌లో ఉన్న అందాన్ని పరిచయం చేయాలనుకున్నాను. రెట్రో లుక్ వచ్చేలా లాంగ్ అండ్ పఫ్ స్లీవ్స్ డిజైన్ చేశాను. పువ్వులు, పక్షులలో జామెట్రికల్ లైన్స్ వచ్చేలా, తక్కువ ఎంబ్రాయిడరీతో వీటిని తీర్చిదిద్దాను. టీన్స్‌ని ఆకట్టుకునేలా బ్రైట్ కలర్స్‌ని ఎంచుకున్నాను. సమ్మర్‌కి ప్రత్యేక కలెక్షన్ తీసుకురావాలని చేసిన ప్రయత్నం ఇది.

– హేమంత్ సిరి,
ఫ్యాషన్ డిజైనర్, హైదరాబాద్







ఈ డిజైన్స్ అన్నీ రెట్రో కాన్సెప్ట్ నుండి ప్రేరణ పొంది తయారు చేసినవే. రెట్రో ఫ్యాషన్ అనేది ఒక మాయా టైమ్ మెషిన్ లాంటిది. గడిచిన కాలాన్ని జ్ఞాపకంగా మళ్లీ మళ్లీ కళ్లముందు నిలుపుతుంది. ఏ కాలంలోనైనా కాలాతీతమైన డిజైన్స్ కొన్ని ఉంటాయి. ఫ్లోరల్ డిజైన్స్ వందల కాలాల నుంచి తమ హంగును కొత్తగా చూపుతూనే ఉన్నాయి. ప్రకృతిలో గల గొప్పతనం అదే అని ప్రతిసారీ నిరూపిస్తూనే ఉంటాయి.

కారణాలు, సాకులు విజయానికి విరోధులు. లక్ష్యం ఉన్నవారు ఆకాశాన్ని, పాతాళాన్ని ఏకం చేసి అనుకున్నది సాధిస్తారు. 12వ ఏట కుడి చేతిని కోల్పోయిన పార్వతి గోపకుమార్ సివిల్స్ 2023లో 282వ ర్యాంక్ సాధించడానికి ఒంటి చేత్తో పోరాడింది. 'మీరు సంతోషంగా ఉంటేనే సరిగ్గా చదవగలరు' అంటున్న పార్వతి సమస్యలను జయించగల చిరునవ్వును సొంతం చేసుకుంది.

ఒంటి చేత్తో విజయం

విజేత



కృత్రిమ కుడిచేయి అమర్చుకున్న పార్వతి గోపకుమార్

పార్వతి గోపకుమార్ సంతోషంగా ఉంది. ఆమెకు కలెక్టర్ కావాలని ఉంది. సివిల్స్ 2023 ఫలితాలలో 282 ర్యాంక్ సాధించింది. కాని ఆ ర్యాంక్‌కు ఐ.ఎ.ఎస్. రాకపోవచ్చు. కాని దివ్యాంగ కోటాలో చూసినప్పుడు ఆమెది టాప్ ర్యాంక్. కనుక రావచ్చు.

'మాది అలెప్పి. బెంగళూరు నేషనల్ లా స్కూల్‌లో చదువుకున్నాను. ఆ సమయంలో అలెప్పి కలెక్టరేట్‌లో ఇంటర్న్‌షిప్ చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో నాటి కలెక్టర్ ఎస్.సుహాస్ పనిచేసే విధానం, కలెక్టర్ స్థానంలో ఉంటే ప్రజలకు చేయదగ్గ సేవ చూసి నాక్కూడా ఐ.ఎ.ఎస్. కావాలనిపించింది. ఆ విషయం తెలిశాక కలెక్టరేట్‌లో అందరూ నన్ను అందుకు కష్టపడమని ప్రోత్సహించారు. 2022లో మొదటిసారి సివిల్స్ రాసినప్పుడు ప్రిలిమ్స్ దాటలేకపోయాను. ఒక సంవత్సరం విరామం ఇచ్చి 2023లో రెండోసారి రాశాక ఈ ర్యాంక్ తెచ్చుకున్నాను' అని తెలిపింది పార్వతి. ఇప్పుడు ఆమె వయసు 26 సంవత్సరాలు.

7వ తరగతిలో ప్రమాదం

2010లో పార్వతి ఏడవ తరగతిలో ఉండగా కారు ప్రమాదంలో ఆమె కుడిచేయి మోచేతి వరకు కోల్పోవాల్సి వచ్చింది. ఆ వయసులో అలాంటి నష్టం ఎవరికైనా పెద్ద దెబ్బగా ఉంటుంది. అయితే తండ్రి గోపకుమార్, తల్లి శ్రీకళ ఇచ్చిన ధైర్యంతో వెంటనే ఎడమ చేత్తో రాయడం ప్రాక్టీసు చేసింది పార్వతి. ఆ తర్వాత మూడు నెలల్లో వచ్చిన పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్నేళ్లకు సిలికాన్, ప్లాస్టిక్‌లతో చేసిన కృత్రిమ హస్తాన్ని అమర్చుకుంది. 'నాకు దివ్యాంగులు అనే పదం నచ్చదు. అందులో ఏదో బుజ్జగింపు ఉంటుంది. వికలాంగులను వికలాంగులుగానే పిలుస్తూ సమాన గౌరవం ఇవ్వాలి. చేయి కోల్పోయాక నా జీవితమే మారిపోయింది. జనం వికలాంగులతో ఎంతో మొరటుగా వ్యవహరిస్తారు. నువ్వు బ్రా ఎలా వేసుకుంటావు, ప్యాడ్ ఎలా పెట్టుకుంటావు అని అడిగినవారు కూడా ఉన్నారు' అని చెబుతుంది పార్వతి.

మహిళా దివ్యాంగుల కోసం

ఐ.ఎ.ఎస్ అయ్యాక దివ్యాంగుల కోసం, ముఖ్యంగా మహిళా దివ్యాంగుల కోసం పని చేయాలనుకుంటోంది పార్వతి. 'ప్రేమలో పడి శారీరక వాంఛను వ్యక్తం చేసే దివ్యాంగుల సినిమాలు మీరెప్పుడైనా చూశారా? దివ్యాంగులకు ప్రేమ ఏమిటి అనే ధోరణి మనది. ఇక మహిళా దివ్యాంగులైతే పెళ్లి చేసుకుని భర్త ఎదుట ఆత్మన్యూనతతో ఉండేలా తయారు చేశారు. శారీరక లోపం శరీరానికి సంబంధించింది. మేము పొందాల్సిన ప్రేమ, గౌరవం, లైంగిక జీవితం పట్ల మాకు సమాన హక్కు ఉంది. కొందరు అబ్బాయిలు మమ్మల్ని ప్రేమించి ఉద్ధరిస్తున్నామనుకుంటారు. ఇందులో ఉద్ధరణ ఏమీ లేదు. మేము కూడా సమాన మనుషులమే. అందరిలాగే మేము కూడా' అంటోందామె.

బ్యూటిప్స్

మీకు తెలుసా!

కాఫీ మేలు చేస్తుంది!

తీవ్రమైన ఎండలకు చర్మం కమిలి నల్లబడిపోతుంది. నల్లబడిన చర్మం తిరిగి కాంతిమంతం కావాలంటే ఇంట్లోనే చేసుకోగలిగిన చిట్కాలు.



కాఫీ- హనీ ఫేస్ మాస్క్

మీది నార్మల్ స్కిన్ అయితే... ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడి(ఇన్‌స్టంట్ పౌడర్ కాదు, ఫిల్టర్‌లో వేసే కాఫీ పౌడర్)లో అంతే మోతాదు తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి వేళ్లతో వలయాకారంగా మర్దన చేసి ఇరవై నిమిషాల సేపు అలాగే ఉంచాలి. ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేయాలి.

కాఫీ - మిల్క్ ఫేస్ మాస్క్

మీది డ్రై స్కిన్ అయితే... టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల పాలు కలపాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రం చేయాలి.

కాఫీ- టర్మరిక్- యోగర్ట్ మాస్క్

మీ ముఖం మీద మొటిమలు ఉంటే ... టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో టీ స్పూన్ పసుపు, టేబుల్ స్పూన్ పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించాలి. ఇరవై నిమిషాల తర్వాత ఐదు నిమిషాల సేపు మెల్లగా వలయాకారంగా మర్దన చేసి ఆ తర్వాత వేడి నీటితో శుభ్రం చేయాలి.

కాఫీ - లెమన్ మాస్క్

మీది జిడ్డు చర్మం అయితే... టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి పదిహేను నిమిషాల సేపు అలాగే ఉంచాలి. ఆ తర్వాత చన్నీటితో శుభ్రం చేయాలి.

ఈ ప్యాక్‌లు ట్యాన్‌ను తగ్గించడంతోపాటు చర్మరంధ్రాలను శుభ్రం చేస్తాయి కాబట్టి ఈ ప్యాక్‌లు వేసిన తర్వాత ముఖానికి క్లెన్సింగ్ అవసరం ఉండదు.

వంటిల్లు

వడియాలే... కొంచెం కొత్తగా!

ఎప్పుడూ అవే వడియాలా? బోర్ అనే మాట రాకముందే మార్చేద్దాం. పుల్లపుల్లగా తమిళ కిల్లు వతాల్. మళయాల ఇడియాప్పం ఫ్రైయూమ్. కన్నడ అవలక్కి...అరలు సుందిగె. ఎండ పని పట్టి కొత్త మెనూ రాద్దాం.

కిల్లు వత్తల్



కావలసినవి: ఉప్పుడు బియ్యం - కేజీ; సగ్గుబియ్యం- 100 గ్రాములు; జీలకర్ర - టేబుల్ స్పూన్; ఇంగువ- అర టీ స్పూన్; నిమ్మకాయలు- 2 (పెద్దవి); పచ్చిమిర్చి - 6 (మెత్తగా గ్రైండ్ చేయాలి); ఉప్పు - 2 టీ స్పూన్‌లు లేదా రుచిని బట్టి;

తయారీ: ● బియ్యాన్ని శుభ్రంగా కడిగి నాలుగు గంటల సేపు నానబెట్టాలి. మిక్సీలో వేసి తగినంత నీటిని చేరుస్తూ మెత్తగా పిండి చేసుకోవాలి. ఆ పిండిని ఒక మందపాటి పాత్రలో పోయాలి. అందులో సగ్గు బియ్యం, ఇంగువ, పచ్చిమిర్చి పేస్టు, ఉప్పు వేసి, మూడు లీటర్ల నీటిని పోసి కలపాలి. ఆ పాత్రను స్టవ్ మీద పెట్టి బియ్యప్పిండి మిశ్రమం అడుగుకు అంటుకోకుండా గరిటెతో కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరగా అయిన తర్వాత స్టవ్ ఆపేసి పిండిలో జీలకర్ర వేసి కలిపి మూతపెట్టాలి. ఓ గంట సేపటికి పిండి వేడి తగ్గిపోతుంది. అప్పుడు మూత తీసి పిండిలో నిమ్మరసం వేసి గరిటెతో కలపాలి. ఇప్పుడు ఎండలో నూలు వస్త్రం లేదా పాలిథిన్ షీట్ పరిచి బియ్యప్పిండి మిశ్రమాన్ని చేత్తో వడియాల్లా పెట్టుకోవాలి. ఈ మిశ్రమం గరిటెతో వడియాలు పెట్టడానికి వీలుగా ఉండదు. చేత్తో తీసుకుని వేళ్లతో చిన్న నిమ్మకాయంత పిండిని వడియాల్లా వేయాలి. ఇవి ఒక రోజులోనే ఎండిపోతాయి. సాయంత్రం వలుచుకోవచ్చు. క్లాత్ మీద పెట్టినట్లయితే వెనుకవైపు నీటిని చల్లి వలవాలి. ఇది తమిళ వడియం.

అవలక్కి సుందిగె (పోహా వడియం)



కావలసినవి: అటుకులు - కేజీ; పచ్చిమిర్చి తరుగు - 50 గ్రాములు; ఉల్లిపాయ తరుగు - పావు కేజీ; ఉప్పు - 50 గ్రాములు; కొత్తిమీర తరుగు - 100 గ్రాములు; నీరు - 2 లీటర్లు; నూనె - వేయించడానికి తగినంత;

తయారీ: ● వెడల్పు పాత్రలో నీటిని తీసుకుని అందులో ఉప్పు వేసి కలపాలి. ఆ తర్వాత అటుకులు వేయాలి. అటుకులు మునిగేటట్లు ఒకసారి మెల్లగా చేత్తో అద్ది రెండు-మూడు నిమిషాల తర్వాత నీటిని వంపేసి అటుకులను జల్లెడ వంటి పాత్రలో వేసి అరగంట సేపు పక్కన ఉంచాలి. ● ఇప్పుడు అటుకులను ఒక పాత్రలో వేసి అందులో కొత్తిమీర, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి పొడవాటి గరిటెతో సున్నితంగా కలపాలి. ● నూలు వస్త్రాన్ని తడిపి ఎండలో పరిచి, అటుకుల మిశ్రమాన్ని చిన్న నిమ్మకాయంత తీసుకుని వలయాకారంగా వత్తి నూలు వస్త్రం మీద పెట్టాలి. ఇలాగే అటుకుల మిశ్రమం మొత్తాన్ని చేసుకోవాలి. వస్త్రం మీద పెట్టడం కుదరకపోతే వడియాలను నీడలో కూర్చుని వెడల్పాటి ప్లేట్‌లో అమర్చి ఆ ప్లేట్‌ని పెట్టుకోవచ్చు. పై కొలతలతో దాదాపు వంద వడియాలు చేయవచ్చు. ● ఈ వడియాలను రెండు లేదా మూడు రోజుల పాటు ఎండబెట్టాలి. ఒక వైపు ఎండిన తర్వాత వలిచి రెండవ వైపు కూడా ఎండబెట్టాలి. గాలి దూరని డబ్బాలో నిల్వ చేస్తే ఏడాది పాటు తాజాగా ఉంటాయి. ● బాణలిలో నూనె వేడి చేసి ఈ వడియాలను వేసి మీడియం మంట మీద రెండు వైపులా కాలనివ్వాలి. ఇవి బియ్యప్పిండి వడియాలు వేగినంత వేగంగా వేగవు. కొంత ఎక్కువ సమయం తీసుకుంటాయి.

ఇడియాప్పం ఫ్రైయూమ్స్



కావలసినవి: బియ్యప్పిండి- కేజీ; సగ్గుబియ్యం పిండి- పావు కేజీ; నీరు - 2 లీటర్లు; ఇంగువ - టీ స్పూన్; ఉప్పు - టేబుల్ స్పూన్ లేదా రుచిని బట్టి; నూనె - వేయించడానికి తగినంత.

తయారీ: ● బియ్యప్పిండి, సగ్గుబియ్యం పిండి రెడీమేడ్ కొనుక్కోవచ్చు లేదా సొంతంగా ఇంట్లోనే చేసుకోవచ్చు. బియ్యాన్ని కడిగి నూలు వస్త్రం మీద నీడలో ఆరబోయాలి. సగ్గుబియ్యాన్ని ఓ అరగంట సేపు ఎండలో పెట్టాలి. బియ్యం ఆరిన తర్వాత బియ్యం, సగ్గుబియ్యం రెండింటినీ కలిపి మిక్సీలో లేదా వేసి మెత్తగా పొడి చేయాలి లేదా మర పట్టించవచ్చు. ● ఇప్పుడు స్టవ్ మీద వెడల్పు బాణలి పెట్టి నీటిని పోసి వేడి చేయాలి. అందులో ఉప్పు, ఇంగువ వేయాలి. నీరు మరిగేటప్పుడు మంట తగ్గించి బియ్యం, సగ్గుబియ్యం పిండిని వేసి ఉండ కట్టకుండా గరిటెతో కలపాలి. నీరు ఆవిరై పోయి పిండి మిశ్రమం దగ్గరగా అయిన తర్వాత మంట ఆపేయాలి. మిశ్రమం పైన ఒక స్పూన్ నూనె వేసి పరిచినట్లు సర్ది మూత పెట్టాలి. మిశ్రమం వేడి తగ్గిన తర్వాత ఇడియాప్పం ఆకారంలో వత్తి ఎండబెట్టాలి.
● మురుకులు వత్తే గొట్టంలో పిండిని పెట్టి పాలిథిన్ షీట్ లేదా తడిపిన నూలు వస్త్రం మీద మురుకుల్లాగా వత్తాలి. పిండినంతటినీ ఇలాగే వత్తి రెండు రోజుల పాటు ఎండనివ్వాలి. ఒకరోజు ఎండిన తర్వాత సున్నితంగా ఒలిచి తిరగేసి రోజంతా ఎండనివ్వాలి. బాగా ఎండిన తర్వాత గాలి దూరని డబ్బాలో నిల్వ చేయాలి.
● వేయించేటప్పుడు బాణలిలో నూనె వేడి చేసి ఒక్కో ఇడియాప్పాన్ని వేస్తూ రెండు వైపులా దోరగా వేయించి తీయాలి.

అరలు సుందిగె



కావలసినవి: బొరుగులు - 10 కప్పులు; సగ్గుబియ్యం- అర కప్పు; బూడిద గుమ్మడికాయ ముక్కలు - కప్పు (చెక్కు, గింజలు తీసి ముక్కలు చేయాలి); పచ్చిమిర్చి - 4 (పేస్ట్ చేయాలి); కొత్తిమీర తరుగు - కప్పు; జీలకర్ర - అర టీ స్పూన్; ఇంగువ - అర టీ స్పూన్; ఉప్పు - టీ స్పూన్ లేదా రుచిని బట్టి; నూనె - వేయించడానికి తగినంత.

తయారీ:

- సగ్గుబియ్యాన్ని ఉడికించి అదనంగా ఉన్న నీటిని వడపోయాలి.
- వెడల్పుగా ఉన్న పళ్లేనికి నూనె రాసి సిద్ధంగా ఉంచాలి.
- వెడల్పాటి పాత్రలో సగ్గుబియ్యం, గుమ్మడికాయ ముక్కలు, పచ్చిమిర్చి పేస్టు, కొత్తిమీర, ఇంగువ, ఉప్పు వేసి కలపాలి.
- మరొక పాత్రలో బొరుగులు వేసి అవి మునిగేటట్లు నీటిని పోయాలి. వెంటనే బొరుగులను చేత్తో తీసి నీటిని పిండేసి సగ్గుబియ్యం, బూడిద గుమ్మడికాయ మిశ్రమం ఉన్న పాత్రలో వేసి (బొరుగులు ఎక్కువసేపు నానకూడదు) కలపాలి. వడియాల మిశ్రమం రెడీ.
- ఇప్పుడు కొద్దిగా మిశ్రమాన్ని చేతికి తీసుకుని వేళ్లతో వత్తి పాలిథిన్ షీట్ మీద అమర్చాలి. వడల్లా చేసుకోవచ్చు లేదా పిరమిడ్ ఆకారంలో వత్తుకుని ఎండలో పెట్టాలి. వీటిని మూడు రోజులపాటు ఎండబెట్టాలి. బాగా ఎండిన తర్వాత నిల్వ చేసుకుంటే ఆరు నెలల పాటు తాజాగా ఉంటాయి.
- బాణలిలో నూనె వేడి చేసి ఐదారు వడియాలను ఒకేసారి వేయించవచ్చు. వేయించేటప్పుడు లోపల కాలేటట్లు జాగ్రత్త తీసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత వడియాలను వేసి మంట మీడియంలో పెట్టి వడియాలను చిల్లుల గరిటెతో నూనెలోకి ముంచి కాలనివ్వాలి. దోరగా కాలిన తర్వాత తీసేయాలి. అరలు సుందిగె అంటే బొరుగుల వడియాలు. కన్నడంలో అరలు అంటే బొరుగులు.

● ఆర్ట్ అండ్ కల్చర్

వేరబుల్ ఆర్ట్


● కనికా అదానీ

ముంబైకి చెందిన కనికా అదానీ 'ది స్టూడియో ప్రాజెక్ట్' ద్వారా బ్యాగ్‌లు, పాస్‌పోర్ట్ కవర్‌లు, సూట్‌కేస్‌ల వరకు రకరకాల ప్రాడక్ట్‌లకు క్రియేటివ్ ట్విస్ట్ ఇస్తోంది. ఫ్రెండ్ పుట్టినరోజును దృష్టిలో పెట్టుకొని ఆమె షూస్‌ను పెయింట్ చేసి స్నాప్‌చాట్, ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేస్తే మంచి స్పందన వచ్చింది.

'వేరబుల్ ఆర్ట్'పై కనిక ఆసక్తి అంతకంతకూ పెరుగుతూపోయి వృత్తిగా మారడానికి ఎంతో కాలం పట్టలేదు.

చిన్నప్పటి నుంచి బొమ్మలు వేసేది కనిక. ఆ ఇష్టమే చికాగోలోని 'ది స్కూల్ ఆఫ్ ది ఆర్ట్ ఇనిస్టిట్యూట్'లో నాలుగు–సంవత్సరాల విజువల్ ఆర్ట్స్ కోర్సు చేసేలా చేసింది. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పెయింటింగ్, గ్లాస్ బ్లోవింగ్, స్క్రీన్ ప్రింటింగ్, ఫిగర్ డ్రాయింగ్‌లాంటి ఎన్నో ఆర్ట్స్ నేర్చుకుంది. దీంతో పాటు 'పెయింటింగ్ అనేది కాన్వాస్ మీదే చేయనక్కర్లేదు' అనే విలువైన సత్యాన్ని తెలుసుకుంది

మన దేశానికి తిరిగి వచ్చిన తరువాత ఫుల్–టైమ్ జాబ్ చేసింది. ఆ తరువాత సొంతంగా ఏదైనా చేయాలని ఆలోచన చేసింది. ఆ సమయంలోనే 'పర్సనలైజేషన్' అనే ఐడియా కనిక మదిలో మెదిలింది.

ఇంటర్నేషనల్ మార్కెట్‌లో 'పర్సనలైజేషన్' కాన్సెప్ట్ ఉంది. మన దేశంలో పెద్దగా లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 'ది స్టూడియో ప్రాజెక్ట్'కు శ్రీకారం చుట్టింది. మొదట్లో కాన్వాస్ షూస్‌లాంటి ఫన్ ప్రాజెక్ట్స్ చేసింది. ఇప్పుడు క్లయింట్స్ పర్సనల్ హై–ఎండ్ లగ్జరీ ప్రాడక్ట్‌లకు డిజైన్ చేస్తోంది. బ్రాండ్ కొలాబ్రేషన్స్‌తో బిజీబిజీగా ఉంది. తన క్లయింట్స్‌లో సెలబ్రిటీలు కూడా ఉన్నారు. ప్రాడక్ట్ విభాగంలో కనిక పెయింట్ చేసిన ట్రావెల్ బ్యాగ్స్, పాస్‌పోర్ట్ కవర్స్ బాగా పాపులర్ అయ్యాయి.

● సక్సెస్ స్టోరీ

అక్షరశిల్పి



వివిధ భారతీయ భాషలకు సంబంధించి హై–క్వాలిటీ ఫాంట్స్‌ను డిజైన్ చేయాలనే లక్ష్యంతో అహ్మదాబాద్ కేంద్రంగా సత్య రాజ్‌పురోహిత్ ఇండియన్ టైప్ ఫాండ్రీ (ఐటీఎఫ్) అనే స్టార్టప్‌కు శ్రీకారం చుట్టాడు. ఈ స్టార్టప్ యాపిల్, గూగుల్, అమెజాన్....మొదలైన పెద్ద కంపెనీలకు భారతీయ భాషలకు సంబంధించిన ఫాంట్స్ డిజైన్ చేస్తోంది....

స్కూల్‌రోజుల్లో 'అందమైన చేతిరాత'కు కేరాఫ్ అడ్రస్‌గా ఉండేవాడు సత్య. ఫ్రెండ్స్ నోట్స్‌కు హైడ్‌లైన్‌ల నుంచి తరగతి గదిలోని గోడలపై నీతివాక్యాలు రాయడం వరకు అందమైన చేతిరాతకు అందరికీ గుర్తుకు వచ్చే పేరు...సత్య రాజ్‌పురోహిత్. కార్లు, బైకుల రేడియం నంబర్ ప్లేట్స్ కోసం సత్య దగ్గరికి ఎంతోమంది వచ్చేవాళ్లు.

అక్షరాలను అందంగా రాసే నైపుణ్యం అతడిని ఎక్కడికో తీసుకెళ్లింది.

ఐటీఎఫ్(ఇండియన్ టైప్ ఫాండ్రీ) ఒకే ఒక ఫాంట్ (హిందీ)తో స్టార్ట్ అయింది. ఆ తరువాత 450 ఫాంట్‌ల వరకు విస్తరించింది. కోహినూర్, అఖండ్, పాపిన్స్, టెకో....మొదలైన ఫాంట్స్ బాగా పాపులర్ అయ్యాయి. 'ఐటీఎఫ్' క్లయింట్స్‌లో యాపిల్, గూగుల్, అమెజాన్, సోనీలాంటి ఎన్నో పెద్ద కంపెనీలు ఉన్నాయి.

థాయి, గ్రీక్, హిబ్రూ, కొరియన్‌లాంటి నాన్–ఇండియన్ లాంగ్వేజెస్‌కు సంబంధించిన ఫాంట్స్‌ను కూడా డిజైన్ చేస్తోంది కంపెనీ.

'ప్రపంచ భాషలతో పోల్చితే భారతీయ భాషలకు ఫాంట్స్ క్రియేట్ చేయడం సవాలుతో కూడిన పని' అంటున్న సత్య ఫాంట్స్ నాణ్యత విషయంలో విజయం సాధించాడు. అదే అతడి 'యూఎస్పీ'గా మారింది.

తల్లిదండ్రులు సత్యను డాక్టర్ చేయాలనుకున్నారు. కోచింగ్ కోసం రాజస్థాన్‌లోని కోటలో రెండు సంవత్సరాలు గడిపాడు సత్య. తల్లిదండ్రుల కలను నేరవేర్చడంలో విఫలం అయ్యాడు. ఆ సమయంలోనే తనకు ఇష్టమైన ఆర్ట్‌ను కెరీర్‌గా చేసుకొని విజయం సాధించాలనుకున్నాడు. చండీగఢ్ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్, అహ్మదాబాద్‌లో చదువుకున్నాడు.

'కోటలో రెండు సంవత్సరాల కాలాన్ని వృథా చేసుకున్నాను. చదువులో గుడ్‌స్టూడెంట్‌ని కాదు. నాకు ఆర్ట్ అంటే ఇష్టం. నాకు ఇష్టమైన రంగంలో కష్టపడితే కచ్చితంగా విజయం సాధిస్తాను అనుకున్నాను' గతాన్ని గుర్తు తెచ్చుకుంటాడు సత్య. అతడి నమ్మకం వృథా పోలేదు. సత్య పురోహిత్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు వచ్చాయి. ప్రపంచంలోని లీడింగ్ టైప్ ఫౌండ్రీలలో 'ఐటీఎఫ్' ఒకటిగా గుర్తింపు పొందింది. జీక్యూ ఇండియా '50 మోస్ట్ ఇనిష్లూయెన్షల్ యంగ్ ఇండియన్స్' జాబితాలో చోటు సాధించిన సత్య రాజ్ పురోహిత్ యువతకు ఇచ్చే సందేహం....'ప్రతి ఒక్కరిలో టాలెంట్ ఉంటుంది. ఆ టాలెంట్ ఏమిటి? అనే దాని విషయంలో చాలామందికి స్పష్టత ఉండదు. తనలోని టాలెంట్ ఏమిటో తెలుసుకొని ఇష్టంగా కష్టపడితే విజయం సాధించడం కష్టమేమీ కాదు'

● టెక్... టాక్

షావోమీ స్మార్ట్ బ్యాండ్ 8 ప్రో




డిస్‌ప్లే: 1.74 అంగుళాలు
రిజల్యూషన్: 336X480 పిక్సెల్స్
రిఫ్రెష్ రేట్: 60 హెచ్‌జడ్
అడ్జస్టబుల్ లెంత్: 130–205 ఎంఎం
ఫీచర్స్: హార్ట్ రేట్, బ్లడ్ ఆక్సిజన్ లెవెల్ మానిటర్, స్లీప్ ట్రాకింగ్, స్పోర్ట్స్ ట్రాకింగ్.... మొదలైనవి.
బ్యాటరీ: 289 ఎంఏహెచ్
కలర్స్: బ్లాక్, లైట్ గ్రే

సీఎంఎఫ్ నెక్‌బ్యాండ్ ప్రో



- టైప్: వైర్‌లెస్
- కనెక్టివిటీ: బ్లూటూత్
- వాయిస్ అసిస్టెంట్
- యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్
- బ్యాటరీ కెపాసిటీ: 220 ఎంఏహెచ్
- బరువు: 29 గ్రా.
- డైమెన్షన్స్: 937X13.2X22.8 ఎంఎం



'బ్రేవ్'లో ఆన్సర్ విత్ ఏఐ ఫీచర్

సెర్చ్ ఇంజిన్ 'బ్రేవ్' 'ఆన్సర్ విత్ ఏఐ' ఫీచర్‌ను ఎనౌన్స్ చేసింది. మల్టిపుల్ సోర్స్ నుంచి ఇన్‌ఫర్‌మేషన్‌ను తీసుకొని దాన్ని సింథసైజ్ చేసి యూజర్ అడిగే ఏ ప్రశ్నకైనా జవాబును స్పష్టంగా అర్థమయ్యే ఫార్మట్‌లో చెబుతుంది. వివిధ సందేహాలకు జవాబు ఇవ్వడంతో పాటు ఒక అంశానికి సంబంధించి సారాంశాన్ని, ముఖ్య అంశాలను వ్యాసం రూపంలో అందిస్తుంది.



పొయెట్రీ కెమెరా

నార్మల్ పోలరాయిడ్ కెమెరాలా కనిపించే ఈ పొయెట్రీ కెమెరా ఫోటోలు తీయడమే కాదు అందమైన ఫోటోలకు పొయెమ్స్ రాయగలదు. కెలిన్ కరోలిన్, రెయాన్‌లు ఈ ఏఐ–పవర్డ్ కెమెరాను తయారుచేశారు. హైకూ నుంచి సానెట్ వరకు రకరకాల పోయెమ్ ఫామ్స్‌ను ఎంపిక చేసుకోవచ్చు. టెక్నాలజీని ఆర్ట్‌తో మిక్స్ చేసి తయారుచేసిన కెమెరా ఇది. ఇప్పటి ఇన్‌స్టాగ్రామ్ కల్చర్‌కి బాగా సరిపోతుంది.

ఫొటోలు మౌనాన్ని వీడేలా...



ఫొటోలు మౌనంగా మనల్ని చూస్తుంటాయి. మౌనాన్ని వీడి వాటితో మాట్లాడించాలని, పాడించాలని ఉందా? అయితే ఈ ఏఐ యాప్ మీ కోసమే. మైక్రోసాఫ్ట్ ఏఐ యాప్ వస–1 పిక్చర్‌లోని ఫేస్‌లతో మాట్లాడిస్తుంది. పాడిస్తుంది. మైక్రోసాఫ్ట్ రిసెర్చ్ ఏషియా బృందం ఈ ఏఐ అప్లికేషన్‌ను క్రియేట్ చేసింది.

● అవును... ఇది నిజమే!

- యులన్ మాగ్నోలియస్ పువ్వులు అచ్చంగా పక్షుల్లా ఉంటాయి
- కోపాన్ని తగ్గించుకోవడానికి జపాన్‌లోని నగొయ యూనివర్శిటీ పరిశోధకులు ఒక టెక్నిక్‌ను డెవలప్ చేశారు. దీని ప్రకారం మనకు బాగా కోపం వచ్చినప్పుడు మనసులోని ఫీలింగ్స్‌ను కాగితంపై రాసి దూరంగా విసిరేయాలి.



● మ్యూజిక్ వరల్డ్

బిల్‌బోర్డ్ నెంబర్ 1 సాంగ్.... టూ స్వీట్



ఐరీష్ సింగర్–సాంగ్ రైటర్ హోజైర్ ఆల్బమ్ 'అన్ హార్డ్'లోని 'టూ స్వీట్' సాంగ్ 'బిల్‌బోర్డ్ హాట్ 100'లో మొదటి స్థానంలో నిలిచింది. ఈ శుభసందర్భంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు కృతజ్ఞతలు తెలియచేశాడు హోజైర్.

'ఈ పాట ఎందుకు ఇంత పెద్ద హిట్ అయింది?' అనే ఆసక్తి మీలో ఉంటే– 'ఇట్ కాంట్ బి సెడ్ ఐయామ్ యాన్ ఎర్లీ బర్డ్ /ఇట్స్ టినో క్లాక్ బిఫోర్ ఐ సే ఏ వర్డ్.
బేబీ, ఐ కెన్ నెవర్ టెల్ /హౌ డూ యూ స్లీప్ సో వెల్?' చరణాలతో మొదలయ్యే 'టు స్వీట్' పాటను తక్షణం వినాల్సిందే.

● గేమింగ్

సముద్రపు దొంగల ఆట కట్టించేలా....

యాక్షన్–అడ్వెంచర్ గేమ్ 'సీ ఆఫ్ థీఫ్స్' ఈ నెల 30న విడుదల అవుతుంది. యూకేకి చెందిన డెవలపర్ 'రేర్' నుంచి వచ్చిన గేమ్ ఇది. రక్తపిశాచులు, రాక్షస బల్లులలాంటి రకరకాల సెట్టింగ్స్‌ను గేమ్‌లో ప్రవేశపెట్టారు. గేమ్ ప్రారంభంలో ప్లేయర్ తన జెనరేటెడ్ అవతార్‌ను సెలెక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. పైరేట్ థీమ్ ప్రత్యేకత ఏమిటంటే...ప్లేయర్స్‌కు తమకు నచ్చినట్లు ఆడే స్వేచ్ఛ ఉంటుంది.

- జానర్: యాక్షన్–అడ్వెంచర్
- మోడ్: మల్టీప్లేయర్
- ప్లాట్‌ఫామ్స్: విండోస్, ఎక్స్‌బాక్స్ వన్, ఎక్స్‌బాక్స్ సిరీస్ ఎక్స్/ఎస్, ప్లేస్టేషన్ 5



సినిమా


● రవితేజ

దొంగ... పోలీస్

హీరో రవితేజ మరోసారి దొంగ పాత్రలో కనిపించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి ఫిల్మ్‌నగర్ వర్గాలు. 'దొంగోడు' మూవీలో దొంగగా, 'విక్రమార్కుడు' సినిమాలో దొంగ.. పోలీస్‌గా నటించారు రవితేజ. అలాగే 'కిక్, దొంగల ముఠా, దరువు, కిలాడి, టైగర్ నాగేశ్వరరావు' లాంటి సినిమాల్లో చోరుడి పాత్రలు చేసి, ప్రేక్షకుల్ని అలరించారాయన. తాజాగా మరోసారి దోచుకోవడానికి సిద్ధం అవుతున్నారట. ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో 'మిస్టర్ బచ్చన్' అనే సినిమా చేస్తున్నారు రవితేజ. ఆ తర్వాత 'జాతి రత్నాలు' ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారట. రవితేజ–అనుదీప్ కాంబినేషన్‌పై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన రాకున్నా కొన్నాళ్లుగా ఈ కాంబినేషన్‌పై వార్తలు వస్తున్నాయి. వీరి కలయికలో రానున్న సినిమాలో రవితేజ దొంగ.. పోలీస్‌గా కనిపిస్తారనే వార్త ప్రచారంలోకి వచ్చింది. రవితేజ కామెడీ టైమింగ్‌ని దృష్టిలో పెట్టుకుని తనదైన శైలిలో ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ కథని సిద్ధం చేశారట అనుదీప్.

ప్రభాస్ 'కల్కి' యానిమేషన్ చేస్తున్నాం

– నిర్మాత రాజీవ్ చిలక



''సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగం సంపాదించడం సులభమే. కానీ, పెళ్లి కుదరడం అనేది పెద్ద సమస్యగా మారింది. పైగా వివాహమనేది అందరూ రిలేట్ చేసుకునే అంశం. అందుకే 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా కథని పెళ్లి నేపథ్యంలో ఎంచుకున్నాం. ఈ కథలోని వినోదం, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా ఉంటాయి'' అని నిర్మాత రాజీవ్ చిలక అన్నారు. 'అల్లరి' నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా మల్లి అంకం దర్శకత్వం వహించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. రాజీవ్ చిలక నిర్మించిన ఈ చిత్రం మే 3న విడుదల కానుంది. రాజీవ్ చిలక మాట్లాడుతూ– ''ఓ యానిమేషన్ సంస్థని స్థాపించి, 'ఛోటా భీమ్' వంటి దాదాపు ఆరు యానిమేషన్ చిత్రాలు చేశాం. మల్లి చెప్పిన 'ఆ ఒక్కటీ అడక్కు' కథ నచ్చడంతో ఈ సినిమా నిర్మించాం. నరేశ్‌గారికి కూడా ఈ కథ బాగా నచ్చింది. నరేశ్‌గారి హైట్‌ని మ్యాచ్ చేయడానికి ఫరియా అయితే బావుంటుందనిపించింది. కథ వినగానే ఆమె ఒప్పుకున్నారు. అలాగే జానీ లీవర్‌గారి అమ్మాయి జెమి లీవర్ కీలక పాత్రలో కనిపిస్తారు. గోపీసుందర్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభాస్‌గారి 'కల్కి 2898 ఏడీ' సినిమా యానిమేషన్ పనులు మా సంస్థలో చేస్తున్నాం. ఈ మూవీ లోని పాత్రలను వివరించే ఈ యానిమేషన్ సినిమాకంటే ముందే విడుదలవుతుంది. అలాగే పిల్లలతో 'ఛోటా భీమ్'ని చేయబోతున్నాం. అదే విధంగా డిస్నీలో మే 6న ఒక యానిమేషన్ షో లాంచ్ చేయబోతున్నాం'' అన్నారు.


● అమీ ఆడమ్స్

పునరావాసం తర్వాత...

సమాజంలో పేరు, ప్రఖ్యాతులు కలిగిన ఓ మహిళ సుదీర్ఘమైన పునరావాసాన్ని గడపాల్సి వస్తుంది. ఈ పునరావాసం తర్వాత ఆ మహిళ తిరిగి ఏ విధంగా తన కొత్త జీవితాన్ని ఆరంభించింది? సమాజంలో పాపులర్ అయిన ఆ మహిళ ఎందుకు పునరావాస కేంద్రానికి వెళ్లాల్సి వచ్చింది? తిరిగి వచ్చిన తర్వాత తన కుటుంబంతో ఏ విధంగా తన జీవితాన్ని సర్దుబాటు చేసుకోవాల్సి వచ్చింది? అనే అంశాల సమాహారంగా రూపొందనున్న హాలీవుడ్ చిత్రం 'ఎట్ ది సి'. ఆరుసార్లు ఆస్కార్ నామినేషన్ దక్కించుకున్న అమీ ఆడమ్స్ ఈ సినిమాలో లీడ్ రోల్‌లో నటించనున్నారు. 'వైట్ గాడ్', 'పీసెస్ ఆఫ్ ఎ ఉమెన్' వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన కార్నెల్ ముండ్రుక్జో 'ఎట్ ది సి' సినిమాకు దర్శకత్వం వహిస్తారు. జూన్‌లో ఈ సినిమా చిత్రీకరణ బూస్టన్ లొకేషన్స్‌లో ప్రారంభం కానుంది.

మైథలాజికల్ సహ్యా

''సహ్యా' సినిమా టైటిల్ బాగుంది. మంచి కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందుతోంది. కొత్త కథాంశంతో వస్తున్న ఫీమేల్ లీడ్ సినిమాలు బాగా సక్సెస్ అవుతున్నాయి. అదే కోవలో రూపొందుతున్న 'సహ్యా' చిత్రం మంచి విజయం సాధించాలి'' అని నటుడు అర్జున్ అన్నారు. మౌనికా రెడ్డి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'సహ్యా'. యాన రాకేష్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ సుధాకర్ జూకంటి, భాస్కర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను అర్జున్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శక–నిర్మాతలు మాట్లాడుతూ– ''వైవిధ్యమైన కథాంశంతో మైథలాజికల్ మూవీగా రూపొందుతోన్న చిత్రం 'సహ్యా'. త్వరలో ట్రైలర్ విడుదల చేస్తాం'' అన్నారు. సుమన్, సంజయ్ కృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అరుణ్ కోలుగురి, సంగీతం: రోహిత్ జిల్లా.


● మౌనికా రెడ్డి

జోడీ రిటర్న్స్

కొన్ని జంటలు 'హిట్' అవుతాయి. వెండితెరపై హిట్ అయిన ఆ జోడీలను మళ్లీ మళ్లీ చూడాలని ప్రేక్షకులు అనుకుంటారు. కానీ, మళ్లీ ఆ జోడీకి తగ్గ కథ కుదరాలి, కథ కుదిరితే ఇద్దరి డేట్స్ సెట్ అవ్వాలి. ఈ రెండూ సెట్ అయి, వెంటనే రిపీట్ అయిన జోడీలు ఉంటాయి.. ఎన్నో ఏళ్లకు గానీ రిపీట్ అయ్యే జోడీలూ ఉంటాయి. అలా కొన్నేళ్ల తర్వాత రిపీట్ అవుతున్న జోడీల గురించి తెలుసుకుందాం.


● చిరంజీవి, త్రిష


● శోభన, మోహన్‌లాల్


● అర్చన, రాజేంద్రప్రసాద్, ఆకాంక్ష, రూపేష్

విశ్వంభర పిలిచాడు

దాదాపు పద్దెనిమిదేళ్ల తర్వాత హీరో హీరోయిన్లుగా స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు చిరంజీవి, త్రిష. ఈ ఇద్దరూ కలిసి నటించిన తొలి సినిమా 'స్టాలిన్' 2006లో విడుదలైంది. ఆ తర్వాత మళ్లీ చిరంజీవి, త్రిష కలిసి నటిస్తున్న సినిమా 'విశ్వంభర'. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో భీమవరం దొరబాబు పాత్రలో చిరంజీవి నటిస్తున్నారని, సిస్టర్ సెంటిమెంట్‌తో పాటు ఫ్యాంటసీ ఎలిమెంట్స్ కూడా ఈ కథలో ఉంటాయని ఫిల్మ్ నగర్ సమాచారం. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ షెడ్యూల్‌లో ఇంట్రవెల్ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరించారు. వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్న ఈ సోషియో ఫ్యాంటసీ అడ్వెంచరస్ ఫిల్మ్ 2025 జనవరి 10న రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త.

షష్టిపూర్తి సంబరం

రాజేంద్రప్రసాద్–అర్చన కలిసి నటించిన 'లేడీస్ టైలర్' చిత్రం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. 1986లో విడుదలైన ఈ రొమాంటిక్ కామెడీ ఫిల్మ్ తర్వాత రాజేంద్రప్రసాద్, అర్చన కలిసి మళ్లీ వెంటనే మరో సినిమా చేయలేదు. 38 ఏళ్ల తర్వాత ఇప్పుడు 'షష్టిపూర్తి' చిత్రంలో కలిసి నటిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేష్, ఆకాంక్షా సింగ్ లీడ్ రోల్స్‌లో, 'కాంతార' ఫేమ్ అచ్యుత్ కుమార్, శకుంతల కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు పవన్ ప్రభ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కుటుంబ కథా చిత్రానికి ఇళయరాజా స్వరకర్త. అప్పటి 'లేడీస్ టైలర్' సినిమాకు సంగీతం అందించిన ఇళయరాజాయే ఈ 'షష్టిపూర్తి' సినిమాకూ స్వరాలు సమకూర్చడం విశేషం. కుటుంబ విలువలు, కుటుంబ సభ్యుల అనుబంధాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపేష్ నిర్మిస్తున్నారు.

తెరపై యాభైఆరోసారి...

మలయాళ సిల్వర్ స్క్రీన్‌పై మోహన్‌లాల్, శోభనల జోడీ సూపర్ హిట్. 'అవిడతే పోలే ఇవిడెయుమ్' (1985) సినిమా కోసం తొలిసారి మోహన్‌లాల్, శోభన జత కట్టారు. ఆ తర్వాత 'మణిచిత్ర తాళు', 'నాడోడిక్కట్టు' వంటి హిట్ సినిమాలతో పాటు యాభైసార్లకు పైగా స్క్రీన్ షేర్ చేసుకున్నారు మోహన్‌లాల్, శోభన. అయితే 1994లో విడుదలైన మలయాళ చిత్రం 'తేన్మావిన్ కొంబాట్' తర్వాత మరోసారి మోహన్‌లాల్, శోభన కలిసి లీడ్ రోల్స్‌లో నటించలేదు. ప్రస్తుతం మోహన్‌లాల్ హీరోగా నటించనున్న 360వ చిత్రంలో శోభన ఓ లీడ్ రోల్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇది మోహన్‌లాల్, శోభన కలిసి నటిస్తున్న 56వ చిత్రం కావడం విశేషం. ఈ సినిమాలో మోహన్‌లాల్‌కు జోడీగా కనిపిస్తారట శోభన. తరుణ్ మూర్తి దర్శకత్వంలో ఎమ్. రంజిత్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ ఇటీవల మొదలైంది. ఈ చిత్రంలో మోహన్‌లాల్ టాక్సీ డ్రైవర్‌గా కనిపిస్తారని టాక్. ఈ ఏడాది ఓనమ్‌కు సినిమాను రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారట మేకర్స్.


● జ్యోతిక, సూర్య

పెళ్లి తర్వాత తొలి సినిమా?

దాదాపు పాతికేళ్ల క్రితం తమిళ చిత్రం 'పూవెల్లామ్ కేట్టుప్పార్' (1999)లో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై జోడీగా కనిపించారు సూర్య, జ్యోతిక. ఆ తర్వాత 'ఉయిరిలే కలందదు, పేరళగన్, కాక్క కక్క, మాయావి' వంటి సినిమాల్లో సూర్య, జ్యోతిక హిట్ జోడీ అనిపించుకున్నారు. చివరిసారిగా 2006లో 'సిల్లున్ను ఒరు కాదల్' సినిమాలో సూర్య–జ్యోతిక జోడీగా కనిపించారు. ఈ సినిమా విడుదలైన తర్వాత సూర్య, జ్యోతిక రియల్ లైఫ్ జోడీ కూడా అయ్యారు. అయితే 'సిల్లున్ను ఒరు కాదల్' తర్వాత సూర్య, జ్యోతిక కలిసి సినిమా చేయలేదు. పద్దెనిమిదేళ్ల తర్వాత ఆ సమయం ఆసన్నమైందనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. 'కేరళ కేఫ్', 'బెంగళూరు డేస్' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అంజలీ మీనన్ ఓ కథ సిద్ధం చేశారని, ఈ కథతో తెరకెక్కనున్న సినిమాలో సూర్య, జ్యోతిక జోడీగా నటిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఈ సినిమా ఓకే అయితే పెళ్లి తర్వాత సూర్య, జ్యోతిక కలిసి నటించే చిత్రం ఇదే అవుతుంది.

ఇంకా మరికొందరి హీరో హీరోయిన్ జోడీలు రిపీట్ అయ్యే చాన్సెస్ ఉన్నాయని తెలుస్తోంది.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	487	74,339
నిఫ్టీ ▲	168	22,570

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (రాత్రి రెండు రాత్రి 11.30 గంటలకు)		
నాస్‌డాక్	15,582	▽ 130
డోజోన్స్	38,054	▽ 407
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,079	▲ 38
డాక్స్	17,917	▽ 171
షాంఘై	3,053	▲ 8
నికాయ్	37,628	▽ 831

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	72,094 ▲	268
బంగారం (99.5 స్వచ్ఛత)	71,805 ▲	267
వెండి (కేజీ)	80,898 ▲	211

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	రూపాయలు	84.19	85.17
£	బ్రిటన్ పౌండ్	రూపాయలు	101.81	106.76
€	యూరో	రూపాయలు	87.13	91.68
¥	జపాన్ ఎన్ (100)	రూపాయలు	41.00	66.00
AUS	ఆస్ట్రేలియా డాలర్	రూపాయలు	52.05	56.89
S$	సింగపూర్ డాలర్	రూపాయలు	58.96	63.67
SAR	సౌదీ రియాల్	రూపాయలు	21.32	22.88
UAE D	యూఏఈ దిర్హామ్	రూపాయలు	21.80	23.58
¥	చైనా యువాన్	రూపాయలు	10.38	12.45

ఓలెక్ట్రా డివిడెండ్ 10 శాతం



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రిక్ వాహన తయారీలో ఉన్న ఓలెక్ట్రా గ్రీన్‌టెక్ మార్చి త్రైమాసికంలో రూ.4 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై 40 పైసల తుది డివిడెండ్ ప్రతిపాదించింది. క్యూ4 కన్సాలిడేటెడ్ ఫలితాల్లో నికరలాభం అంత క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే రూ.27 కోట్ల నుంచి రూ.14 కోట్లకు వచ్చి చేరింది. టర్నోవర్ రూ.376 కోట్ల నుంచి రూ.293 కోట్లకు పడిపోయింది. 2023–24లో నికరలాభం రూ.66 కోట్ల నుంచి రూ.77 కోట్లను తాకింది. టర్నోవర్ రూ.1,101 కోట్ల నుంచి రూ.1,165 కోట్లకు ఎగసింది. 10,000 ఎలక్ట్రిక్ బస్‌ల ఆర్డర్లను అందుకున్న తొలి భారతీయ కంపెనీగా స్థానం సంపాదించామని ఓలెక్ట్రా సీఎండీ కె.వి.ప్రదీప్ తెలిపారు. ప్రస్తుతం ఈ–బస్‌ల ఆర్డర్ బుక్ 10,969 యూనిట్లు ఉందన్నారు.

రిలయన్స్ జ్యువెల్స్ నుంచి 'వింధ్య కలెక్షన్'



ముంబై: అక్షయ తృతీయ వేడుకలను పురస్కరించుకొని రిలయన్స్ జ్యువెల్స్ 'వింధ్య కలెక్షన్' తీసుకొచ్చింది. వారణాసిలోని రిలయన్స్ జ్యువెల్ స్టోర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బాలీవుడ్ నటి దిశా పటానీ ఈ కొత్త కలెక్షన్‌ను ఆవిష్కరించారు. ''జ్యువెల్స్ ఆఫ్ ఇండియా సిరీస్‌లో తొమ్మిదోదైన ఈ 'వింధ్య కలెక్షన్' మధ్యప్రదేశ్ సంప్రదాయాల నుంచి ప్రేరణ పొందింది. భారతీయ కళ, హస్తకళా నైపుణ్యానికి తార్కాణంగా నిలుస్తుంది'' కంపెనీ సీఈవో సునీల్ నాయక్ తెలిపారు. ఉజ్జయిని దేవాలయాల్లోని గొప్ప సాంస్కృతిక వారసత్వం, నిర్మాణ వైభవాలను మేళవించి తీర్చిదిద్దిన ఈ కలెక్షన్ నచ్చిందంటూ నటి దిశా పటానీ ఆనందం వ్యక్తం చేశారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

26-4-2024 ఫామ్ ధర...	
విశాఖ	400–00
చిత్తూరు	453–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	380–00
విజయవాడ	380–00
హైదరాబాద్	350–00
వరంగల్	352–00

6,000 మంది ఫ్రెషర్స్‌కు చాన్స్

- ఈ ఏడాది టెక్ మహీంద్రా ప్రణాళిక
- మార్చి త్రైమాసిక ఫలితాలు విడుదల
- నికర లాభం నేలచూపు
- రూ. 661 కోట్లకు పరిమితం
- షేరుకి రూ. 28 తుది డివిడెండ్



న్యూఢిల్లీ: ఐటీ సేవల దిగ్గజం టెక్ మహీంద్రా గత ఆర్థిక సంవత్సరం(2023–24) చివరి త్రైమాసికంతోపాటు పూర్తి ఏడాదికి నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 41 శాతం క్షీణించి రూ. 661 కోట్లకు పరిమితమైంది. మొత్తం ఆదాయం సైతం 6 శాతంపైగా బలహీనపడి రూ. 12,871 కోట్లకు చేరింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 28 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. ఆగస్ట్ 9కల్లా చెల్లించనుంది. దీంతో గతేడాదికి మొత్తం రూ. 40 డివిడెండ్ చెల్లించింది.

పూర్తి ఏడాదికి

2023–24లో టెక్ మహీంద్రా నికర లాభం 51 శాతం పడిపోయింది. రూ. 2,358 కోట్లకు పరిమితమైంది. అయితే మొత్తం ఆదాయం స్వల్పంగా 2 శాతం తగ్గి రూ. 51,996 కోట్లను తాకింది. కంపెనీ ఉద్యోగులలో త్రైమాసికవారీగా 795 మంది తగ్గారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 1,45,455కు చేరింది. అయితే ప్రతీ క్వార్టర్‌కు 1,500 మంది చొప్పున ఈ ఏడాది 6,000 మంది ఫ్రెషర్స్‌కు ఉద్యోగాలిచ్చే యోచనలో ఉన్నట్లు సీఈవో మోహిత్ జోషీ వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024–25)లో క్లయింట్ల వినియోగం పెరిగే వీలున్నట్లు కంపెనీ పేర్కొన్నారు. ఫలితంగా క్యూ1(ఏప్రిల్–జూన్) నుంచీ ప్రోత్సాహకర పనితీరు చూపగలమని భావిస్తున్నట్లు చెప్పారు. గతేడాదిలో ఐటీ సర్వీసుల రంగంలో ఎదురైన సవాళ్లు కంపెనీ ఫలితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు తెలియజేశారు.

టెక్ మహీంద్రా షేరు బీఎస్‌ఈలో స్వల్ప లాభంతో రూ. 1,190 వద్ద ముగిసింది.

వేదాంతా లాభం డౌన్

క్యూ4లో రూ. 1,369 కోట్లు



న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరం(2023–24) చివరి త్రైమాసికంతోపాటు పూర్తి ఏడాదికి నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జనవరి–మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 27 శాతంపైగా క్షీణించి రూ. 1,369 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2022–23) క్యూ4లో రూ. 1,881 కోట్లు ఆర్జించింది. ఇందుకు ట్యూటికోరన్ ఆస్తుల విలువలో నష్టం ప్రభావం చూపింది. మొత్తం ఆదాయం సైతం రూ. 38,635 కోట్ల నుంచి రూ. 36,093 కోట్లకు బలహీనపడింది. కాగా.. 2023–24లో కంపెనీ చరిత్రలోనే రెండో అత్యధిక ఆదాయం రూ. 1,41,793 కోట్లతోపాటు.. రూ. 36,455 కోట్ల నిర్వహణ లాభం(ఇబిటా) సాధించినట్లు వేదాంతా సీఎఫ్‌వో అజయ్ గోయెల్ పేర్కొన్నారు. వార్షికంగా ఇబిటా మార్జిన్ 2.4% మెరుగుపడి 30 శాతాన్ని తాకినట్లు వెల్లడించారు. వేదాంతా రిసోర్సెస్‌కు అనుబంధ కంపెనీ ట్యూటికోరన్ ఈఎస్‌ఎల్ స్టీల్ ఆస్తుల విలువలో రూ. 1,000 కోట్లవరకూ అకౌంటింగ్ నష్టాలు లాభాలను దెబ్బతీసినట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ మిశ్రా తెలియజేశారు.

ఫలితాల నేపథ్యంలో వేదాంతా షేరు బీఎస్‌ఈలో 0.6 శాతం నీరసించి రూ. 381 వద్ద ముగిసింది.

తెలుగు రాష్ట్రాల్లో 22% వ్యాపార వృద్ధి

గోద్రెజ్ సెక్యూరిటీస్ సొల్యూషన్స్ అంచనాలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సెక్యూరిటీ ఉత్పత్తుల సంస్థ గోద్రెజ్ సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తెలుగు రాష్ట్రాల్లో వ్యాపార వృద్ధి 20–22 శాతంగా ఉండగలదని అంచనా వేస్తోంది. ప్రస్తుతం తమ మొత్తం వ్యాపారంలో దక్షిణాది మార్కెట్ల వాటా 31 శాతంగా ఉండగా.. అందులో తెలుగు రాష్ట్రాలది 40 శాతంగా ఉన్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పుష్కర్ గోఖలే తెలిపారు. వచ్చే రెండేళ్లలో రూ. 1,500 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ఆయన వివరించారు. ఇందుకు స్మార్ట్ సెక్యూరిటీ 4.0, సంస్థలకు అందించే ఉత్పత్తులు, సీసీ టీవీలు, హోమ్ లాకర్స్ మొదలైనవి దోహదపడగలవని గోఖలే చెప్పారు. పసిడి ధరలు పెరుగుతుండటం, బ్యాంకులు కార్యకలాపాలను విస్తరిస్తుండటం తదితర అంశాల కారణంగా తమ ఉత్పత్తులకు డిమాండ్ నెలకొందని ఆయన పేర్కొన్నారు.

ఆడి రేట్లు 2 శాతం వరకు పెంపు



న్యూఢిల్లీ: ఆడి తమ కార్ల రేట్లను 2% వరకు పెంచనున్నట్లు వెల్లడించింది. ముడివస్తువుల ధరలు, రవాణా వ్యయాల పెరగడం వంటి కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రేట్ల పెంపు జూన్ 1 నుంచి అమల్లోకి రానున్నట్లు ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ తెలిపారు. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో 33 శాతం వృద్ధితో 7,027 వాహనాలను విక్రయించింది.

అయిదో రోజూ బుల్ జోరు

- ఫైనాన్స్, బ్యాంకులు, మెటల్ షేర్లకు డిమాండ్
- ఆరంభ నష్టాలు భర్తీ చేసుకొని లాభాల్లోకి సూచీలు



ముంబై: ఆరంభ నష్టాలు భర్తీ చేసుకున్న స్టాక్ సూచీలు అయిదో రోజూ లాభాలు ఆర్జించాయి. ఫైనాన్స్, బ్యాంకులు, మెటల్ షేర్లు రాణించడంతో గురువారం సెన్సెక్స్ 487 పాయింట్లు పెరిగి 74వేల స్థాయి పైన 74,339 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 168 పాయింట్లు బలపడి 22,570 వద్ద నిలిచింది. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయం నష్టాలతో మొదలయ్యాయి. కోటక్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ కొరడా, విదేశీ విక్రయాల ప్రభావంతో సూచీలు ప్రథమార్ధంతా నష్టాల్లో ట్రేడయ్యాయి. మిడ్ సెషన్ నుంచి ఫైనాన్స్, బ్యాంకులు, మెటల్, ఎఫ్‌ఎంసీజీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో స్టాక్ సూచీలు నష్టాల్లోంచి లాభాల్లోకి మళ్లాయి. ఒక దశలో సెన్సెక్స్ 718 పాయింట్లు బలపడి 74,571 వద్ద, నిఫ్టీ 224 పాయింట్లు పెరిగి 22,626 వద్ద ఇంట్రాడే గరిష్టాలను తాకాయి. లాభాల మార్కెట్లోనూ కన్జూమర్ డ్యూరబుల్స్, రియల్టీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు అరశాతం చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా బీఎస్‌ఈలో సర్వీసెస్ సూచీ 2%, మెటల్, ఫార్మా, పవర్, ఇంధన ఇండెక్సులు ఒకశాతం చొప్పున పెరిగాయి.

- క్రెడిట్ కార్డులు జారీ చేయొద్దు ఆన్‌లైన్ ద్వారా కొత్త ఖాతాదార్లను చేర్చుకోవద్దంటూ ఆర్‌బీఐ ఆంక్షలు విధించడంతో కోటక్ మహీంద్రా బ్యాంక్ షేరు 11% శాతం నష్టపోయి రూ.1,643 వద్ద నిలిచింది. ట్రేడింగ్‌లో షేరు 13% క్షీణించి రూ.1,602 వద్ద ఏడాది కనిష్టాన్ని తాకింది. షేరు భారీ పతనంతో ఈ ప్రైవేటు రంగ బ్యాంకు ఒక్క రోజులో రూ.39,768 కోట్ల మార్కెట్ విలువను కోల్పోయింది.

భారీ ఐపీవోకు స్విగ్గీ!

రూ. 10,414 కోట్లు లక్ష్యం



ఫుడ్, గ్రోసరీ డెలివరీ దిగ్గజం స్విగ్గీ భారీ పబ్లిక్ ఇష్యూపై కన్నేసింది. కొత్తగా ఈక్విటీ జారీసహా.. ప్రస్తుత వాటాదారులు షేర్లను విక్రయించడం ద్వారా రూ. 10,414 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం ఇందుకు వాటాదారులు అనుమతించారు. ఈ నెల 23న నిర్వహించిన వాటాదారుల అసాధారణ సమావేశం (ఈజీఎం)లో ప్రత్యేక రిజల్యూషన్‌కు గ్రీన్‌సిగ్నల్ లభించినట్లు సమాచారం.

ఏఐతో భారత్‌కు అపార అవకాశాలు

క్వాల్‌కామ్ ఇండియా ప్రెసిడెంట్ సవీ సోయిన్



న్యూఢిల్లీ: హైబ్రిడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విభాగంలో దూసుకెళ్లేందుకు భారత్‌కు అపార అవకాశాలు ఉన్నాయని చిప్‌ల తయారీ దిగ్గజం క్వాల్‌కామ్ ఇండియా ప్రెసిడెంట్ సవీ సోయిన్ తెలిపారు. డివైజ్‌లు, పీసీలు, ఫోన్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు మొదలైన వాటిల్లో ఏఐని ఏ విధంగా వినియోగించవచ్చనేది ప్రపంచానికి తెలియజెప్పే సామర్థ్యాలు భారత్‌కు పుష్కలంగా ఉన్నాయన్నారు. దేశీయంగా ప్రతి రంగం వృద్ధి బాటలో ముందుకెడుతోందని ఆయన పేర్కొన్నారు. దేశీ వినియోగదారుల అవసరాలకు తగ్గ స్థాయిలో ఉత్పత్తులను అందించినా బోలెడన్ని వ్యాపార అవకాశాలు ఉన్నాయని సోయిన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మొబైల్ ఫోన్స్ వంటి ఉత్పత్తుల తయారీ సంస్థలు (ఓఈఎం) ఇటు దేశీ మార్కెట్‌తో పాటు అటు ఎగుమతుల కోసం కూడా భారీ ఎత్తున ఉత్పత్తి చేస్తున్నాయని ఆయన తెలిపారు.

100 డాలర్ల లోపు (సుమారు రూ. 8,300) అందుబాటు ధరలో ఎంట్రీ లెవెల్ 5జీ స్మార్ట్‌ఫోన్ల కోసం కొత్త చిప్‌సెట్‌పై క్వాల్‌కామ్ కసరత్తు చేస్తోంది. భారత్‌లోని ఓఈఎంలు, ఆపరేటర్లతో కలిసి పని చేస్తోంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, చెన్నై, నోయిడా తదితర ప్రాంతాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. ప్రతిభావంతులకు హబ్‌గా భారత్ నిలుస్తోందని, ఇక్కడ పని చేసేందుకు బోలెడన్ని అవకాశాలు ఉన్నాయని సోయిన్ పేర్కొన్నారు. టూ–వీలర్ ఓఈఎంలు డిజిటల్ బాట పట్టేందుకు తోడ్పాటు అందిస్తున్నామని వివరించారు. వ్యూహాత్మక భాగస్వామి అయిన రిలయన్స్ జియోతో ఫిక్స్‌డ్ వైర్‌లెస్, 4జీ డివైజ్‌లపై పని చేస్తున్నామని సోయిన్ చెప్పారు.



స్విమ్మర్ సామదేవ్‌కు కాంస్యం

మలేసియా ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ ఏజ్ గ్రూప్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ స్విమ్మర్ తీర్థు సామదేవ్ కాంస్య పతకం సాధించాడు. కౌలాలంపూర్‌లో జరిగిన ఈ టోర్నీలో 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో సామదేవ్ 16 నిమిషాల 18.31 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు.

భారత్‌కు పతకాల పంట

దుబాయ్‌లో జరుగుతున్న ఆసియా అండర్–20 అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో రెండో రోజు భారత్‌కు నాలుగు స్వర్ణ పతకాలు, రెండు రజత పతకాలు, మూడు కాంస్య పతకాలు లభించాయి. మహిళల లాంగ్‌జంప్‌లో పావన నాగరాజ్ (6.32 మీటర్లు)... షాట్‌పుట్‌లో అనురాగ్ (19.23 మీటర్లు)... 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో రణ్‌వీర్ (9ని:22.62 సెకన్లు), ఏక్తా డే (10ని:31.92 సెకన్లు) పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు.



పసిడి పోరుకు ధీరజ్ బృందం





షాంఘై (చైనా): ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్–1 టోర్నమెంట్ పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో భారత జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, ప్రవీణ్ జాధవ్‌లతో కూడిన భారత బృందం గురువారం జరిగిన సెమీఫైనల్లో 5–1 (55–54, 55–55, 56–55)తో ఇటలీ జట్టును ఓడించింది. ఆదివారం జరిగే ఫైనల్లో ప్రస్తుత ప్రపంచ, ఒలింపిక్ చాంపియన్ జట్టు దక్షిణ కొరియాతో టీమిండియా తలపడుతుంది. తొలి రౌండ్‌లో 'బై' పొందిన భారత జట్టు రెండో రౌండ్‌లో 5–3 (55–56, 54–54, 55–51, 55–53)తో ఇండోనేసియాపై, క్వార్టర్ ఫైనల్లో 5–1 (59–54, 56–55, 55–55)తో స్పెయిన్‌పై విజయం సాధించింది. దీపిక కుమారి, అంకిత, భజన్ కౌర్‌లతో కూడిన భారత మహిళల రికర్వ్ జట్టు కథ రెండో రౌండ్‌లోనే ముగిసింది. రెండో రౌండ్‌లో భారత్ 3–5 (50–50, 55–49, 51–54, 52–54)తో మెక్సికో జట్టు చేతిలో ఓడిపోయింది.

సెమీఫైనల్లో జ్యోతి సురేఖ

కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత ఆర్చర్లు వెన్నం జ్యోతి సురేఖ, ప్రియాంశ్ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. ఆంధ్రప్రదేశ్ అమ్మాయి, ఆసియా క్రీడల స్వర్ణ పతక విజేత జ్యోతి సురేఖ రెండో రౌండ్‌లో 147–145తో యువా బేగమ్ (టర్కీ)పై, మూడో రౌండ్‌లో 148–147తో ఆంద్రియా మునోజ్ (స్పెయిన్)పై, క్వార్టర్ ఫైనల్లో 143–142తో అవనీత్ కౌర్ (భారత్)పై గెలుపొందింది. భారత్‌కే చెందిన ప్రపంచ చాంపియన్ అదితి క్వార్టర్ ఫైనల్లో 142–144తో ఆంద్రియా బెసెరా (మెక్సికో) చేతిలో ఓడిపోయింది. పురుషుల క్వార్టర్ ఫైనల్లో ప్రియాంశ్ 145–145 (10/9)తో 'షూట్ ఆఫ్'లో బతుహాన్ (టర్కీ)పై నెగ్గాడు. భారత్‌కే చెందిన అభిషేక్ వర్మ, రజత్ చౌహాన్ తొలి రౌండ్‌లో... ప్రథమేశ్ క్వార్టర్ ఫైనల్లో ఓడిపోయారు.

గుకేశ్‌కు ఘనస్వాగతం

ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ మ్యాచ్‌కు భారత్ బిడ్



చెన్నై విమానాశ్రయంలో తల్లి పద్మతో గుకేశ్

సాక్షి, చెన్నై: క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో ఓపెన్ విభాగంలో విజేతగా నిలిచిన భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ గురువారం టొరంటో నుంచి స్వస్థలం చెన్నై చేరుకున్నాడు. అతనికి చెన్నై విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. టోర్నీ సమయంలో గుకేశ్ వెంట తండ్రి రజినీకాంత్ ఉన్నారు. విమానాశ్రయంలో గుకేశ్ తల్లి పద్మకుమారితోపాటు ఇతర కుటుంబ సభ్యులు, అఖిల భారత చెస్ సమాఖ్య (ఏఐసీఎఫ్), తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ సభ్యులు గుకేశ్‌కు స్వాగతం పలికారు. 'టైటిల్ గెలిచినందుకు ఎంతో ఆనందంగా ఉంది. నా కెరీర్‌ను తీర్చిదిద్దడంలో దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ పాత్ర ఎంతో ఉంది. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్నాక ఈ ఏడాది చివర్లో డిఫెండింగ్ ప్రపంచ చాంపియన్ డింగ్ లిరెన్‌తో జరిగే ప్రపంచ చాంపియన్‌షిప్ మ్యాచ్ కోసం సన్నద్ధమవుతాను' అని వచ్చే నెలలో 18 ఏళ్లు పూర్తి చేసుకోనున్న గుకేశ్ వ్యాఖ్యానించాడు. మరోవైపు గుకేశ్–డింగ్ లిరెన్ (చైనా) మధ్య జరిగే ప్రపంచ చాంపియన్‌షిప్ మ్యాచ్ ఆతిథ్య హక్కుల కోసం భారత్ బిడ్ వేస్తుందని ఏఐసీఎఫ్ కార్యదర్శి దేవ్ పటేల్ ప్రకటించారు. ఒకవేళ భారత్‌కు ఆతిథ్య హక్కులు లభిస్తే చెన్నై నగరం ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు వేదిక అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. క్యాండిడేట్స్ టోర్నీ టైటిల్ నెగ్గిన గుకేశ్‌కు ఏఐసీఎఫ్ రూ. 51 లక్షలు నగదు పురస్కారం ప్రకటించింది.

రైజింగ్‌కు బ్రేక్

- సొంతగడ్డపై హైదరాబాద్‌కు ఓటమి
- 35 పరుగులతో బెంగళూరు గెలుపు
- పటిదార్, కోహ్లి అర్ధసెంచరీలు
- రాణించిన ఆర్‌సీబీ బౌలర్లు

హెడ్ విధ్వంసం సృష్టించలేదు... క్లాసెన్ కుమ్మేయలేదు... మార్క్‌రమ్ మెరుపుల్లేవు... అభిషేక్ ఆశించిన స్థాయిలో చెలరేగలేదు... వరుస మ్యాచ్‌లలో పరుగుల వరద పారిస్తూ ప్రత్యర్థుల పాలిట సింహస్వప్నంలా మారిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు దూకుడుకు సొంతగడ్డపై బ్రేక్ పడింది. 300 స్కోరు సంగతేమో కానీ ఛేదనలో ఒకదశలో 100 కూడా దాటడమే కష్టమనిపించింది. వరుసగా నాలుగు విజయాల తర్వాత హైదరాబాద్ జట్టు తలవంచింది. మరోవైపు వరుసగా ఆరు పరాజయాలు... మైదానంలో దిగేదే ఓడేందుకా అన్నట్లు ఆడుతూ ఒక్క గెలుపు కోసం తపించిపోయిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు భారీ ఊరట లభించింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ రాణించడంతో ఎట్టకేలకు ఆ జట్టుకు ఈ ఐపీఎల్ సీజన్‌లో రెండో విజయం దక్కింది.



రజత్ పటిదార్



నితీశ్ బౌల్డ్

సాక్షి, హైదరాబాద్: సీజన్‌లో తిరుగులేకుండా సాగుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు అనూహ్య పరాజయం ఎదురైంది. గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 35 పరుగుల తేడాతో సన్‌రైజర్స్‌పై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బెంగళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 206 పరుగులు సాధించింది. విరాట్ కోహ్లి (43 బంతుల్లో 51; 4 ఫోర్లు, 1 సిక్స్), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రజత్ పటిదార్ (20 బంతుల్లో 50; 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధసెంచరీలు చేయగా... కామెరాన్ గ్రీన్ (20 బంతుల్లో 37 నాటౌట్; 5 ఫోర్లు) రాణించాడు. అనంతరం హైదరాబాద్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 171 పరుగులు చేసి ఓడిపోయింది. షహబాజ్ అహ్మద్ (37 బంతుల్లో 40 నాటౌట్; 1 ఫోర్, 1 సిక్స్), అభిషేక్ శర్మ (13 బంతుల్లో 31; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్యాట్ కమిన్స్ (15 బంతుల్లో 31; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు.

పటిదార్ మెరుపులు...

భువనేశ్వర్ ఓవర్లో 3 ఫోర్లతో డుప్లెసిస్ (12 బంతుల్లో 25; 3 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించగా... కమిన్స్ ఓవర్లో కోహ్లి 2 ఫోర్లు కొట్టాడు. పవర్‌ప్లే ముగిసేసరికి స్కోరు 61 పరుగులకు చేరింది. డుప్లెసిస్, జాక్స్ (6) వెనుదిరిగిన తర్వాత కోహ్లి ఆశ్చర్యకర రీతిలో ఒక్కసారిగా నెమ్మదించాడు. తన 17వ బంతికి సిక్స్ కొట్టిన కోహ్లి... ఆ తర్వాత 25 బంతులపాటు బౌండరీ కొట్టలేకపోవడం అనూహ్యం. అయితే మరో ఎండ్‌లో పటిదార్ విధ్వంసం ఆర్‌సీబీ స్కోరును పరుగెత్తించింది. లెగ్‌స్పిన్నర్ మార్కండే లక్ష్యంగా అతను చెలరేగిపోయాడు. అతని రెండో ఓవర్లో ఒక సిక్స్ కొట్టిన పటిదార్... అతని తర్వాతి ఓవర్లో వరుసగా 6, 6, 6, 6 బాదడం విశేషం. కోహ్లి, పటిదార్ తక్కువ వ్యవధిలో వెనుదిరిగినా... గ్రీన్ చక్కటి షాట్లతో స్కోరును 200 పరుగులు దాటించాడు. ఆఖరి 5 ఓవర్లలో ఆర్‌సీబీ 64 పరుగులు చేసింది.

టపటపా...

తొలి ఓవర్లోనే హెడ్ (1) అవుట్ కావడంతో రైజర్స్‌కు సరైన ఆరంభం లభించలేదు. జాక్స్ ఓవర్లో 2 సిక్స్‌లు, ఫోర్ కొట్టిన అభిషేక్ తర్వాతి ఓవర్లో వెనుదిరిగాడు. అంతే... ఆ తర్వాత పరుగులు రావడం ఆగిపోవడంతో పాటు హైదరాబాద్ వరుసగా వికెట్లు కోల్పోయింది. మార్క్‌రమ్ (8 బంతుల్లో 7; 1 ఫోర్), క్లాసెన్ (3 బంతుల్లో 7; 1 సిక్స్), నితీశ్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 13; 1 సిక్స్) ఇలా వచ్చి అలా పెవిలియన్‌కు వెళ్లిపోయారు. దాంతో సన్‌రైజర్స్‌కు ఏ దశలోనూ గెలుపు అవకాశాలు కనిపించలేదు.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లి (సి) సమద్ (బి) ఉనాద్కట్ 51; డుప్లెసిస్ (సి) మార్క్‌రమ్ (బి) నటరాజన్ 25; జాక్స్ (బి) మార్కండే 6; పటిదార్ (సి) సమద్ (బి) ఉనాద్కట్ 50; గ్రీన్ (నాటౌట్) 37; లోమ్రోర్ (సి) కమిన్స్ (బి) ఉనాద్కట్ 7; కార్తీక్ (సి) సమద్ (బి) కమిన్స్ 11; స్వప్నిల్ (సి) అభిషేక్ (బి) నటరాజన్ 12; ఎక్స్‌ట్రాలు 7; మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 206. వికెట్ల పతనం: 1-48, 2-65, 3-130, 4-140, 5-161, 6-193, 7-206. బౌలింగ్: అభిషేక్ శర్మ 1-0-10-0, భువనేశ్వర్ 1-0-14-0, కమిన్స్ 4-0-55-1, నటరాజన్ 4-0-39-2, షహబాజ్ 3-0-14-0, మార్కండే 3-0-42-1, జైదేవ్ ఉనాద్కట్ 4-0-30-3.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి) కార్తీక్ (బి) యశ్ 31; హెడ్ (సి) కరణ్ (బి) జాక్స్ 1; మార్క్‌రమ్ (ఎల్బీ) (బి) స్వప్నిల్ 7; నితీశ్ కుమార్ రెడ్డి (బి) కరణ్ 13; క్లాసెన్ (సి) గ్రీన్ (బి) స్వప్నిల్ 7; షహబాజ్ (నాటౌట్) 40; సమద్ (సి అండ్ బి) శర్మ 10; కమిన్స్ (సి) సిరాజ్ (బి) గ్రీన్ 31; భువనేశ్వర్ (సి) సిరాజ్ (బి) గ్రీన్ 13; ఉనాద్కట్ (నాటౌట్) 8; ఎక్స్‌ట్రాలు 10; మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 171. వికెట్ల పతనం: 1-3, 2-37, 3-41, 4-56, 5-69, 6-85, 7-124, 8-141. బౌలింగ్: జాక్స్ 2-0-23-1, సిరాజ్ 4-0-20-0, యశ్ దయాళ్ 3-0-18-1, స్వప్నిల్ 3-0-40-2, కరణ్ శర్మ 4-0-29-2, ఫెర్గూసన్ 2-0-28-0, గ్రీన్ 2-0-12-2.

ఐపీఎల్‌లో నేడు

కోల్‌కతా X పంజాబ్
వేదిక: కోల్‌కతా
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	8	7	1	14	0.698
కోల్‌కతా	7	5	2	10	1.206
హైదరాబాద్	8	5	3	10	0.577
లక్నో	8	5	3	10	0.148
చెన్నై	8	4	4	8	0.415
ఢిల్లీ	9	4	5	8	-0.386
గుజరాత్	9	4	5	8	-0.974
ముంబై	8	3	5	6	-0.227
పంజాబ్	8	2	6	4	-0.292
బెంగళూరు	9	2	7	4	-0.721

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.


The Mark of Achievement
SR Shines Again!
Sterling Performance in JEE MAIN 2024
YEARS OF BRILLIANCE 50
ALL INDIA RANK 5
G.NAVEEN
APP. 240310345924 (R)
ALL INDIA RANK 12
A.NANDINI
APP. 240310111980 (R)
ALL INDIA RANK 42
Y.SATHWIK REDDY
APP. 240310688822 (R)
ALL INDIA RANK 55
G.KALU
APP. 240310398144 (R)
ALL INDIA RANK 126
D.MANISH
APP. 240310469723
ALL INDIA RANK 131
D.KARTHIK
APP. 240310408808 (R)
ALL INDIA RANK 144
J.SHRETHAN REDDY
APP. 240310686945 (R)
ALL INDIA RANK 148
K.PRASHANTH REDDY
APP. 240310439090 (R)
ALL INDIA RANK 149
T.TEJASWI
APP. 240310484777 (R)
ALL INDIA RANK 154
K.AKHIL YADAV
APP. 240310604565 (R)
ALL INDIA RANK 186
P.NIHAL SREEVATHSAV
APP. 240310642019 (R)
ALL INDIA RANK 192
K.SREERAM REDDY
APP. 240310166922 (R)
ALL INDIA RANK 201
T.AMRUTHA VARSHINI
APP. 240310017984 (R)
ALL INDIA RANK 211
K.RAMANA REDDY
APP. 240311169525 (R)
ALL INDIA RANK 225
T.SRESHTA
APP. 240310251866 (R)
ALL INDIA RANK 314
P.RITHVIK
APP. 240310550132 (R)
ALL INDIA RANK 357
R.DEEPANSH REDDY
APP. 240310166542
ALL INDIA RANK 385
G.NAVEEN KRISHNA SAI
APP. 240310308078 (R)
ALL INDIA RANK 430
Md.TAYYAB
APP. 240310214498 (R)
ALL INDIA RANK 431
K.SIDDARTHA
APP. 240310562983 (R)
ALL INDIA RANK 433
B.ABHISHEK RATHOD
APP. 240310361365 (R)
ALL INDIA RANK 497
G.UDAY
APP. 240310340124 (R)
ALL INDIA RANK 530
M.SRINU
APP. 240310411282 (R)
ALL INDIA RANK 550
B.BHAVITHA
APP. 240310684585 (R)
ALL INDIA RANK 599
S.BHANU PRASAD
APP. 240310517138 (R)
ALL INDIA RANK 614
D.PRAGNA TEJA
APP. 240310126395 (R)
ALL INDIA RANK 625
L.RAMYA LEELA PAVANI
APP. 240310598220 (R)
ALL INDIA RANK 662
G.BHAGAVANDAS
APP. 240310452162 (R)
ALL INDIA RANK 730
P.MARUTHI
APP. 240310415884 (R)
ALL INDIA RANK 782
J.SHRESTITHA
APP. 240310460489 (R)
ALL INDIA RANK 783
T.TEJESH
APP. 240310441887 (R)
ALL INDIA RANK 788
DANISH FATIMA
APP. 240310281113 (R)
ALL INDIA RANK 880
V.PRATHEEK
APP. 240310509541 (R)
ALL INDIA RANK 861
B.ANAND SAI
APP. 240310360916 (R)
ALL INDIA RANK 870
M.ABHIGNAN
APP. 240310483312 (R)
ALL INDIA RANK 872
P.MEGHANA
APP. 240310194592 (R)
ALL INDIA RANK 944
D.VARSHITH
APP. 240310463538 (R)
ALL INDIA RANK 948
N.MAHENDRA BABU
APP. 240310449409 (R)
ALL INDIA RANK 986
Y.HARSHITH
APP. 240310189007 (R)
LONG TERM (JEE-MAIN/ADVANCED) ADMISSIONS ARE IN PROGRESS 2024-25
3256 STUDENTS SELECTED FOR JEE-Advanced 2024
SR Educational Academy
TELANGANA • ANDHRA PRADESH • KARNATAKA
HYDERABAD: 8886322296, 9121307474, 9290684090, 8712612424, 8712612422, 8712604778, 8712612435, 8712612425, 8712612433 | WARANGAL: 9642117378 | VIJAYAWADA: 8142111302 | VIZAG: 9052222274, 9154854707 | GUNTUR: 9154854694 | TIRUPATI: 9154854699 | NELLORE: 9154854696 | ANANTHAPURM: 9154854691 | KURNOOL: 9154854695
NIZAMABAD: 9642117110 | SRIKAKULAM: 9154854697 | BHIMAVARAM: 9642223762, 7331122579 | RAJAHMUNDRY: 9154854693 | KARIMNAGAR: 9642117335 | NALGONDA: 9573927070 | ONGOLE: 8712609156 | KHAMMAM: 9121155002 | ADILABAD: 9154854690 | KOTHAGUDEM: 9154854692 | NIRMAL: 9642117835 | HOSAPETE: 9154854713.